ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
28-3-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 56, పేజీలు : 10+4 వెల : 6.50



గవర్నర్ నజీర్‌తో సిఎం జగన్ భేటీ 2లో
పోలవరం ప్రాజెక్టు ఎత్తు 47.72 మీటర్లు: కేంద్రం 6లో


# పర్యాటకం పరుగులు

విజయవాడ, విశాఖలో పలు కొత్తప్రాజెక్టులు
భవానీ ద్వీపం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి: సిఎం జగన్



**విజయవాడ. మార్చి27,ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా పర్యాటక ప్యాకేజీని అమలులోకి తీసుకుని వచ్చింది. నది,సముద్ర తీర ప్రాంతాలను గుర్తించి అక్కడ పర్యాటకులను ఆకర్షించే అంశాలను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. విశాఖ నగరంలోని బీచ్ తరహాలో సూర్యలంక తదితర బీచ్‌లను అభివృద్ధి చేస్తోంది. టూరిజాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే విధంగా పర్యాటక ప్రాంతాల్లో జాతీయ,అంతర్జాతీయ అతిధ్యేయ సంస్థలను ఆహ్వానిస్తోంది. ఆయా సంస్థలు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సహకారం లభించడంతో రూ.7వేల కోట్లకు పైగా పెట్టుబడులకు ముందుకు వచ్చినట్లు సమాచారం. లంబశింగి తదితర శీతల ప్రాంతాలు సహజ సిద్ద ప్రక ృతి సోయగాలతో కూడిన ప్రదేశాలను మరింతంగా పర్యాటకులను ఆకర్షించే దిశలో అభివృద్ధి చేయాలన్న సీఎం జగన్మోహనరెడ్డి లక్ష్యాలకు అనుగుణంగా అక్కడ రిసార్టులు,ఇతర ఆకర్షణీయక అంశాలను ఏర్పాటు చేస్తోంది. ఒబరాయ్ వంటి హోటల్,రిసార్ట్ రంగంలో బ్రాండ్ ఇమేజ్ ఉన్న సంస్థలకు ఆ దిశలో ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇటీవల విశాఖలో జరిగిన జీఐసీలో సైతం కొన్ని పేరున్న సంస్థలు రాష్ట్రంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఎంవోయిలను చేసుకున్నాయి. తాజాబడ్జెట్‌లో ప్రభుత్వం రూ. 1700కోట్లుపైగా పెట్టుబడులను కేటాయించింది. ఈ అంశాలన్ని దృష్టిలో ఉంచుకుని పర్యాటక రంగంలో తీసుకుని వచ్చే సంస్కరణలను దృష్టి పెట్టాలన సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటుగా నూతనంగా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ విషయంలో అధికారులు ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రపంచ పర్యాటకరంగంలో ఏపికి తగిన స్థానం కల్పించాలన్నారు. రాజస్థాన్‌కు ధీటుగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, పర్యాటకరంగానికి ఏపీ చిరునామాగా మారాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. ఆతిధ్య రంగంలో సుప్రసిద్ధ కంపెనీల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 12నుండి 14 ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, అరకులో ప్రపం చస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని సిఎం జగన్ సూచించారు. ఇతర ప్రాంతాలనుంచి వచ్చేవారికి చక్కటి అతిధ్యం,అంతకు మించి ఆయా ప్రాంతాలకు సంబంధించిన విశేషాలను వివరంగా తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు హాస్పిలాలిటీలో శిక్షణ అవసరం ఉందన్నారు. ఆయా దేశాలు,రాష్ట్రాలనుంచి వచ్చిన వారి అభిరుచులను, మానసిక ఆసక్తిని గమనించి తదనుగుణంగా వారిని ఆహ్వానించాల్సి వుంటుందన్నారు. ఇందుకోసం హాస్పిలాలిటీ మేనేజ్‌మెంట్ కోర్సులతో కూడిన మంచి కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కళాశాలలో చదివి బయటకు ≫2



# దర్యాప్తు ఇంకా ఎంత కాలం?

వివేకా హత్య కేసులో సిబిఐని ప్రశ్నించిన 'సుప్రీం'

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యకేసులో భారత అత్యున్నత న్యాయస్థానం సిబిఐపై అసహనం వ్యక్తంచేసింది. కేసును ఎంత కాలం దర్యాప్తు చేస్తారంటూ సిబిఐని ప్రశ్నించింది. మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో దర్యాప్తు అధికారిని మార్చాలంటూ దాఖలైన పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణజరిగింది. ఈ హత్య కేసులో ఏ5 నిందితునిగా ఉన్న శివశంకర్‌రెడ్డి భార్య తులసమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఈ విచారణను చేపట్టింది. తులసమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై గత విచారణ సందర్భంలో దర్యాప్తు పురోగతిపై సీల్డ్‌కవర్‌లో నివేదిక అందించాలని సీబీఐని ధర్మాసనం ఆదేశించింది. ఈక్రమంలో సీబీఐ ఈ కేసును విచారణ చేపట్టింది .సీబిఐ దర్యాప్తు తీరు చాలా అభ్యంతరకరంగా ≫2

# ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేయండి

అనర్హత వేటుతో రాహుల్‌కు లోక్‌సభ హౌసింగ్ కమిటీ నోటీసు

రద్దుకానున్న ఇతర సదుపాయాలు?



**న్యూఢిల్లీ, మార్చి 27:** లోక్‌సభ ఎంపీ సభ్యత్వంపై అనర్హత వేటు పడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి మరో షాక్ తగిలింది. ఆయన నివాసముంటున్న ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేయాలని లోక్‌సభ హౌసింగ్ కమిటి నోటీస్ జారీ చేసింది. ఏప్రిల్ 22లోగా ఖాళీ చేసి వెళ్లిపోవాలని అందులో పేర్కొంది. ఎంపీగా అనర్హత వేటు పడినందున ప్రభుత్వ బంగ్లాలో ఉండేందుకు అర్హత లేదని స్పష్టం చేసింది. 2004 నుంచి లోక్‌సభకు ఎన్నికవుతున్న రాహుల్‌కు ఢిల్లీలోని తుగ్లక్‌మార్గ్‌లోని 12వ నెంబర్ బంగ్లాను కేటాయించారు. ఇటీవల రాహుల్‌కు ఓ కేసులో సూరత్ కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధించిన విషయం తెలిసిందే. కోర్టు తీర్పు వెల్లడైన మరుసటి రోజే రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ నోటిఫికేషన్ జారీచేసింది. రాహుల్ ఎంపీ సభ్యత్వాన్ని కోల్పోవడంతో ఆయనకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలు, ఇతర ప్రయోజనాలు కూడా రద్దు కానున్నాయని తెలుస్తోంది.
దేశంలోని దొంగల ఇంటిపేర్లన్నీ మోడీనే ఉంటున్నాయెందుకు? అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై గుజరాత్ బిజెపి ఎమ్మెల్యే ఒకరు పరువు నష్టం దావా వేశారు. సూరత్ కోర్టు రాహుల్‌ను దోషిగా తేల్చి రెండేళ్ల శిక్ష విధించింది. అయితే, తీర్పు వెలువడ్డ మరుసటి రోజే రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం పట్ల దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లే ఆలోచనలో రాహుల్ ఉన్నట్లు సమాచారం. ఏప్రిల్ 22లోగా పై కోర్టులో రాహుల్‌కు అనుకూలంగా తీర్పు వస్తుందా? లేదా? అన్నది వేచి చూడాలి. ఈలోగా ఏదైనా అనూహ్య పరిణామం జరిగితే తప్ప, రాహుల్‌కు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయక తప్పని పరిస్థితి.



సోమవారం సిఎం జగన్‌తో భేటీ అయిన ప్రపంచబ్యాంకు ఇండియాడైరెక్టర్ ఆగేస్తేతానే కౌమి

# కీలక రంగాల్లో ప్రపంచబ్యాంకు సాయం

ఎపి దేశానికి ఆదర్శనీయంగా ఉందన్న ప్రపంచబ్యాంక్ డైరెక్టర్

సిఎం జగన్‌తో బ్యాంకు ప్రతినిధుల భేటీ

**విజయవాడ. మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** విద్య, వైద్యం,వ్యవసాయరంగాల్లో ఏపీ ప్రభుత్వం ప్రపంచబ్యాంకు భాగస్వామ్యాన్ని ఆశిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శనీయంగా రూపొందించాలన్నదే తమ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో మొత్తం పాఠశాలల రూపురేఖలను మారుస్తున్నామని,12 రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. భారత్‌లో ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ నేతృత్వంలోని బృందం సీఎం జగన్‌తో సోమవారం ఆయన మజిలీ కార్యాలయంలో భేటీ అయింది. ఈ సందర్భంగా ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ తాము రాష్ట్రానికి రావడం ఇదే తొలిసారని తెలిపారు. వివిధరంగాల్లో రాష్ట్రం వివిధరంగాల్లో ఏపీ ప్రభుత్వం చేరుకున్న లక్ష్యాలను నేరుగా గమనించినట్లు తెలిపారు. అందుకు సీఎం జగన్‌ను అభినందించారు. మంచివైద్యం, ఆరోగ్యం, మంచి విద్యను ఎలా అందించవచ్చు అన్న అంశానికి మీరు చక్కటి మార్గదర్శకంగా ఉన్నారని ప్రశంసించారు. నిర్దేశిత సమయంలోగా సేవలను పౌరులకు అందించడంలో మీరు గొప్ప ఉదాహరణగా నిలిచారన్నారు. దేశంలో దాదాపు 22 రాష్ట్రాలకు మేము రుణాలను ఇస్తున్నామన్నారు, వివిధ రంగాల్లో వృద్ధికోసం ఈ రుణాలు ఇస్తున్నామ న్నారు. మీ రాష్ట్రాన్ని ముందుకు సాగవచ్చునని ప్రపంచ బ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ వ్యాఖ్యానించారు. దేశంలో దాదాపు 22 రాష్ట్రాలకు తాము రుణాలను అందిస్తున్నామని తెలిపారు. వివిధ రంగాల్లో వృద్ధి కోసం ఈ రుణాలను ఇస్తున్నామన్నారు. మీ రాష్ట్రాన్ని మిగిలిన రాష్ట్రాలు ఆదర్శంగా, ఉదాహరణగా తీసుకుని ముందుకు కొనసాగవచ్చునన్నారు. రాష్ట్రంలో మా భాగస్వామ్యం చాలారోజులుగా కొనసాగుతుంది. వచ్చే పాతికేళ్లలో మీ విజన్, మీ మిషన్‌కు మా ≫2

# 21 రోజుల్లోనే భూ కేటాయింపులు

పరిశ్రమల స్థాపనకు సత్వర చర్యలు
వేర్ హౌసింగ్‌కి ఇండస్ట్రియల్ స్టేటస్
పిపిపి కింద కొత్త ఇండస్ట్రియల్ పార్కులు
వైఎస్సార్ ఎపి1 యాప్ ద్వారా 21 రోజుల్లో 96 క్లియరెన్స్‌లు
2023-27 ఇండస్ట్రియల్ పాలసీ ఆవిష్కరణ సభలో మంత్రి అమర్నాథ్ వెల్లడి




సోమవారం విశాఖలో నూతన పారిశ్రామిక విధానాన్ని ఆవిష్కరిస్తున్న పరిశ్రమల మంత్రి అమర్నాథ్, తదితరులు

**విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త:** సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ పారిశ్రామిక విధానాలను ఐదేళ్లకోసారి ప్రకటిస్తాయి. చాలావరకు ప్రభుత్వాలు పాలసీ కాలపరిమితి పూర్తయినప్పటికీ కూడా కొత్త పాలసీని తీసుకువచ్చేందుకు కొంత సమయం తీసుకుంటుంది. దీనివలన పారిశ్రామికవేత్తలు పలురకాల అసౌకర్యాలకు గురవుతుంటారు ఈ పరిస్థితికి స్వస్తిపలికి, ప్రస్తుత ఇండస్ట్రీయల్ పాలసీ కాలపరిమితి పూర్తి కాకుండానే 2023-27 సంవత్సరానికి సంబంధించి నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించి రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి, ఉద్యోగ ఉపాధి కల్పనపై తన కున్న నిబద్ధతను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చాటుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పారిశ్రామిక విధానాన్ని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం విశాఖలో ఆవిష్కరించారు. అలాగే పరిశ్రమల అనుమతులకు సంబంధించిన వైయస్సార్ ఏపీ1 యాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన రంగాలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ కొత్త ఇండస్ట్రీయల్ పాలసీలో పెద్దపీట వేసిందని అన్నారు. అంతేకాకుండా పరిశ్రమల స్థాపనకు అవసరమైన 96 క్లియరెన్స్‌లను కేవలం 21రోజుల్లోనే మంజూరు చేసేందుకు వైయస్సార్ ఏపీ 1 అనే కొత్త యాప్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చిందని చెప్పారు. విశాఖ కేంద్రంగా వైఎస్సార్ ఏపీ 1 సెంటర్‌ని అందుబాటులో తీసుకురానున్నామని రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో జిల్లా పరిశ్రమల కేంద్రాలలో సబ్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి అమర్నాథ్ వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి కనబరిచే వారికి 21 రోజుల్లోనే భూ కేటాయింపులు చేస్తామని తెలియజేశారు. రాష్ట్రంలోని పారిశ్రామిక అభివృద్ధి అన్ని జిల్లాలకు విస్తరించనున్నామని చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధి అన్నిజిల్లాలకు విస్తరించనున్నామని చెప్పారు. పారిశ్రామిక రంగంలో బీసీ ఎస్సీ, ఎస్టీ మైనారిటీ ఉమెన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నామని మంత్రి వివరించారు. ఇటీవల జరిగిన గ్లోబల ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో 14సెక్టార్లను పరిగణలోకి ≫2

# వెంకన్న దర్శన టిక్కెట్ల కోటాకు 'కోత'!

సామాన్యభక్తులకు అధికప్రాధాన్యత కోసమేనని టిటిడి 2లో

వారాంతంలో పూర్తిగా విఐపి బ్రేక్ సిఫార్సులు రద్దుదిశగా యోచన!?



# వడ్డీకాసుల వాడికే జరిమానా!



రూ.1014 కోట్లు చెల్లించాలని కేంద్రం హుకుం జారీ

విదేశీ అజ్ఞాత భక్తుల కానుకలపై ఆర్‌బిఐ కన్నెర్ర

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులు వడ్డీకాసుల వేంకటేశ్వరునికి మొక్కుబడుల రూపంలో ముడుపు కట్టి కానుకలు,విరాళాలు చెల్లిస్తుంటారు. ఇలా విదేశాల్లో స్థిరపడిన భారతీయులు తమ ఇష్టదైవాన్ని, కులదైవాన్ని దర్శించుకునేందుకు తిరుమలకు వస్తున్నవారేగాక స్వయంగా రాలేని భక్తులు తమ ముడుపులను, కానుకలను విరాళాల రూపంలో వడ్డీకాసులవానికి పలు రకాలుగా చెల్లిస్తారు. ఇలా విదేశీభక్తులు ఆన్‌లైన్ ద్వారా (ఈ హుండీవిధానంలో) నగదు రూపంలో కానుకలు పంపుతారు. విరాళాల చెల్లింపుల్లో కొందరు భక్తులు తమ పేర్లను వెల్లడించడానికి ఇష్టపడరు. గోప్యత చూపుతారు. ఇలా వివరాలు వెల్లడించని సుమారు 26కోట్ల రూపాయలు అందాయి. ఆ మొత్తాన్ని ఎస్‌బిఐ టిటిడి ఖాతాలో జమచేయకుండా మూడేళ్ళుగా పక్కన పెట్టింది. దీనిపై నెలకొన్న సందిగ్ధత,సమస్యను పరిష్కరించాలని కోరుతూ టిటిడి కేంద్రానికి లేఖ రాసింది. లేఖలను పరిశీలించిన కేంద్ర హోంమంత్రిత్వశాఖ టిటిడికి 2019 సంవత్సరానికి సంబంధించి 1.014కోట్లు జరిమానా చెల్లించాలని పేర్కొంది. ఇటీవల కేంద్ర ఎఫ్‌సిఆర్‌ఎ విభాగం వార్షిక రిటర్న్లలో ఇ హుండీలో కానుకలు వేసిన వారి చిరునామాలు లేవని ఉన్నతాధికారులకు లేఖ రాసింది. దీనిపై ఆర్‌బిఐ టిటిడికి మొత్తం 3.19 కోట్ల రూపాయలు జరిమానా విధించింది. ధార్మిక సంస్థకు కేంద్రం జరిమానా విధించడంపై కాంగ్రెస్ సీనియర్‌నేత జైరామ్‌రమేష్ ట్వీట్ ≫2

# అచ్చెన్న హత్యకేసులో ముగ్గురి అరెస్ట్

**కడప క్రైం, మార్చి 27, ప్రభాతవార్త:** కడప పశువైద్యశాల డిప్యూటీ డైరెక్టర్ అచ్చెన్న హత్య కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. అక్కడే పని చేస్తున్న తన కింది స్థాయి అసిస్టెంట్ సర్జన్ డా.సుభాష్‌చంద్రబోస్, కలసపాడుకు చెందిన అతని బావమరిది మావలూరు చెన్నకృష్ణ, అన్నమయ్య జిల్లా గుర్రంకొండ ఇందిరమ్మ కాలనీకి చెందిన బాలాజీ నాయక్‌లను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఈ హత్యకు గల కారణాలను వివరించడంతో పాటు నిందితులను మీడియా ఎదుట హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పశువైద్య శాలలో పని చేసే అసిస్టెంట్ డైరెక్టర్ అచ్చెన్నకు అసిస్టెంట్ సర్జన్‌గా పని చేస్తున్న సుభాష్ చంద్ర బోస్‌లకు డ్యూటీ విధులకు సంబంధించి గత కొంత కాలంగా మనస్పర్థలు కొనసాగుతున్నాయని ఇందులో భాగంగా సుభాష్‌చంద్రబోస్‌కు జీతం రాకుండా అతని బ్యాంకు ఖాతాకు చెందిన సీఎంఎస్ మరియు ఎఫ్‌ఆర్‌ఎస్ సిస్టంల నుంచి అతన్ని తొలగించడంతో పాటు ప్రభుత్వానికి సరెండర్ చేయడం కారణంగానే సుభాష్‌చంద్ర అచ్చెన్నపై కక్ష పెంచుకొని ఎలాగైనా హత్య చేయాలన్న ఉద్దేశంతో అచ్చన్న హత్యకు పథకం రూపొందించి ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైందన్నారు. అచ్చెన్న ఈనెల 12వ తేదీ స్థానిక సీఎస్‌ఐ చర్చిలో ప్రార్థనలు ముగిం చుకొని బయటకు రాగానే సుభాష్‌చంద్రబోస్, అతని బావమరిది చెన్నకృష్ణ, బాలాజీ నాయక్‌లు కిడ్నాప్ చేసి ఓ కారులో ఎక్కించుకొని మద్యం సేవించుకుంటూ రాయచోటికి వెళ్లి అక్కడి నుంచి తిరిగి గువ్వల చెరువు ఘాట్ వద్దకు తీసుకెళ్లి అక్కడే కొట్టి చంపి పారేశారని ఎస్పీ తెలిపారు. అంతేకాకుండా అతన్ని సెల్‌ఫోన్‌ను సి.కె.దిన్నె కొండల్లో పారేశారన్నారు. అయితే ఈనెల 14వ తేదీ అచ్చన్న కుమారుడు తన తండ్రి కనిపించలేదని వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేయడంతో కిడ్నాప్ కేసు నమోదు చేసి ఆ కోణంలో కేసు దర్యాప్తును సీఐ నాగరాజు వారి సిబ్బంది ప్రారంభించడం జరిగిందన్నారు. విచారణలో భాగంగా అచ్చన్న సెల్ ఫోన్ కాల్ డేటా పరిశీలించి టవర్ లొకేషన్ మేరకు దర్యాప్తును ప్రారంభించగా ఇతని సెల్‌ఫోన్‌తో కనెక్ట్‌తో ఉన్న అదే విధంగా ఉన్న అసిస్టెంట్ డైరెక్టర్ సుభాష్‌చంద్రబోస్ అని తెలియడంతో అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా వాస్తవాలు బయటపడ్డాయన్నారు. తనకు జీతం రాకుండా చేయడంతో పాటు తన సహోద్యోగుల మధ్య అవమానకరంగా భావించి అచ్చెన్నను హత్య చేయాలనే ఉద్దేశంతో ఈనెల 11న పోరుమామిళ్ల లాడ్జిలో సుభాష్‌చంద్రబోస్,కలసపాడుకు చెందిన అతని బావమరిది చెన్నకృష్ణ, గుర్రంకొండకు చెందిన బాలాజీ ≫2



నిందితులను అదుపులోకి తీసుకుని మీడియాకు చూపుతున్న ఎస్పీ

మరికొందరి పాత్రపై కొనసాగుతున్న దర్యాప్తు
హత్యలో ప్రమేయం ఉన్న వారిని వదలం: ఎస్పీ అన్బురాజన్



సోమవారం ఏపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకున్న ఏపీ హైకోర్టు జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్

# కీలక రంగాల్లో ప్రపంచబ్యాంకు సాయం

>> సహకారం కొనసాగుతుందని ప్రపంచబ్యాంకు డైరెక్టర్ అగస్టేతానే కౌమే తెలిపారు.మీ రాష్ట్రంలో డైనమిక్ పారిశ్రామిక రంగం, వైద్యరంగాలు ఉన్నాయి,మీరు జాతీయస్థాయిలో ఆదర్శనీయంగా చేస్తున్న ఈ కార్యక్రమాలన్నింటికీ మా సహకారం ఉంటుందని ప్రపంచబ్యాంకు డైరెక్టర్ అగస్టేతానే కౌమే తెలిపారు.విద్యారంగంలో మీరు సాధిస్తున్న ప్రగతి అద్భుతమని ప్రపంచబ్యాంకు డైరెక్టర్ అగస్టేతానే కౌమే ప్రశంసించారు. ప్రపంచబ్యాంకు డైరెక్టర్ అగస్టేతానే కౌమే మాట్లాడిన తరువాత రాష్ట్రంలో ఆయా రంగాల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరించారు.విద్యారంగంలో 12 రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఆరవ తరగతి నుంచి ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.వచ్చే జూన్ కల్లా వీటిని ఏర్పాటు చేస్తామన్నారు.దీంతో పాటుగా బోధన పద్ధతులు పూర్తిగా మారుస్తున్నామన్నారు. పాఠశాలల్లో డిజిటలైజేషన్ చేపట్టామన్నారు.8వ తరగతి నుంచి ట్యాబ్‌లను అందించి విద్యావిధానంలో ఒక మార్పును తీసుకుని వచ్చామన్నారు. తమకు ఆర్థికంగా కాకుండా మంచి విధానాలు అమలు చేయడంలో సాంకేతికంగా సహకారం అందించాలన్నారు. ప్రపంచబ్యాంకు డైరెక్టర్ అగస్టేతానే కౌమేను సీఎం జగన్ సమున్నత రీతిన రాష్ట్ర ప్రభుత్వం తరుపున సత్కరించారు.సుదీప్ మొజుందార్ , కార్తీక్ స్వెంటెల్,అంద్రూ డి గుడ్‌ఉడ్,హన్స్ సాపిలెస్,జూన్ ఒసిఫీ,టీనా ఎవి మాక్, భావన భాటియా తదితర ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

**విశాఖ,తిరుపతి, పులివెందుల్లో అంతర్జాతీయ స్కూళ్లు:** రాష్ట్రంలోని పులివెందుల, విశాఖ,తిరుపతిల్లో అంతర్జాతీయ స్కూళ్ల ఏర్పాటుకు శ్రీస్వామినారాయణ గురుకుల్ ట్రస్టు సభ్యులు ప్రతినిధులు ముందుకు వచ్చారు.వారు సీఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో కలుసుకున్నారు.రాష్ట్రంలో విద్యారంగంలో అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం చేస్తున్న కృషిని వారు అభినందించారు. స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్టుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో 100 ఎకరాల భూమిని ఇచ్చినట్లు వారు సీఎం జగన్ తెలిపారు.అక్కడ అత్యంత ప్రతిష్టాత్మక స్వామినాయక్ గురుకుల్ విశ్వవిద్యాలయం స్థాపించామన్నారు.తమ ట్రస్టు తెలంగాణ,మహారాష్ట్ర, గుజరాత్, చతీస్‌గడ్,రాజస్తాన్, న్యూఢిల్లీ,యూఎస్ఏ,యూకె.కెనడా ఆస్ట్రేలియాలతో 52 విద్యాసంస్థలు ఉన్నట్లు తెలిపారు.వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని సీఎం జగన్ తెలిపారు.స్వామి నారాయణ్‌ట్రస్టు ప్రతినిధులు సుఖ్‌వల్లబ్‌స్వామి,మంత్ర స్వరూప్‌స్వామి,శ్రవణ్‌స్వామి, విషుద్జీవన్ స్వామి, మాజీ మంత్రి జలగం ప్రసాదరావు, విజయవాడ ఎంఎల్ఏ మల్లాది విష్ణులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# పర్యాటకం పరుగులు

>>వస్తే తప్పనిసరిగా ఉద్యోగం వస్తుందనే విశ్వాసం, నమ్మకం విద్యార్థులకు ఉండాలన్నారు. కచ్చితంగా ఈ కోర్సు పూర్తి చేసి బయటకు వచ్చే వారికి పర్యాటకశాఖలో ఉద్యోగాల కల్పనకు అన్ని విధాలుగా అవకాశాలుంటాయన్నారు.మన పుణ్య క్షేత్రాలు తిరుపతి,శ్రీశైలం,విజయవాడలకు సంబంధించిన అవగాహన కల్పించాల్సివుందన్నారు. విజయవాడ నగరంలో పర్యాటక రంగాన్ని ఆకర్షించే అంశాలతో పాటుగా సమీపంలోని కొండపల్లి తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయడం కీలకంగా తీసుకోవాలని,ఆయా ప్రాంతాలకు విజయవాడ నగరం నుంచి ప్రత్యేక టూరిజం సర్వీసులను ఏర్పాటు చేయడం కీలకంగా తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించినట్లు సమాచారం.విజయవాడ నగరంలో అంబేద్కర్ 125 విగ్రహం ఏర్పాటు, దానితో పాటు స్మృతివనం ప్రపంచ పర్యాటకులను కీలకంగా బౌద్ధులను ఆకర్షించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు.మన గిరిజన ప్రాంతాల్లోని ఆహ్లాదకర వాతావరణం,లంబసింగి తదితర ప్రాంతాల విశిష్టతను అందరికీ వివరించాలన్నారు. మనం పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే ప్రతి చోట అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు.అవసరమైన వసతితో పాటు,ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. ఇప్పటికే మనం అనుకున్నట్లు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్న చోట సెవెన్ స్టార్,ఫైవ్ స్టార్ హోటళ్లు అభివృద్ధి చెందాలన్నారు. విజయవాడ, విశాఖ నగరాలను మరింత సుందరవంతంగా తీర్చిదిద్దాల్సి వుందన్నారు.ఎక్కడెక్కడ పర్యాటక రంగాభివృద్ధికి అవకాశాలున్నాయో తదనుగుణంగా కార్యాచరణను రూపొందించాలన్నారు.విజయవాడ భవాని ద్వీపాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు సఫారీ ఏర్పాటు ప్రతిపాదనలకు తగిన సదుపాయాలు,అవకాశాలు గమనించి నివేదికను ఇవ్వాలన్నారు.మనం అనుకున్నట్లుగా రాష్ట్రాన్ని పోటీతత్వంతో రాష్ట్రాన్ని పర్యాటక ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు.ఇందుకు అనుగుణంగా పొరుగు రాష్ట్రాల్లోని పర్యాటక కౌశలాలు,విదేశాల్లోని అంశాలపై అధ్యయనం అవసరమన్నారు.మనకున్న అన్ని చారిత్రాత్మక ప్రాంతాలను ఖచ్చితంగా పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నారు.అందులో భాగంగా ఆ ప్రాంత చరిత్ర,ఇతర ప్రాధాన్యతలను తెలిసే రీతిలో ప్రదర్శనశాలలు ఆడియో,వీడియోల ద్వారా ప్రదర్శించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు టూరిస్టు ప్యాకేజీని అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. బోటింగ్ సదుపాయాలున్న ప్రాంతాల్లో ఇప్పటికే మనం అనేక కట్టుదిట్టమైన ఏర్పాటు చేపట్టామన్నారు.కంట్రోలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చామన్నారు.విజయవాడ నగరంలో కృష్ణాతీరాన్ని వేగవంతంగా సుందరీకరించాల్సి వుందన్నారు.మనకు గుర్తింపులో వున్న బీచ్‌లను అభివృద్ధి చేస్తున్న ఇతర బీచ్‌లను గుర్తించి అభివృద్ధి చేయాలన్నారు.కీలకంగా అక్కడ ఆకర్షణీయంకాతాల తో పాటు పరిశుభ్రత,స్వచ్ఛత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దృష్టిని ఆకర్షించే రీతిలో ఏపీ పర్యాటక రంగంలో గుర్తింపు రావాలన్నారు.సంక్షేమ కార్యక్రమాలను సంబంధించి మనం ఇంకా మెరుగైన రీతిలో వ్యవహరించాలంటూ సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.విశాఖ నగరాన్ని పర్యాటకులను ఆకర్షించే దిశలో తీర్చిదిద్దాలన్నది సీఎం జగన్ ఆదేశించారు.రాష్ట్రంలో నగర కేంద్రాలన్నింటి చారిత్రక, ఆధ్యాత్మిక నేపథ్యాలున్నందున ఆయా ప్రదేశాలపై ఆసక్తి కలిగించి పర్యాటకుల ఆకర్షించాలని సీఎం జగన్ ఆదేశించారు.



# గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సీఎం జగన్ భేటీ

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సీఎం వైఎస్ జగన్ సోమవారం మర్యాదపూర్వకంగా సోమవారం సాయంత్రం భేటీ అయా ్యరు.తాడేపల్లి నుంచి విజయవాడలో రాజ్‌భవన్‌కు చేరుకున్న సీఎం జగన్‌కు అక్కడి సిబ్బంది ఘన స్వాగతం పలికారు.అనంతరం గవర్నర్‌తో సీఎం జగన్ దాదాపు గంటన్నర మాట్లాడారు.పలు అంశాలపై వారి నడుమ బేటీలో చర్చ జరిగింది.తాజా రాజకీయ పరిస్థితులపై సీఎం జగన్‌ను గవర్నర్ అబ్దుల్ నశీర్ అడిగి తెలుసుకున్నారు.వైఎస్సార్ ఆసరాతో పాటుగా 2023-24ఆర్థిక సంవత్సరంలో అమలు చేసే పలు సంక్షేమ కార్యక్రమాలు, సంబంధిత క్యాలెండరు ఇతరంశాలపై సీఎం జగన్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వివరించారు.అసెంబ్లీ సమావేశాలు.ఎంఎల్‌సీ ఎన్నికలు ఇతర రాజకీయాంశాలపైన సీఎం జగన్.గవర్నర్ అబ్దుల్ నశీర్ నడుమ చర్చకు వచ్చినట్లు సమాచారం.గవర్నర్‌తో భేటీ అనంతరం సీఎం జగన్ తాడేపల్లిలోని తన నివాసగృహానికి చేరుకున్నారు.గవర్నర్‌తో బేటీ సందర్భంలో ఆయనను సీఎం జగన్ సత్కరించారు.ఆయనకు ప్లాంట్ మెమోంటోను అందజేసారు.



సోమవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న టిటిడి ఇఒ ధర్మారెడ్డి

# గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** టీటీడీ ఈవో ఏపీ ధర్మారెడ్డి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నశీర్‌ను కలుసుకున్న సందర్భంలోనే ఆయనను వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీకోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానిస్తూ శుభపత్రికను అందజేసారు.ఒంటిమిట్టలో శ్రీకోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 9వ వరకు జరుగుతాయి.ఉత్సవాలను విశిష్టతను గురించి ఈవో ధర్మారెడ్డి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌కు వివరించారు. గవర్నర అబ్దుల్ నశీర్‌ను టీటీడీ తరపున ఈవో సత్కరించారు.ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు.సమకాలీన పరిస్థి తులపై కొద్దిసేపు గవర్నర్ అబ్దుల్ నశీర్‌తో జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్ ముచ్చటించినట్లు సమాచారం.

# అచ్చెన్న హత్యకేసులో ముగ్గురి అరెస్ట్

>> నాయక్ ముగ్గురు కలిసి హత్యకు కుట్ర పన్నారని ఎస్పీ తెలి పారు. ఈ నేపథ్యంలో ఈనెల 24వ తేదీ గువ్వల చెరువు ఘాట్‌లో ఒక గుర్తు తెలియని మృతదేహం లభించడంతో ఆ మృతదేహాన్ని పరిశీలించగా అచ్చన్నది భావించి రామాపురం పోలీసు స్టేషన్ పరిధిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహంలోని కొన్ని ఆధారాలను ఎఫ్ఎస్ఎన్ రిపోర్టుకు పంపించామన్నారు. పోస్టుమార్టం నివేదిక రాగానే మరికొందరిని విచారించి హత్యలో సంబంధం ఉన్న వారిని అరెస్టు చేస్తామని ఎస్పీ తెలిపారు. వీరి ముగ్గురిని రిమాండ్‌కు తరలించనున్నట్లు ఆయన తెలిపారు. విచారణ కొనసాగుతోందని ప్రమేయం ఉన్న ఎవరినీ వదిలిపెట్టమని వివరించారు. **సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి : మందా కృష్ణ మాదిగ:** అచ్చన్న హత్యపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. అచ్చన్న హత్యకు గురైన రామాపురం గువ్వల చెరువు ఘాట్‌లోని సంఘటనా స్థలాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలిసి అచ్చన్న హత్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాలయ ఉద్యోగులు హత్య పాల్పడితే దళిత ఉద్యోగులకు రక్షణ ఎక్కడని ఆయన ప్రశ్నించారు. ఈ హత్య వెనక అధికారి ప్రమేయం కూడా వెలికితీయాలని ఎస్పీని కోరారు. కడప అనంతపురం, విశాఖ, కాకినాడలో దళిత ఉద్యోగులు హత్యకు గురి కావడం చూస్తుంటే రాష్ట్రంలో దళితుల పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందన్నారు. కడపలో అచ్చన్న తనకు ప్రాణాపాయం ఉందని లోకాయుక్తకు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ హత్య వెనక ఉన్న ఉన్నతాధికారుల హస్తం బయటపడాలంటే హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవ్థాపకుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కాగా ఫిర్యాదు చేసిన వారిలో ఒక్కరినీ విచారిం చలేదని తెలిపారు. మృతదేహం లభ్యమయ్యాకే హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేశారన్నారు. నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని క్రిష్ణ మాదిగ హెచ్చరించారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:27/03/23

| DAY - SINGAM SERIES Dr No:180 | DAY - KUIL SERIES Dr No:180 |
|---|---|
| 1st Prize Rs.100000/- 925118 | 1st Prize Rs.100000/- 726529 |
| 2nd Prize Rs.7000/- 27125 | 2nd Prize Rs.7000/- 34792 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18818 29506 42229 44503 47484 | 08946 10067 20573 35545 51161 |
| 59212 69448 75319 89862 92546 | 52135 58833 61256 77040 80811 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1352 2088 3260 3336 4500 6288 7242 | 0574 1601 1865 3247 3340 6972 7042 |
| 7477 8385 9101 | 7265 9233 9723 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0387 1309 3928 3956 4266 5362 7064 | 0725 0870 0899 1362 3094 5331 5465 |
| 7640 8209 9209 | 6856 8605 9730 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1647 3559 4792 6168 7286 8871 | 0006 1640 3183 4983 6328 7382 9424 |
| 0104 1659 3579 4828 6226 7455 8949 | 0070 1645 3208 5125 6338 7401 9485 |
| 0113 1751 3611 4837 6254 7520 8990 | 0105 1715 3322 5141 6383 7443 9560 |
| 0138 1808 3767 4900 6320 7602 9308 | 0188 1885 3396 5264 6486 7578 9700 |
| 0254 2090 3912 4957 6363 7709 9463 | 0330 1992 3501 5349 6501 7853 9721 |
| 0255 2177 3943 5035 6430 7781 9479 | 0348 2111 3670 5627 6534 7977 9722 |
| 0279 2260 3955 5131 6532 8014 9507 | 0549 2480 3875 5750 6660 8229 9799 |
| 0284 2836 4024 5157 6644 8185 9795 | 0754 2517 3892 5857 6757 8278 9869 |
| 0302 2920 4179 5346 6771 8280 9842 | 0785 2802 4007 5863 6834 8316 9963 |
| 0360 2962 4388 5498 6873 8436 9930 | 0893 2884 4024 5953 6896 8432 9977 |
| 0726 2998 4517 5520 6906 8473 | 0955 2953 4107 6051 6912 8560 |
| 0940 3346 4640 5566 7005 8491 | 1053 2974 4169 6115 7056 8750 |
| 1130 3480 4657 5763 7021 8602 | 1337 3026 4597 6146 7127 8883 |
| 1250 3484 4720 5764 7129 8831 | 1591 3043 4738 6162 7177 8985 |
| 1504 3507 4752 5939 7168 8868 | 1594 3057 4776 6295 7213 9091 |

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:27/03/23

| DAY - ROSA SERIES Dr No:180 | DAY - DEAR SERIES Dr No:180 |
|---|---|
| 1st Prize Rs.100000/- 213247 | 1st Prize Rs.100000/- 578964 |
| 2nd Prize Rs.7000/- 70125 | 2nd Prize Rs.7000/- 69847 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02480 08159 17013 38621 51528 | 10145 14517 24739 45662 48615 |
| 67133 68033 73460 75356 80738 | 56954 58425 59235 87853 94632 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1175 1182 1702 3829 3900 4035 5045 | 1583 2091 2350 2419 5650 6237 6630 |
| 5168 5790 8498 | 6824 9699 9719 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0173 1689 2627 3749 4868 7237 8256 | 0096 0593 0832 3130 3600 3829 5596 |
| 8681 8723 8938 | 7907 8101 9182 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0161 1692 2778 3704 5473 6813 8829 | 0051 1393 2604 4874 6526 7870 9121 |
| 0359 1696 2817 3727 5521 7050 8892 | 0108 1711 2632 5507 6585 7905 9189 |
| 0480 1801 2871 3754 5531 7369 8978 | 0138 1853 2849 5549 6781 8088 9295 |
| 0497 1868 3025 3780 5669 7435 9112 | 0202 1854 2944 5666 6834 8148 9509 |
| 0539 1887 3179 4073 5696 7573 9116 | 0350 1957 3393 5745 6869 8178 9553 |
| 0611 1906 3225 4202 5714 7768 9117 | 0370 2049 3606 5755 6981 8198 9583 |
| 0661 1913 3228 4314 5800 7789 9446 | 0401 2093 3804 5817 7025 8254 9629 |
| 0716 2002 3230 4548 5815 7812 9776 | 0402 2193 3873 5849 7038 8260 9640 |
| 0732 2006 3312 4664 6075 8049 9837 | 0406 2214 4080 5873 7107 8548 9647 |
| 0788 2284 3422 4673 6188 8499 9947 | 0817 2294 4171 5927 7316 8653 9995 |
| 0875 2314 3446 4965 6192 8540 | 0835 2306 4229 6004 7399 8723 |
| 1025 2343 3544 5153 6481 8666 | 0999 2428 4684 6163 7717 8797 |
| 1139 2576 3627 5200 6717 8731 | 1154 2491 4751 6248 7811 8893 |
| 1242 2603 3630 5227 6792 8798 | 1155 2529 4756 6265 7815 9034 |
| 1378 2714 3674 5426 6808 8824 | 1205 2543 4837 6384 7855 9100 |

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:27/03/23

| DAY - THANGAM SERIES Dr No:180 | DAY - VAIRAM SERIES Dr No:39 |
|---|---|
| 1st Prize Rs.100000/- 664395 | 1st Prize Rs.50000/- 512986 |
| 2nd Prize Rs.7000/- 11470 | 2nd Prize Rs.7000/- 91990 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03244 17759 36865 57579 58688 | 01923 18804 20395 20872 37575 |
| 60639 67701 72465 82590 86069 | 42994 44693 66453 93707 95035 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2480 2601 3163 4393 5534 5739 6792 | 2057 2136 3483 3612 3930 4287 7452 |
| 7161 7303 7747 | 7533 7583 7833 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0331 3154 3866 5084 6968 7328 8830 | 1337 1495 3857 4129 4453 6869 6903 |
| 8840 9070 9806 | 7772 9121 9136 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1616 3104 4058 5580 7447 9218 | 0021 1319 2910 5058 6671 7863 9192 |
| 0044 1662 3120 4081 5617 7728 9388 | 0111 1595 3176 5151 6688 7888 9285 |
| 0064 1696 3234 4101 5764 7830 9423 | 0131 1633 3213 5215 6819 7974 9397 |
| 0091 1872 3264 4257 5906 7883 9534 | 0173 1667 3412 5328 6870 8048 9431 |
| 0113 1933 3273 4335 6010 7954 9554 | 0235 1693 3477 5353 6904 8118 9449 |
| 0138 1959 3315 4456 6019 8325 9618 | 0236 1713 3913 5549 6991 8179 9452 |
| 0277 2109 3397 4722 6086 8459 9624 | 0248 2010 4122 5564 7051 8279 9499 |
| 0439 2111 3548 4812 6330 8568 9639 | 0303 2085 4139 5649 7054 8726 9691 |
| 0459 2244 3618 4851 6524 8581 9785 | 0325 2132 4231 5687 7080 8727 9807 |
| 0663 2353 3694 5034 6706 8648 9894 | 0333 2453 4434 5781 7127 8802 9909 |
| 0670 2404 3776 5173 6730 8816 | 0412 2498 4490 5960 7183 8821 |
| 0865 2502 3803 5437 6764 8918 | 0891 2678 4575 6018 7266 8853 |
| 0868 2600 3889 5456 7243 8968 | 0946 2733 4807 6174 7297 9110 |
| 1013 2948 4023 5462 7266 9008 | 1039 2751 4810 6297 7629 9179 |
| 1200 3101 4050 5496 7402 9091 | 1219 2908 5043 6327 7745 9181 |

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:27/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:180 | DAY - MANI SERIES Dr No:39 |
|---|---|
| 1st Prize Rs.50000/- 223157 | 1st Prize Rs.50000/- 437582 |
| 2nd Prize Rs.7000/- 49822 | 2nd Prize Rs.7000/- 07730 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16843 18945 20259 31454 41199 | 05833 07550 27319 29302 32188 |
| 48001 51823 92484 93123 99060 | 50980 52728 56017 63914 84771 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0209 1894 2518 4636 5398 6005 6935 | 1854 2124 3988 3997 4505 4830 4861 |
| 7640 9373 9587 | 7748 7942 9207 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1346 1533 1877 3205 6566 6931 7487 | 0196 1337 2426 2901 3065 3377 3523 |
| 7934 9265 9789 | 7673 9372 9898 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0344 1408 2930 4532 5376 8010 9013 | 0344 1758 2956 3928 5654 7452 9275 |
| 0391 1515 3138 4671 5469 8066 9241 | 0381 1761 2996 4302 5665 7461 9291 |
| 0418 1536 3606 4906 5711 8090 9286 | 0498 1836 3067 4303 5821 7488 9399 |
| 0680 1696 3622 4930 5879 8202 9308 | 0683 1877 3112 4317 6213 7515 9435 |
| 0711 1861 3725 4956 5884 8355 9537 | 0800 1906 3390 4342 6326 7692 9464 |
| 0730 1881 3763 5039 5982 8356 9543 | 0820 1953 3432 4372 6370 8481 9532 |
| 0745 1943 3796 5046 6010 8406 9569 | 0839 2102 3492 4532 6419 8585 9626 |
| 0747 1966 3952 5091 6361 8455 9708 | 0859 2104 3625 4562 6485 8587 9807 |
| 0956 2021 4032 5105 6526 8494 9787 | 0925 2327 3684 4594 6560 8670 9867 |
| 0961 2217 4041 5116 6552 8593 9868 | 1103 2334 3722 4671 6661 8826 9913 |
| 1020 2514 4118 5181 6586 8606 | 1152 2449 3737 5027 6937 8883 |
| 1073 2724 4150 5202 6856 8685 | 1301 2477 3773 5235 6954 8910 |
| 1221 2767 4233 5229 7040 8955 | 1320 2541 3865 5273 7067 8958 |
| 1304 2773 4325 5266 7757 8957 | 1573 2794 3885 5339 7098 8988 |
| 1336 2880 4516 5277 8009 8958 | 1682 2830 3897 5448 7162 9106 |

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:27/03/23

| DAY - KUMARAN SERIES Dr No:180 | DAY - VISHNU SERIES Dr No:180 |
|---|---|
| 1st Prize Rs.50000/- 375914 | 1st Prize Rs.50000/- 968593 |
| 2nd Prize Rs.7000/- 37587 | 2nd Prize Rs.7000/- 46735 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09154 24698 47528 47622 56767 | 00791 14862 21862 29702 35567 |
| 60328 67718 77590 78532 95418 | 41676 82719 90219 92775 96857 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 4245 4470 5707 6388 6515 7309 7828 | 0651 2761 4101 4276 4439 8160 9068 |
| 7956 9139 9683 | 9422 9539 9569 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1759 1767 3383 3444 4550 5553 5633 | 0382 0805 0918 1416 4518 5820 7145 |
| 6813 8108 9953 | 7209 7808 7860 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0030 0977 3361 4743 6211 7412 9065 | 0019 1219 2368 3771 5475 6984 9024 |
| 0097 1037 3516 5002 6324 7467 9142 | 0030 1302 2400 3803 5503 7005 9034 |
| 0113 1125 3570 5286 6325 7565 9224 | 0033 1311 2431 3891 5524 7190 9043 |
| 0223 1131 3647 5417 6423 7709 9283 | 0149 1315 2474 3965 5939 7351 9081 |
| 0265 1959 3721 5587 6505 7889 9359 | 0153 1393 2574 4115 5969 7584 9263 |
| 0327 2048 3804 5670 6657 8095 9376 | 0249 1406 2661 4142 6085 7612 9691 |
| 0401 2354 3837 5671 6685 8131 9435 | 0270 1717 2832 4262 6178 7657 9700 |
| 0435 2395 3892 5700 6720 8432 9688 | 0430 1817 2833 4843 6391 7836 9756 |
| 0466 2746 3990 5846 6915 8555 9909 | 0456 1845 2967 4857 6409 7926 9872 |
| 0513 2795 3999 5937 7060 8649 9934 | 0547 1965 3112 5126 6558 7930 9957 |
| 0526 2800 4063 5954 7074 8699 | 0686 2000 3152 5220 6567 8063 |
| 0536 2817 4076 5957 7151 8807 | 0711 2009 3339 5276 6652 8141 |
| 0607 2842 4268 5965 7208 8848 | 0736 2125 3472 5305 6672 8641 |
| 0672 3063 4359 6088 7238 8886 | 0828 2150 3516 5317 6674 8725 |
| 0871 3282 4495 6152 7345 8932 | 0879 2338 3647 5324 6909 9017 |

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:27/03/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:180 | DAY - LION SERIES Dr No:39 |
|---|---|
| 1st Prize Rs.50000/- 126542 | 1st Prize Rs.50000/- 745845 |
| 2nd Prize Rs.7000/- 17594 | 2nd Prize Rs.7000/- 59632 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18509 25567 28564 39675 47290 | 12247 14684 24783 35063 35478 |
| 59375 74938 85742 90453 97323 | 58341 63280 73509 84342 96361 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0068 0237 1392 1599 4238 4555 4580 | 1566 1715 4899 5804 6256 7166 7271 |
| 5055 5374 9107 | 7731 8320 9471 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0060 1670 2326 4342 6461 6551 7920 | 0104 0808 2465 2723 3922 5079 6884 |
| 8710 9678 9875 | 8539 8970 9162 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 1528 3003 4922 6083 7535 8782 | 0008 1160 2940 3651 5750 7434 8470 |
| 0028 1643 3036 5068 6090 7536 8852 | 0268 1261 2983 3683 5842 7463 8623 |
| 0057 2012 3056 5223 6356 7797 8953 | 0466 1517 2987 3972 5955 7469 8839 |
| 0106 2021 3109 5289 6479 7907 9054 | 0483 1738 3128 4089 6022 7479 8938 |
| 0403 2064 3200 5295 6502 7919 9144 | 0517 1909 3146 4254 6172 7511 8954 |
| 0503 2310 3511 5300 6531 7921 9269 | 0539 1970 3278 4324 6183 7745 8988 |
| 0589 2322 3590 5522 6673 7993 9279 | 0556 2000 3302 4446 6571 7883 9179 |
| 0659 2379 3976 5536 6819 8110 9603 | 0587 2019 3345 4648 6592 7947 9230 |
| 0883 2446 4304 5559 6821 8127 9736 | 0653 2158 3371 4781 6823 7979 9462 |
| 0898 2737 4400 5598 6881 8160 9741 | 0658 2385 3525 4951 6961 8159 9964 |
| 0976 2780 4438 5687 7070 8473 | 0703 2430 3602 4992 7052 8285 |
| 0994 2825 4443 5772 7273 8495 | 1041 2464 3613 5065 7090 8332 |
| 1005 2880 4520 5800 7413 8558 | 1052 2485 3620 5174 7204 8348 |
| 1173 2934 4587 5943 7471 8682 | 1122 2558 3642 5185 7244 8390 |
| 1433 2964 4813 5961 7521 8737 | 1128 2699 3646 5604 7395 8464 |

# వెంకన్న దర్శన టిక్కెట్ల కోటాకు 'కోత'!

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న వేసవిసెలవులు, శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తరలిరానున్న అశేషసంఖ్య భక్తులను దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 15వతేదీ నుంచి జులై 15వరకు మూడునెలలు అన్ని రకాల దర్శన టిక్కెట్ల సంఖ్యను కుదించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానమ్ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. వేసవిసెలవుల్లో దేశవిదేశాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందనేది టిటిడి పెద్దల అభిప్రాయం. ఇప్పటికే కోవిడ్ పూర్తిగా నిర్వీర్యం కావడంతో గత ఏడాది ఏప్రిల్ నుంచి అశేషసంఖ్యలో తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ రద్దీని ముందుగానే అంచనావేస్తున్న టిటిడి అధికారులు ఈ ఏడాది వేసవిసెలవులు మొదలయ్యే ఏప్రిల్ 15నుంచి జులై 15వరకు సామాన్యభక్తులకు అధిక ప్రాధాన్యతకల్పించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా సిఫార్సులేఖలపై జారీచేస్తున్న విఐపి బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి బ్రేక్, పర్యాటకశాఖకు ఇస్తున్న ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, వర్చువల్ సేవలు, ఆన్‌లైన్‌లో,సిఫార్సులపై ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లునుకూడా తగ్గించే దిశగా టిటిడి అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఏప్రిల్ 15వతేదీ తిరుమలలో జరగనున్న టిటిడి పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకుని అమలుచేస్తామని సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియాప్రతినిధుల సమావేశంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. భక్తుల సూచనలు పరిగణనలోనికి తీసుకుని ఏప్రిల్ 1నుంచి దివ్యదర్శనమ్ టోకెన్లు జారీచేస్తామని,వేసవిసెలవుల్లో సామాన్యభక్తులకు త్వరగా, వెంకన్న దర్శనమ్ కల్పించేందుకు అన్నిరకాల సిఫార్సులకోటా తగ్గిస్తామన్నారు. విఐపిలు కూడా రానున్న మూడునెలలు సిఫార్సులేఖలను తగ్గించాలని కోరారు. దీనివల్ల సామాన్యభక్తులు వెంకన్న దర్శనం కోసం ఎక్కువ సమయం వేచివుండకుండా త్వరితగతిన దర్శనం కల్పించడానికి అవకాశం కలుగుతుం దన్నారు. తిరుమలలో వసతి కల్పనకు సంబంధించి 7,500 గదులు ఉన్నాయని, ముఖగుర్తింపు సాంకేతికత ఆధారంగా గదులు కేటాయింపు జరుగుతుండటంతో 85శాతం గదులు సామాన్యభక్తులకు కేటాయిస్తు న్నామన్నారు. తిరుమలలో భక్తులకు సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉంచుతున్నా మన్నారు. వేసవిసెలవుల్లో భక్తుల రద్దీకి తగ్గట్లు సేవలందించేందుకు మరింతమందిఎక్కువగా శ్రీవారిసేవకుల సహాయం అందుకుంటామన్నారు. భక్తులకు అదనపు లడ్డూలు సిద్ధం చేస్తామన్నారు. వేసవిసెలవుల్లో ఇబ్బందులు లేకుండా సామాన్యభక్తుల దర్శనాలకు ప్రాధాన్యతనిస్తామని ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు. ఈ మీడియా సమావేశం లో డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, విజిఒ బాలిరెడ్డి, ఏసిఆర్ఒ నీలిమా,కేటరింగ్ అధికారి జిఎల్ఎన్ శాస్త్రి పాల్గొన్నారు.

# వడ్డీకాసులవాడికే జరిమానా!

>>చేయడం సంచలనంగా మారింది.

**ఆర్‌బిఐ జరిమానా చెల్లిస్తాం:టిటిడి:** దీనిపై తాజాగా సోమవారం మధ్యాహ్నం తిరుమలలో మీడియా సమావేశంలో ఆర్‌బిఐ వేసిన జరిమానాను కట్టి స్వామని ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. విదేశాల నుంచి త్వరలో ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్ కాలపరిమితి ముగియడంతో రెన్యూవల్ చేయమని కోరామన్నారు. వెంకన్న హుండీలో కానుకల ద్వారా టిటిడి ఖజానాలో 30కోట్ల రూపాయలు విదేశీ కరెన్సీ ఉందని చెప్పారు.



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిటిడి ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి

# 21 రోజుల్లోనే భూ కేటాయింపులు

>> తీసుకున్నామని ఆయా సెక్టర్లలో పెట్టుబడులు రాబట్టనున్నామని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, మెడికల్ డివైసెస్ తయారీ గ్రీన్ హైడ్రోజన్ రెన్యువబుల్ ఎనర్జీ రంగాలలో పెద్దఎత్తున పెట్టుబడులు రానున్నాయని ఆయన చెప్పారు. అదేవిధంగా డిఫెన్స్ ఎరోస్పేస్ రంగాలలో 15వందల కోట్ల రూపాయల జాయింట్ వెంచర్ ప్రారంభించనున్నామని మంత్రి తెలిపారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్లో పాల్గొన్న దేశ విదేశాలకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చారు అంటే.. రాష్ట్రంలోన సుస్థిర ప్రభుత్వం సంస్కరణలతో కూడిన పారిశ్రామిక విధానమే కారణమని ఆయన అన్నారు నూతన పారిశ్రామిక విధానంలో ఇటు ప్రభుత్వానికి పారిశ్రామిక వేత్తలకు ప్రయోజనం కలిగే విధంగా చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి నూతన పారిశ్రామిక విధానం అద్దం పడుతుందని వివరించారు. ఉపాధి కల్పనకు పెద్దపీట వేశామని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని 947కిలోమీటర్లు సముద్రతీర ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోబోతున్నమని తీరం వెంబడి పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టడంతో పాటు వీటిని ఆనుకుని సుమారు 48వేల ఎకరాలలో పోర్టు ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. రోడ్డు రవాణా వాడకాన్ని తగ్గించి జల రవాణాను ప్రోత్సహించనున్నామని ఆయన చెప్పారు. ఇదిలా వుండగా పబ్లిక్ ప్రైవేట్ పార్ట నర్షిప్ కింద కొత్త ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నట్లు అమర్నాథ్ తెలియజేశారు. ఇప్పటికే శ్రీ సిటీ ఇండస్ట్రీయల్ పార్క్ ప్రపంచానికి ఒక ఉదాహరణగా నిలిచిందని ఆయన అన్నారు. అలాగే ప్రైవేట్ ఎం ఎస్ ఎం ఈ పార్కులను అభివృద్ధి చేయనున్నామని కూడా మంత్రి చెప్పారు. ఇతర రాష్ట్రాలు, దేశాలు ఆశ్చర్యపోయే విధంగా మన రాష్ట్రంలో సరికొత్త ప్రొడక్షను తీసకురానున్నామని ఆయన చెప్పారు.ఐటీ రంగంలో మాదిరిగా వాక్ టు వర్క్ కన్సెప్ట్‌ని మిగిలిన పరిశ్రమలకు తీసుకురానున్నామని ఆయన చెప్పారు. ఇన్నోవేషన్ రంగాన్ని ప్రోత్సహించేందుకు విశాఖలో ఐ స్పేస్ పేరుతో ఐకానిక్ టవర్ను నిర్మించనున్నామని తెలియజేశారు. కాగా రాష్ట్రంలోని వేర్ హౌసింగ్ కు పరిశ్రమల హోదా కల్పిస్తూ నూతన పారిశ్రామిక విధానంలో దానిని పొందు పరిచామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో లోకాస్ట్‌లో రిస్క్ బిజినెస్ ప్రధానంగా పాలసీని తీసుకువస్తున్నామని అమర్నాథ్ వివరించారు. ఈ పారిశ్రామిక విధానాన్ని సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ మాట్లాడుతూ పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్లోనే ఎందుకు ఏర్పాటు చేయాలి?ఇక్కడ ప్రత్యేకతలు ఏమిటి? తదితర అంశాలు పారిశ్రామికవేత్తలకు తెలిసే విధంగా నూతన పారిశ్రామిక విధానాన్ని రుపొందించామని పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ అన్నారు. ఏపీ పారిశ్రామిక విధానం, ఈ రంగంలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు బాగున్నాయని కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని ఆయన వివరించారు. రాష్ట్రంలోని పారిశ్రామిక విధానంపై ఆరా తీసిన తర్వాతే పారిశ్రామికవేత్తలు 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా ఏ దేశాలకు ఏఏ వస్తువులు అవసరమవుతాయి అన్న సమాచారాన్ని సేకరించి అందుకు తగ్గట్టు ఉత్పత్తును తయారు చేయాలని పారిశ్రామికవేత్తలకు ఆయన సూచించారు. పరిశ్రమల శాఖ డైరెక్టర్ సుజనా మాట్లాడుతూ ప్లగ్ అండ్ ప్లే ఫెసిలిటీని కొత్త ఇండస్ట్రీయల్ పాలసీ ఆపరేషన్ గైడ్‌లో లైన్లలో లో పొందుపరిచామని చెప్పారు. నూతన పారిశ్రామిక విధానంలో పోర్టు ఆధారిత పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ సలహాదారు శ్రీధర్ శ్రావణి షిప్పింగ్ అధినేత సాంబశివరావు, ఏపీ ఐడిసి ఛైర్పర్సన్ బండి పుణ్యశీల, సిఐఐ వైస్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దర్యాప్తు ఇంకా ఎంతకాలం?

>> మారిందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. హత్యకు గల ప్రధాన కారణాలు,ఉద్దేశాలు ముందు సిబిఐ బయట పెట్టాలని ఆదేశించింది.ఎన్నాళ్ళు నుంచి విచారిస్తున్నారు.హత్యకు కారణాలు గురించి ఏమీ తెలుసుకున్నారో వెల్లడించండని ప్రశ్నించింది.ఈ కేసులో సిబిఐ దర్యాప్తు అధికారి ఎం చేస్తున్నారు.ఆయనను వెంటనే మార్చండి.ఇంకో అధికారిని నియమించండంటూ ఆదేశించండి.కాదు ఇప్పుడున్న అధికారినే విచారణ అధికారిగా కొనసాగించాలనుకుంటే అలానే చేయండి,కేసు దర్యాప్తు ఎందుకు జాప్యం అవుతుందో వెల్లడిం చాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది.ఈ కేసులో సిబిఐ డైరెక్టర్ నుంచి ఒక కీలక నిర్ణయం తీసుకోవాలని కోరింది.సీబీఐ దాఖలు చేసిన సీల్డ్ కవర్ నివేదిక ఆసాంతం చదివామని ధర్మాసనం పేర్కొంది. కేసు అంతా రిపోర్టులో రాజకీయశత్రుత్వంతో జరిగిందని రాసారని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.మేరిట్స్ మీద ఎటు వంటి ఉత్తర్వులు ఇవ్వడం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది.ఈ కేసు విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

**28-3-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
సప్తమి రా.08-24; మృగశిర సా.06-59
వర్జ్యం తె.04-05 ల 05-49
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రముఖులను సందర్శిస్తారు. రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

**వృషభం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**మిథునం:** ఆరోగ్యం బాగుంటుంది. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**కర్కాటకం:** ఉద్యోగులకు స్థానచలనం. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**సింహం:** వ్యాపారులకు బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** సామాన్య ధన లాభం. మానసిక అలసటకు లోనవుతారు.

**తుల:** శుభ కార్య ఆలోచనలు ఫలిస్తాయి. సంతాన ప్రాప్తి. ఆర్థికంగా బాగుంటుంది.

**వృశ్చికం:** విద్యార్థులకు శ్రమ అధికం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. బంధువులను కలుసుకుంటారు.

**మకరం:** సామాన్య ధన లాభం. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** వృథా కాలక్షేపం చేస్తారు. కుటుంబ సౌఖ్యం. చర్చలు ఫలిస్తాయి.

**మీనం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నకిలీ పోలీసు అరెస్టు

### ఎస్ఐ టి.జి.నరేంద్రప్రసాద్ వెల్లడి



రాజవొమ్మంగి పోలీసులు పట్టుకున్న నకిలీ పోలీసు

**రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త:** పోలీసు అంటూ నమ్మించి మోటార్ బైక్‌లను చోరీ చేస్తున్న నకిలీ పోలీసును అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి పోలీసులు సోమవారం రాజవొమ్మంగి శివారున పట్టుకుని అరెస్టు చేసి రంపచోడవరం కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారని ఎస్ఐ తోర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 23 తేదీన రాజవొమ్మంగి పోలీసులకు కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన దూరి వేణుప్రసాద్ తన మోటార్‌బైక్ ను పోలీసు అంటూ ఈనెల 23 తేదీన చోరీ కాబడిందని ఫిర్యాదు చేసారన్నారు. 27తేదీ రాజవొమ్మంగి గ్రామశివారున మోటార్‌బైక్‌తో నకిలీపోలీసు అయిన కాకినాడ జిల్లా శంఖవరం మండలం వేళంగి గ్రామానికి చెందిన వెలుగుల వెంకటరమణను పట్టుకున్నామన్నారు, అరెస్టు కాబడిన ముద్దాయి గతంలో కాకినాడ, నక్కపల్లి, శ్రీకాకుళం, ఏలూరు, సత్తెనపల్లి ప్రాంతాల్లో 20 మోటార్ బైక్‌లను పోలీసు అంటూ చోరీ చేసి పట్టుబడి జైలు శిక్షను అనుభవించడం జరిగిందని ఎస్ఐ గోపి నరేంద్రప్రసాద్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్‌లు చంద్ర, బాలాజీలు విధులను నిర్వహించారు.

# నేటి నుంచి విశాఖలో జి-20 వర్కింగ్ గ్రూప్ సమావేశాలు



**విశాఖపట్నం, మార్చి 27 ప్రభాతవార్త:** జి-20 ఇండియన్ ప్రెసిడెన్సీలో రెండవ జి-20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ (ఐడబ్ల్యుజి) సమావేశాలు 2023 మార్చి 28, 29 తేదీల్లో విశాఖపట్నంలో జరుగుతాయి. జి-20 సభ్య దేశాలు, ఆహ్వానిత దేశాలు, అంతర్జాతీయ సంస్థల నుంచి దాదాపు 63 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది. భారత జి-20 ప్రెసిడెన్సీలో 2023మౌలిక సదుపాయాల ఎజెండాపై చర్చిస్తారు. దీనికి జనవరి 2023లో పూణేలో జరిగిన మొదటి సమావేశంలో జరిగిన చర్చలను సమీక్షిస్తారు. అదేవిధంగా జి-20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్‌కు సంబంధించిన వివిధ అంశాలపై చర్చ జరుగుతుంది. ఇందులో మౌలిక సదుపాయాలను త్వరితగతిన అభివృద్ధి చేయడంపై నిర్ణయాలు ఉంటాయి. నాణ్యమైన మౌలికసదుపాయాల పెట్టుబడిని ప్రోత్సహించడం, మౌలిక సదుపాయాల పెట్టుబడి కోసం ఆర్థిక వనరులను సమీకరించడానికి వినూత్న సాధనాలను గుర్తించడానికి ప్రాధాన్యత ఇస్తారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ ఫలితాలు జి-20 ఫైనాన్స్‌ట్రాక్ ప్రాధాన్యతలకు నమోదు చేస్తారు. మౌలికసదుపాయాల అభివృద్ధిని ఈ సమావేశాలు ప్రోత్సహిస్తాయి. ఇండియన్ జి-20 ప్రెసిడెన్సీ యొక్కథీమ్ ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు అనే అంశంపై చర్చిస్తారు. చర్చల కేంద్రఎజెండా, ఇది స్థితిస్థాపక పరంగా కలుపుకుని, స్థిరంగానిర్మించడం జరుగుతుంది. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో ప్రతినిధుల కోసం పలుఅధికారిక సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అధికారిక చర్చలతోపాటు, ప్రతినిధులు విశాఖపట్నం యొక్క గొప్ప సంస్కృతి, అందమైన ప్రకృతి దృశ్యాలను వీక్షించే అవకాశం కల్పిస్తారు.



ఒంటిమిట్ట కోదండరామస్వామి కల్యాణానికి సీఎం జగన్‌ను ఆహ్వానిస్తున్న టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి కల్యాణానికి సిఎం జగన్‌కు ఆహ్వానం

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని ఆయన నివాసంలో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డిలు సోమవారం కలిసారు.స్వామి వారి కల్యాణోత్సవాలకు సీఎం జగన్ సతీసమేతంగా హాజరు కావాలని కోరారు.శ్రీ కోదండరామస్వామి కల్యాణ మహోత్స ఆహ్వాన శుభపత్రికను సీఎం జగన్‌కు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డిలు అందజేసారు.ఏప్రిల్ 5వ తేదీన రాత్రి 8గంటల నుంచి 10గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం జరుగుతుంది.ఈ నెల 30వ తేదీ నుంచి ఏప్రిల్ 9తేదీ వరకు ఒంటిమిట్టలో శ్రీరామనవమి సందర్భంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక విశిష్టత ఉంది.అన్ని రామాలయాల్లో మాదిరిగా ఇక్కడ శ్రీరామనవమి రోజున స్వామి కల్యాణం జరగదు.ఇది సంప్రదాయంగా వస్తున్న కార్యక్రమం.శ్రీరాముని కల్యాణం ప్రత్యేక సుముహూర్తాన్ని అనుసరించి బ్రహ్మోత్సవాల్లో అంతర్భాగంగా జరుగుతుంది.రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ సరిహద్దు జిల్లాల నుంచి ఒంటిమిట్టలో శ్రీరాముని కల్యాణానికి పెద్ద సంఖ్యలో హాజరవుతారు.

# కాలినడక భక్తులకు 'దివ్య' దర్శనం షురూ!



## ఏప్రిల్ 1నుంచి రోజుకు 15వేల టోకెన్లు జారీ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశవిదేశాల్లోని హిందూ భక్తులు తమకు ఏదేని ఆపదకలిగినా, కష్టాలు ఎదురైనా....ఇబ్బందుల నుంచి గట్టెక్కితే కాలినడకన తిరుమలకు వస్తామని మొక్కుకుని, ఆపదలు తొలగిన తరువాత భక్తులు మొక్కుతీర్చుకునేందుకు తిరుపతి నుంచి అలిపిరి మెట మార్గంలోగానీ, చంద్రగిరి శ్రీవారిమెట్టుమార్గంలో కాలినడకన ఏడుకొండలకు చేరుకుంటున్నారు. ఇలా రోజువారీగా సుమారు 15వేలమంది నుంచి 20 వేల మంది వరకు సామాన్యభక్తులు మెట్ల మార్గంలో తిరుమలకు వస్తున్నారు. ఈ భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి, అధికారులు శుభవార్త చెప్పారు. కాలినడకన కొండకు వస్తే త్వరగా, సాఫీగా సంతృప్తికర వెంకన్న దర్శనమ్ కల్పించేందుకు దివ్యదర్శనం' టోకెన్ల జారీని పునరుద్దరిస్తోంది. ఈ టోకెన్లు ఏప్రిల్ 1వతేదీ శనివారం వేకువజాము నుంచి మంజూరుచేసేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రణాళికలు సిద్ధం చేశారు. తిరుపతి అలిపిరి మెట్ల మార్గంలో రోజుకు 10వేల దివ్యదర్శనమ్ టోకెన్లు, శ్రీవారిమెట్లమార్గంలో రోజుకు 5వేల టోకెన్లు జారీ చేస్తారు. ఈ టోకెన్లు కాలినడకన మెట్ల మార్గంలో వచ్చే భక్తులు ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేనివారికే జారీచేసేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేశారు. ఆధార్‌కార్డు ఆధారంగా జారీచేసే టిక్కెట్లు, టోకెన్లను సామాన్యభక్తులు అందుకుని ఇష్టదైవమ్ దర్శనం చేసుకునేలా కసరత్తు పూర్తి చేశారు. ఆ దిశగా కాలినడక భక్తులకు రోజుకు 15వేల టోకెన్లు జారీ చేస్తారు. వేసవిసెలవుల్లో ఈ టోకెన్లు భక్తులు అందుకుని కొండకు చేరుకుంటే మూడునాలుగుగంటల్లోపు గోవిందుడిని దర్శనం చేసుకునే భాగ్యం కలగనుంది. 2020ఏడాదిలో కరోనా వైరస్ వ్యాప్తితో భక్తులను తిరుమలకు అనుమతించడం నిలుపుదల చేశారు. దీంతో ఈ దివ్యదర్శనమ్ టోకెన్లు కూడా రద్దయ్యాయి. ఆ తరువాత భక్తుల విజ్ఞప్తుల మేరకు టిటిడి తాజాగా దివ్యదర్శనమ్ టోకెన్ల జారీని పునరుద్దరించింది. ఏప్రిల్ 1వతేదీ శనివారం ఉదయం నుంచి ఈ టోకెన్లు భక్తులు అందుకునేలా ఇఒ ధర్మారెడ్డి ఆదేశాలిచ్చారు. తిరుమలకు వచ్చే సామాన్యభక్తుల సౌకర్యార్థం టిటిడి అధికప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఇఒ తెలిపారు.గతంలో రోజువారీగా 15వేలమందికి పైగా భక్తులు కాలినడకన వచ్చేవారు. ఇక వారాంతం శుక్ర,శని,ఆదివారాల్లో నడకమార్గాల్లో20వేలమంది భక్తులు సంఖ్య దాటిన సందర్భాలు ఉన్నాయి.

**భక్తుల మనోభావాలకు అనుగుణంగా:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తుల మనోభావాలకు అనుగుణంగా కాలినడక భక్తులకు దివ్యదర్శనమ్ టోకెన్లను టిటిడి పునరుద్దరించింది. ఈ టోకెన్లు అందుకున్న భక్తులకు స్వామివారి దర్శనానంతరమ్ ఒక ఉచిత లడ్డూ అందుకునే వెసలుబాటు కలుగుతుంది. గతంలో లాగా కాలినడక భక్తులకు 20రూపాయలు సబ్సిడీతో రెండు లడ్డూలు, 70 రూపాయలకు 4లడ్డూలు అందుకునే విధానాన్ని రద్దుచేసిన విషయం విదితమే. అయితే వెంకన్న భక్తులు మాత్రం తమ మొక్కుబడుల్లో భాగంగా కాలినడక మొక్కులు తీర్చుకునే విశ్వాసంతోనే తిరుమలకు చేరుకుంటామని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్1వతేదీ నుంచి జారీకానున్న 15వేల దివ్యదర్శనమ్ టోకెన్లు సామాన్యభక్తులు అందుకునే విధంగా టిటిడి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది.

# దర్శనాల్లో చిన్నచిన్న తప్పిదాలుంటే రాజకీయం చేయడం తగదు

### అన్నా రాంబాబు వ్యాఖ్యలపై సొంతపార్టీ ఎమ్మెల్యే వాసుబాబు కౌంటర్

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిబంధనలకు అనుగుణంగా ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, అధికారులు తిరుమలకు వచ్చి శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోవాలిగానీ, చిన్నచిన్న తప్పిదాలు ఉంటే రాజకీయం చేయడం తగదని సొంతపార్టీ వైసిపి ఎమ్మెల్యే వాసుబాబు ,ఆ పార్టీ ఎమ్మెల్యే అన్నారాంబాబు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చాడు. తిరుమల పవిత్రత కాపాడాలని, రాజకీయనాయకులు మంచిగా ప్రవర్తించాలన్నారు. అంతేగానీ దర్శనాల విషయంలో రాద్ధాంతం చేసి, రాజకీయంగా వ్యాఖ్యలు చేయకూడదన్నారు. సోమవారం ఉదయం వైసిపి ఎమ్మెల్యే వాసుబాబు కుటుంబంతో తిరుమలకుచేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. సామాన్యభక్తులకు టిటిడి చక్కటి దర్శన సౌకర్యం కల్పిస్తోందన్నారు.



# అశోక్‌బాబు మాతృమూర్తి కోటమ్మకు జగన్ నివాళి

### వరికూటి కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఎం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** వైకాపా కొండపి నియోజకవర్గ ఇంఛార్జీ వరికూటి అశోక్‌బాబు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి వరికూటి అమృతపాణిల మాతృమూర్తి అయిన వరికూటి కోటమ్మకు సోమవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆమె పార్థీవదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఆయన ఘనంగా నివాళ్లులర్పించారు. అనంతరం వరికూటి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి పార్టీ అండగా ఉంటుందని జగన్ వారికి భరోసా కల్పించారు. అశోక్‌బాబు తల్లి దివంగత కోటమ్మ ఈనెల 25న వయోభారంతో మృతిచెందిన సంగతి తెలిసిందే. సోమవారం సాయంత్రం కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తుల మధ్య ఆమె అంత్యక్రియలు వారు ఘనంగా కారుమంచి గ్రామంలో నిర్వహించారు. తొలుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మండలంలోని కారుమంచి గ్రామంలో గల జడ్పీహైస్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలిఫాడ్ వద్దకు రాగానే జిల్లాకు చెందిన మంత్రులు అయిన జిల్లా ఇంఛార్జీ మంత్రి, రాష్ట్ర సాంఘికసంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డితో పాటు ఎమ్మెల్యేలు అయిన బాలినేని శ్రీనివాసరెడ్డి, కరణం బలరామకృష్ణమూర్తి, అన్నా రాంబాబు, టీజేఆర్ సుధాకర్‌బాబు, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీత, చీరాల వైకాపా ఇంఛార్జీ కరణం వెంకటేష్, జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, కొండపి నియోజకవర్గ నాయకులు తదితరులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జగన్ హెలిప్యాడ్ నుండి నేరుగా గ్రామంలోని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అంకమ్మ గుడి వద్ద టెంటు వద్ద ఏర్పాటు చేసిన కోటమ్మ పార్థివ దేహానికివచ్చి నివాళ్లులర్పిచారు. కొండపి నియోజకవర్గ వైకాపా ఇంఛార్జ వరికూటి అశోక్‌బాబు తల్లి పార్థివదేహాన్ని సందర్శించడానికి వచ్చినందుకు కొండపినియోజకవర్గ వైకాపా శ్రేణులు ఆనందోత్సవాల వైకాపా పార్టీకి, కొండపి నియోజకవర్గానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వైకాపా శ్రేణులు ఆకాంక్షించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య సీఎం జగన్ పర్యటన సోమవారం కారుమంచిలో కొన సాగింది. ఈ పర్యటన కార్యక్రమంలో జిల్లా జేసీ అభిషిక్త్ కిషోర్, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్‌కుమార్, ఒంగోలు డీఎస్పీ నాగరాజు, దిశ డీఎస్పీ పల్లంరాజుతోపాటు సీఐలు, ఎస్సైలు భారీగా పోలీసులు కొండపి నియోజకవర్గంతోపాటు జిల్లా నలుమూలల నుండి వైకాపా ముఖ్య నాయకులు, వైకాపా శ్రేణులు, అధికారులు, ప్రజలు భారీగా జగన్ పర్యట నలో పాల్గొన్నారు.

# రూ.18కోట్లతో భక్తుల రవాణాకు 10 'విద్యుత్ ధర్మరథాలు'


### తిరుమలఅంతటా ఉచిత బస్సుల సేవలు

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై పర్యావరణ పరిరక్షణ వాహనకాలుష్యం తగ్గించడానికి ప్రత్యామ్నాయంగా విద్యుత్‌తో నడిచే 'ధర్మరథాలు' ఉచిత విద్యుత్ బస్సులను తిరుమల తిరుపతి దేవస్థానం అందుబాటులోకి తీసుకు వచ్చింది. హైదరాబాద్ మెఘా సంస్థ 18కోట్ల రూపాయలు విరాళాలతో 10 విద్యుత్ బస్సులను ఉచితంగా అందించింది. సోమవారం మధ్యాహ్నం ఈ ధర్మ రథాలను రాంభగీచా అతిది.గృహాల వద్ద టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మాం, ఒలెక్ట్రా సంస్థ సిఎండి కెవి ప్రదీప్, రవాణా జిఎం శేషారెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. టిటిడి సిఇ నాగే శ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, తిరుమల అదనపు ఎస్‌పి ముని రామయ్య, టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ విద్యుత్ ధర్మరథాలు ఏప్రిల్ 15వతేదీ నుంచి భక్తులకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ బస్సులను నడిపేందుకు టిటిడి డ్రైవర్లకు తగిన శిక్షణ, తిరుమలలోని వర్కుషాప్ సమీపంలో విద్యుత్ బస్సులకు ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కూడా



హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ చర్యలు తీసుకుంటుం దన్నారు మొదటి దశలో తిరుమలలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు 35కార్లు విద్యుత్‌తో నడిచేవి ఇచ్చా మన్నారు. ఆ తరువాత ఆర్టీసి యాజ మాన్యం 60బస్సులను విద్యుత్‌తో నడిచేవి అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ బస్సులు ఘాట్‌లో భక్తులను సాఫీగా, సురక్షితంగా ప్రయాణిస్తున్నాయని ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పచ్చజెండా ఊపి ప్రారంభించిన విద్యుత్ ధర్మ రథాల్లో టిటిడి అధికారులు ప్రయాణించి ప్రయోగాత్మకంగా పరిశీలించారు.

# శ్రీరామనవమికి ముస్తాబవుతున్న మందిరాలు



సీతారాముల కల్యాణోత్సవం చిత్రం(ఫైల్)

**శ్రీకాళహస్తి, మార్చి 27 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తి పట్టణంలోనూ, పరిసర గ్రామాల్లో శ్రీరామమందిరాలు నవమి ఉత్సవాలకు ముస్తాబౌతున్నాయి.ఈ నెల 30 శ్రీరామనవమి కావటంతో గ్రామాల్లో సందడి నెలకొంది. అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయంలో కూడా శ్రీరాముని కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ ఏడాది కూడా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ సారథ్యంలో ఉత్సవాలు నిర్వహించనున్నారు.ఇందుకు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబులు భారీ ఎత్తున నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు.

**గ్రామాల్లో సందడే సందడి:** సాధారణంగా శ్రీరామనవమి ఉత్సవాల్ని పట్టణంలోనే కాకుండా పల్లెల్లో కూడా అంగరంగవైభవంగా నిర్వహించటం ఆనవాయితి. ఒక్కొక్క మందిరం పరిధిలోని అన్ని కుటుంబాల వారు భాగస్వాములుగా ఉభయాల్ని అందించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శ్రీరామనవమి అంటే పల్లెల్లో ఎక్కడ లేని సంబరాలు, పోటీలు పడి ఉత్సవాలు నిర్వహిస్తారు. అయితే రెండేళ్ళ పాటు ఈ సంబరాల్ని కోవిడ్ మింగేసింది. ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలుచేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నెహ్రూవీధిలోని శ్రీ పట్టాభిరామ మందిరంలో బ్రహ్మోత్సవాలుగా నిర్వహించటం ఆనవాయితి.ఈ ఉత్సవాల్ని నేడు నిర్వహించనున్నారు. ఇప్పటికే మందిరంను శుభ్రం చేసి చలువ పందిళ్ళు వేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో సుమారు 70 మందిరాలు ఉన్నాయి. ఒక్కొక్క మందిరంలో పురాతన కాలం నాటి సీతారామలక్ష్మణుల చిత్రపటాలున్నాయి. ఆ రోజుల్లోనే ఉభయదారులు చిత్రపటాల్లోని శ్రీరాముని చిత్రాల్ని బంగారు పూతతో తయారు చేయించుకున్నారు. వాటిని గుర్తించిన దొంగలు కొందరు చిత్రపటాల్ని తీసుకెళ్ళారు.

ఇటీవల కాలంలో సన్నిధివీధి, గాంధీవీధి, వైష్ణవకోనేరు వద్ద శ్రీరామమందిరాలు జీర్ణోద్ధారణ గావించారు. ఉత్సవాల్ని ప్రతి వీధిలోనూ ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. సన్నిధివీధి, అగ్రహారంలోని మందిరంలో భారీ ఎత్తున ఉత్సవాలు నిర్వహించటం జరుగు తుంది. దేవస్థానం సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ సీతారాముల కళ్యాణాన్ని ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే వారు. ఇదో పండగ వాతావరణం చోటు చేసుకునేది. ఇప్పటికే రామమందిరాలు ముస్తాబు అయ్యాయి.

శ్రీకాళహస్తి పరిసర గ్రామాల్లో శ్రీరామనవమిని ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి గ్రామంలో రెండు మూడు రామమందిరాలుంటున్నాయి. ఇక్కడ ఉభయదారులు కూడా అధిక సంఖ్యలో ఉంటున్నారు.ప్రతి రోజూ రాత్రి వేళల్లో ఉభయదారులు పోటీలు పడి ఉత్సవాల్ని నిర్వహిస్తారు. కొన్ని గ్రామాల్లో 15రోజుల పాటు ఉత్సవాల్ని నిర్వహిస్తారు. ఏ రోజుకారోజు పోటీలుపడి సంబరాలు జరుపుతారు.ముఖ్యంగా పట్టాభిషేకం, కళ్యాణోత్సవం, వసంతోత్సవం అంటే పండగల కన్నా అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు. శ్రీకాళహస్తిలోనిరామమందిరాల్లో చిత్రపటాలుంటే సన్నిధివీధిలో సీతారామలక్ష్మణ భరతశత్రుఘ్నుల విగ్రహాల్నితయారు చేసి పూజలు జరుపుతున్నారు.



# ఉండవల్లి శ్రీదేవి నమ్మక ద్రోహం చేసారు: మాజీ మంత్రి పేర్ని నాని

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** తాడికొండ ఎమ్మెలే ఉండవల్లి శ్రీదేవిది నమ్మక ద్రోహమని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆరోపించారు. ఆమెకు నియోజకవర్గంలో ఆదరణ తగ్గిందన్నారు.నియోజకవర్గంలో ప్రజల మధ్యకు ముఖ్యంగా గడప,గడపకు వెళ్లలేని పరిస్థితి అన్నారు.ఆమెకు టిక్కెట్లు వచ్చే ఎన్నికల్లో ఇవ్వడం సాధ్యపడే పరిస్థితి కాదని పార్టీ అంతర్గత సమావేశాల్లో సీఎం జగన్ స్పష్టంచేసారన్నారు.పద్ధతి మార్చుకుని ప్రజల వద్దకు వెళ్లాలని చెప్పారన్నారు.ఆమెకు సీఎం జగన్ ఇచ్చిన గౌరవం, ప్రాధాన్యతను మరిచిపోయి ఇప్పుడు మాట్లాడుతున్నారన్నారు.ఉండవల్లి శ్రీదేవి శాసనమండలి ఎన్నికల్లో నమ్మక ద్రోహం చేసింది కాక, అవమానించారంటూ అసత్యాలు మాట్లాడుతున్నారన్నారు.ఆమె పట్ల నియోజకవర్గంలో ప్రజల్లో ఎలాంటి అబిప్రాయం ఉందో సీఎం జగన్ నేరుగా ఆమెకే తెలిపారన్నారు.చంద్రబాబు గురించి పదే,పదే మాట్లాడాలన్న చికాకు అన్పిస్తుందన్నారు.అతని చరిత్ర అంతా కొనుగోలు రాజకీయమేనని నాని ఆరోపించారు. చంద్రబాబు అంటేనే నయవంచన,నమ్మకద్రోహం, వెన్నుపోటు అని అభియోగించారు.

# ఇంటర్ పరీక్షాకేంద్రంలో చీఫ్ సూపరిండెంట్‌తో సహా 8 మంది ఇన్విజిలేటర్లు మార్పు

**రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షాకేంద్రంలో చీఫ్ సూపరిండెంట్‌తో బాటు 8 మంది ఇన్వజిలేటర్లు మార్పు జరిగిందని నూతన చీఫ్ సూపరిండెంట్ ఈపూరి ఈశ్వరప్రసాద్ సోమవారం తెలిపారు. స్థానిక కళాశాలలకు చెందిన లెక్చరర్లు ఇన్వజిలేటర్లుగా ఉండకూడదని ఉన్నతస్థాయి అధికారులు ఆదేశాల ప్రకారం ఈమార్పు జరిగిందని ఆయన అన్నారు. సోమవారం జరిగిన పరీక్షలకు 15 మంది విద్యార్ధులు గైర్హాజర్ అయ్యారని చీఫ్ సూపరిండెంట్ తెలిపారు.

**FORM NO.14**
{See Regulation 33(2)}

**OFFICE OF THE RECOVERY OFFICER**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

**RC/141/2019** **06-03-2023**

**Canara Bank, Chataparru Branch, West Godavari District**
**Versus**
**Sri B Ramesh Kumar**

To
**(CD-1) Sri B Ramesh Kumar, S/o B. Koteswar Rao,** H.No.24C-10-11-5/8, Tilak Nagar, R.R Peta, Eluru, West Godavari District-534002.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam. in OA/565/2016 an amount of **Rs.34,59,570/- (Rupees Thirty Four Lakhs Fifty Nine Thousand Five Hundred Seventy Only)** along with pendentellite and future interest @ 10.90% p.a. with monthly rests from 01/06/2016 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **26/04/2023** at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
**Given under my hand and the seal of the Tribunal, on this date: 06/03/2023**
**(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer**

**FORM NO.14**
{See Regulation 33(2)}

**OFFICE OF THE RECOVERY OFFICER-II**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

**RC/198/2020** **01-03-2023**

**Canara Bank, Eluru Main Branch, Eluru, West Godavari District**
**Versus**
**Smt. Md. Sahera**

To
**(CD-1) Smt. Md. Sahera, W/o Md. Shanawaj,** D.No.16-137, Chintalapudi, West Godavari District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in OA/550/2018 an amount of **Rs.18,49,875.28ps. (Rupees Eighteen Lakhs Forty Nine Thousand Eight Hundred Seventy Five And Paise Twenty Eight Only)** along with pendentellite and future interest @ 14.45% p.a. with monthly rests from 06/04/2018 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **12/04/2023** at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
**Given under my hand and the seal of the Tribunal, on this date: 01/03/2023**
**(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer**

# డ్రగ్స్ కట్టడికి పక్కా చర్యలు

### అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ ఆదేశం

**చిత్తూరు, మార్చి 27 ప్రభాతవార్త:** డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై పక్కా చర్యలు తీసుకోవాలని అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ సోమవారం చిత్తూరు, తిరుపతి, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిఐజి రవిప్రకాష్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా కేసుల్లో తయారీ, సరఫరా, విక్రయం, కొనుగోలు వరకు సంబంధం వున్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కేసుల్లో పలు రకాల నిందితులు వుంటారని, ఈ వ్యవహారంలో కీలక నిందితులు ఎక్కడో వుంటారన్నారు. గంజాయి ఎక్కడో పండించి అమ్మేవారు, ఎక్కడో వుండి సరుకు రిసీవ్ చేసుకొనే వారు, ట్రాన్స్‌పోర్టు చేసిన వారితో పాటు లోకల్ పెడ్లర్స్‌ను నిందితులుగా చేర్చాలన్నారు. అలాగే కమర్షియల్ క్వాంటిటీ



కేసుల్లో 20 కేజీల కంటే ఎక్కువ మోతాదులో గంజాయి వుంటే లోకల్‌గా విక్రయించే వారిని గుర్తించి ఇందుకు సంబం ధించిన కీలక నిందితులు ఎవరనే విషయంను కనిపెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. మూడు అంతకంటే ఎక్కువ ఎన్‌డిపిఎస్ కేసుల్లో నిందితులున్న వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాలన్నారు. అలాగే చెక్‌పోస్టులు, ప్రత్యేక దాడులు నిర్వహించి మాదకద్రవ్యాలు కట్టడికి చర్యలు తీసుకో వాలన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో చిత్తూరుజిల్లా ఎస్పీ రిశాం త్‌రెడ్డి, శ్రీసత్యసాయి,అనంతపురం జిల్లాల ఎస్పీలు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లుతెరవాలి

### కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

**విజయవాడ, మార్చి 27, ప్రభాతవార్త :** బిజెపి ప్రభుత్వం రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రాస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో లెనిన్ సెంటర్‌లో సోమవారం కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఇప్పటికైన ప్రభుత్వం కళ్లు తెరవాలని ఆయన హితవు పలికారు.




సస్పెండ్ చేసిన రోజునే రాహుల్ గాంధీని క్వార్టర్స్ కూడా ఖాళీ చేయమని చెప్పడం దుర్మార్గపు చర్య అని రుద్రరాజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, లీగల్ సెల్ ఛైర్మన్ వి. గురునాథం, పి.వై కిరణ్, గొల్లకృష్ణ, లామ్ తాంతియా కుమారి మేడా సురేష్, మీసాల రాజేశ్వరరావు తదితరులు పాల్గొని కాగడాల ప్రదర్శనను విజయవంతం చేశారు.

వార్త


పోరాటం ద్వారానే ప్రగతి లభిస్తుంది. ప్రపంచంలోని తుఫానులు, ఒత్తిళ్ల ద్వారానే సత్ఫలం ఏర్పడుతుంది.

-విల్‌డ్యూరాంట్

# రాబడికోసం భద్రతకు నీళ్లు!

దేశంలో రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చేది గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. 'ఏ నిమిషానికి ఏమి జరుగునోనన్నట్లు' ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలు పోతాయేమోననే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.దేశంలో యేటా సగటున ఐదులక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు అంచనా. దేశవ్యాప్తంగా 2021లో మొత్తం నాలుగు లక్షల పన్నెండువేలకుపైగా రహదారి ప్రమాదాలు చోటుచేసుకోగా వీటిలో లక్షయాభైనాలుగువేల మంది మరణించారు. మరో మూడులక్షల ఎనభైనాలుగు వేల మందికిపైగా గాయపడినట్లు జాతీయ నేరగణాంక సంస్థ (ఎన్‌సీఆర్బీ)స్పష్టం చేసింది. మృతుల్లో దాదాపు డెబ్బైవేల మందికిపైగా ద్విచక్ర వాహనదారులేనని వివరించింది. కారు ప్రమాదాల్లో ఇరవైమూడువేల ఐదువందల మందికిపైగా మరణించగా, లారీ,భారీ వాహనాల ప్రమాదాల్లో పధ్నాలుగువేల ఆరువందల మంది మృత్యువాత పడినట్లు ఎన్‌సీఆర్బీ నివేదిక వెల్లడించింది. ఆ యేడాది ద్విచక్రవాహనాల ప్రమాదాల్లో అత్యధికంగా తమిళనాడులో ఎనిమిదివేల రెండువందల యాభైమందికిపైగా మరణించారు. దేశంలో జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ, శరవేగంగా సాగుతున్నది. కొన్ని ప్రాంతాల్లో ఆరు,ఎనిమిది వరుస రహదారులు కూడా నిర్మిస్తున్నారు. మరొకపక్క అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో మెరుపు వేగంతో ప్రయాణించే సామర్థ్యం ఉన్న వాహనాలు అందుబాటులోకి వస్తున్నాయి. దీంతో వాహనాలపై వేగం నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు గురవుతున్నారనే ఆ నివేదిక వెల్లడించింది. రహదారిప్రయాణం అత్యంత ప్రమాదకరంగా పరిణమించిన దేశాల జాబితాలో ప్రస్తుతం ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలిచింది. రెండు,మూడు స్థానాల్లో నిలిచి చైనా, బ్రెజిల్ దేశాల్లో రోడ్డుప్రమాదాల మృతులను కలిపి లెక్కించినా వాటి సంఖ్య లక్షలోపేఉంది. గత పదేళ్లలో దాదాపు పదిహేను లక్షల మందికిపైగా కేవలం ప్రమాదాల్లోనే మృతిచెందారు.ఇక క్షతగాత్రుల సంఖ్యకు అంతేలేదు. యేటా నాలుగైదు లక్షలమంది ఈ ప్రమాదాల్లో క్షతగాత్రులవుతున్నారు. గాయపడిన వారు కొందరు శాశ్వతంగా అంగవికలురై మంచానికే పరిమితమై కుటుంబానికి భారమవుతున్నారు. అభివృద్ధికి సోపానాలైన రోడ్లే మృత్యువుమార్గాలై మానవాళిని కబళిస్తుంటే ప్రమాదాలను నివారించలేమా? ఇందుకు ఎవరు బాధ్యులు? లోపం ఎక్కడున్నది? అనే ప్రశ్నలకుజవాబులు అందరికితెలిసినా ఆకోణంలో చర్యలు తీసుకోలేకపోతున్నారు. ప్రమాదాల నివారణకు అడపాదడప ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. అధ్యయనాలు జరిగాయి. నివేదికలు తెప్పించుకున్నారు. కారణాలు ఏమిటో, కారకులు ఎవరో కూడా నిపుణులు అధ్యయనం చేసి రిపోర్టులు ఇచ్చారు. కానీ ఆ నివేదికలు అటకెక్కించారనే చెప్పొచ్చు. ఎవరైన ముఖ్యులు చనిపోయినప్పుడు పెద్దసంఖ్యలో పేద ప్రజలు, కూలీనాలి జనాలు రహదారి ప్రమాదాల్లో మరణించినప్పుడు వీటి గురించి చర్చించడం, చర్యలు తీసుకుంటున్నట్లు పునరావృతం కాకుండా చేస్తామని హామీలు ఇవ్వడం ఆనవాయితీగా మారిపోయింది.ఇది ఇప్పటినుంచి కాదు మూడు, నాలుగు దశాబ్దాలుగా జరుగుతూనే ఉంది. సమీక్షల మీద సమీక్షలు చేస్తున్నారు. ఆదేశాలు ఇస్తున్నారు.అవేమీ అమలుకు నోచుకోవడం లేదనే చెప్పొచ్చు. ప్రమాదాలనివారణ విషయంలో చిత్తశుద్ధి ఉన్నట్లు కన్పించడం లేదు. ఎవరు ఎలాపోయినా, ఎంత మంది ప్రాణాలు అర్థాంతరంగా గాలిలో కలిసిపోయినా, ఎన్నిలక్షల కుటుంబాలు వీధిన పడినా ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. ఎన్నిసార్లు నిబంధనలను ఉల్లంఘించినా, కాలంచెల్లిన వాహనాలతోకాసులు దండుకుంటున్నా తమకు డబ్బుకడితే చాలునని అధికారులు వ్యవహరిస్తుంటే మహా అయితే జరిమానా చెల్లిస్తే చాలు అనే ధీమాతో వాహనచోదకులు బరితెగిస్తున్నారు. ఖజానాకు డబ్బువస్తే చాలునన్నట్లు పాలకులు వ్యవహరిస్తున్నారు. ప్రమాదాల నివారణకు నిర్దిష్ట శాశ్వత చర్యలు చేపట్టని పాలకులు నిబంధనలను అతిక్రమించి, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారి నుండి జరిమానా వసూలు చేయాలనే అధికారులకు లక్ష్యాలను నిర్దేశిస్తున్నది.ప్రమాదాలు జరగకుండా చూడడంకంటే నిబంధనలను అతిక్రమించిన వారిపై కేసులు పెట్టి జరిమానాలు విధించడం తద్వారా ప్రభుత్వ ఖజానాకు రాబడి ఇబ్బడిముబ్బడిగా పెంచడమే ఉద్దేశ్యంగా ప్రభుత్వాలు ఆదేశాలు ఇస్తున్నాయి. నెలనెలా ఎన్ని కేసులు పెట్టాలో, ఎంత వసూలు చేయాలో లక్ష్యాలు నిర్ణయిస్తున్నది. గత నాలుగైదు యేళ్లుగా చలాన్ల రూపంలో వసూలు చేస్తున్న డబ్బు ఎన్ని రెట్లు పెరిగిందో మరెన్ని కోట్ల రూపాయలకు చేరుకున్నదో రికార్డులు చూస్తే విస్తుపోవాల్సి వస్తున్నది. ఇదే సమయంలో సందట్లో సడేమియా అన్నట్లు కొందరు అధికారులు ఈ పేరుతో సొంత ఖజానాను నింపుకుంటున్నారు.దీంతో ప్రమాదాల నివారణ అందుకుకారణమయ్యే వాహనాల కట్టడి అనే లక్ష్యం నీరుగారిపోతుంది.మద్యం, మాదకద్రవ్యాలు కూడా మరొక ప్రధానకారణంగా చెప్పొచ్చు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు కళ్లుతెరవాలి. మద్యం సేవించో, లేక అలక్ష్యం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావనపోగొట్టాలి.అమెరికాతోపాటు కొన్ని దేశాల్లో లాగా మొదటితప్పుకు హెచ్చరిక, రెండోతప్పుకు మూడు నెలల లైసెన్సు సస్పెన్షన్ ఆ తర్వాత కూడా అలాగే చేస్తే ఆ వ్యక్తి జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం వంటి నిబంధనలను అమలు చేయాలి.అందుకు అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి.

ఒక జెండా ఉంటే చాలు, జనాన్ని ఎక్కడకు కావాలంటే అక్కడకు తీసుకుపోవచ్చు.



థియోడర్ హెర్జల్

ప్రభుత్వ పదవిని చేపట్టిన ప్రతి వ్యక్తి తనను తాను ప్రజల ఆస్తిగా భావించుకోవాలి.



థామస్ జఫర్సన్

## ప్రజావాక్కు



### ఇసుక అక్రమాలు!

రాష్ట్రంలో ఇసుకసరఫరాపై అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలకుల ఆర్భాటప్రచారం శృతిమించిపోయింది. అంతా పారదర్శకం, అవకతవకల్లేవు. అందరికీ అందుబాటులో ఇసుక అంటూ వారం వారం చిట్‌ఫండ్ కంపెనీ లెక్కన ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే గత తొమ్మిది నెలలుగా ఇసుక డబ్బు ప్రభుత్వ ఖజానాకు చేరని వైనం పత్రికల్లో వచ్చింది. దీనిపై పాలకుల్లో ఉలుకూ లపలుకూలేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నదీగర్భాల నుంచి అర్ధరాత్రి అక్రమతవ్వకాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి.పాలకపార్టీలోనే ఈ అక్రమదందాల్లో కొట్లాటలు నిత్యంపత్రికల్లో చూస్తున్నాం. ఇసుక అక్రమ లావాదేవీల్లో చిక్కుకొని ఆత్మహత్యలకుసైతం పాల్పడుతున్నవార్తలు వెలుగు చూస్తున్నాయి.గత ప్రభుత్వంపైఅసత్యఆరోపణలు చేసిబడాయి కబుర్లు చెప్పిన పెద్దలు ప్రస్తుత దుస్థితిపై పెదవి విప్పాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

రాష్ట్ర హైకోర్టులోనే కాకుండా లోకాయుక్త వద్దకు వేల కొలది ఫిర్యాదులు పరిష్కారం కోసం వస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించి ప్రజల సౌలభ్యంకోసం రాష్ట్ర లోకాయుక్త కర్నూల్‌తోపాటువిజయవాడ, విశాఖపట్నం నగరాల్లో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.అయితే 15నెలలు గడిచినా ప్రభుత్వం జోనల్ కార్యాలయాల ఏర్పాటు చేయలేదు. ఆ దిశగా ప్రయత్నాలు కూడా లేవు. పాలనా వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి సాధ్యమని చెబుతున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు. అలాగే లోకాయుక్త కార్యాలయంలో దాదాపు 70 పోస్టులు భర్తీ చేయాల్సి ఉన్నా గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, మురళినగర్, విశాఖపట్నం

### రాజధాని భూములు

రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పుని ఉల్లంఘిస్తూ అమరావతి ప్రాంతంలో భూముల ఇళ్లస్థలాలకు అమ్మకానికి పెట్టడం వివాదాస్పదం అవుతోంది. ప్రభుత్వం ఈ మేరకు ఇచ్చిన జి.ఓ. లు చెల్లుబాటు కావు.ఈ ప్రభుత్వం ఉండేది ఒక సంవత్సర కాలం మాత్రమే. కొత్త ప్రభుత్వం కోర్టు తీర్పుని గౌరవిస్తూ మాస్టర్ ప్లాన్‌ను అమలుపరిచే చర్యలు చేపడితే స్థలాలు కొన్నవారు చిక్కుల్లో పడే ప్రమాదం ఉంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు న్యాయపరమైన వివాదాలతో కోర్టుల సమీక్షకు వెళ్లడం చూస్తున్నాం.ప్రజలు ఇలాంటి వాటిలో అప్రమత్తంగా ఉండాలి

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రైతులను ఆదుకోవాలి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గత రెండురోజులుగా కురుస్తున్న భారీవర్షాలు, వడగళ్ల వానవల్ల అన్నిగ్రామాలలో వడగళ్లవానతో కోట్లాది రూపాయల నష్టం జరిగింది. కోతకి వచ్చిన మామిడి, మిర్చి,పత్తి, అరటిపండ్లతోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అకాల వర్షాలవల్లఅపారనష్టాన్నికలిగించింది.మిరప,వరి, మొక్కజొన్న, మామిడి, టమాటో,వరి, కూరగాయలు వంటి పంటలతోపాటు కొన్ని చోట్ల ఇండ్లు దెబ్బతిన్నాయి. పిడుగుపాటుకు సుమారు 13 దుక్కిటెద్దులు మరణించాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో అధిక నష్టం జరిగింది. నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అధికారులు పంట నష్టాల అంచనా వేయాలి. వ్యవసాయ,రెవెన్యూ వంటి శాఖల అధికారులు సర్వే నిర్వహించి,పంటనష్టాలు అంచనాలు తేలిన తర్వాత పరిహారం అందించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యేల కోటానుంచి రాష్ట్ర శాసనమండలికి సభ్యులను ఎన్నుకోవడానికి ఈ నెల 23వ తేదీన జరిగిన ఎన్నికల్లో నాలుగు అధికార పార్టీ సభ్యులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేశారని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అన్ని ఆధారాలతో రుజువైన తర్వాతే చర్య తీసుకున్నామని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు.అయితేరాజ్యాంగ,చట్ట నిబంధనల మేరకు ఓటింగ్ రహస్యంగాజరగాలి.ఎవరుఎవరికి ఓటు వేశారు అనేది బహిర్గతం కాకూడదు. అందుకు విరుద్ధంగా అధికార పార్టీ కోడింగ్ అమలు చేసి నిబంధనలకు వ్యతిరేకంగా అధికార దుర్వినియోగానికి పాల్పడింది. ఇందుకు బాధ్యులైన వారిపై ఎన్నికల సంఘం చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఫీజుల జులుం

కార్పొరేట్ పాఠశాలలు ఇప్పుడు కొత్తగా నెలవారి ఫీజులపై కూడా ఫైన్‌లువిధిస్తుండడం దారుణం.నెలవారీ ఫీజుల చెల్లింపులు కొంత ఆలస్యమైతే ఫైన్ వసూలు చేస్తున్నాయి. ముఖ్యంగా వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఫైన్‌తోపాటు పూర్తి ఫీజు చెల్లించకుంటే విద్యార్థిని పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వబోమని హెచ్చరిస్తున్నాయి.కొన్ని ప్రైవేట్‌విద్యాసంస్థల అక్రమాలపై జిల్లా విద్యాశాఖాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు.ఫీజులపై పెనాల్టీలు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాహుల్ అనర్హతలో రాజకీయ కోణం!

*నేర నిర్ధారణనుకాక, శిక్ష అమ లును మాత్రం నెల రోజులు వాయిదావేసి అప్పీలుకు వీలు కల్పించారు.ఆ వెనువెంటనే ఆగమేఘాలమీద పరిణామాలు సంభవించి, మరునాడే రాహుల్‌ను పార్లమెంటు సభ్యత్వం నుంచి అనర్హుడిగా లోక్‌సభసచివాలయం ప్రకటించింది. మొత్తం విషయంలో న్యాయ పరమైన వివాదాంశాలు అనేకం ఉన్నాయి.కానీ అంతా సజావుగానే జరిగిందనుకున్నప్పటికీ,రాహుల్‌ను ఎంపిగా తప్పించడానికి వ్యవస్థ లో ఎంతో ఆతృత, శ్రద్ధ, పట్టింపు,వేగం కనిపించాయి. రాజకీయ దృష్టితోనే ఇంత హడావిడి అనర్హత జరిగిందన్న అభిప్రాయం కలు గుతోందంటే అందులో అసహజం ఏమీలేదు. దీనికి బిజెపికిఉండే కారణం దానికి ఉందని వ్యాఖ్యానాలు వస్తున్నాయి.*



మన్నారం నాగరాజు

రాజకీయాల్లో హత్యలుండవు, ఆత్మహత్యలే ఉంటాయ్! అనే బలమైన నానుడి ఒకటి ఉంది. ప్రస్తుతం రాహుల్ గాంధీ ఉదంతంలో బిజెపి చర్యలు కూడా అందుకు నిదర్శనమని చెప్పవచ్చు. ఇలా సూరత్ కోర్టు తీర్పు రాగానే అలా ఆగమేఘాల మీద రాహుల్‌ను చట్టసభ సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించడంలో మోడీ ప్రభుత్వానికి ఉన్న ఆతృత అందరికి తెలిసిందే. గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో చేసిన ఒక వ్యాఖ్యలో కొందరు మోడీల మీద విమర్శ ఉన్నదా, అందరు మోడీల మీద నింద ఉన్నదా, నిజానికి మోడీలకు అంటూ ఒక గుంపు, కులం, కోవ ఉన్నాయా? ఈ ప్రశ్నల మీద రాజకీయ విశ్లేషకులు ఇంకా చర్చిస్తూనే ఉన్నారు.నేర నిర్ధారణనుకాక, శిక్ష అమలును మాత్రం నెల రోజులు వాయిదావేసి అప్పీలుకు వీలు కల్పించారు.ఆ వెనువెంటనే ఆగమేఘాలమీద పరిణామాలు సంభవించి, మరునాడే రాహుల్‌ను పార్లమెంటు సభ్యత్వం నుంచి అనర్హుడిగా లోక్‌సభసచివాలయం ప్రకటించింది. మొత్తం విషయంలో న్యాయ పరమైన వివాదాంశాలు అనేకం ఉన్నాయి.కానీ అంతా సజావుగానే జరిగిందనుకున్నప్పటికీ,రాహుల్‌ను ఎంపిగా తప్పించడానికి వ్యవస్థలో ఎంతో ఆతృత, శ్రద్ధ, పట్టింపు,వేగం కనిపించాయి. రాజకీయ దృష్టితోనే ఇంత హడావిడి అనర్హత జరిగిందన్న అభిప్రాయం కలుగుతోందంటే అందులో అసహజం ఏమీలేదు. దీనికి బిజెపికిఉండే కారణం దానికి ఉందని వ్యాఖ్యానాలు వస్తున్నాయి. ఆయన్ను పార్లమెంట్ నుంచి బయటికి పంపిస్తే ఇక లోక్‌సభలో గౌతమ్ అదానీ గురించి గట్టిగా నిలదీసే ఒక పెద్ద నాయకుడు ఉండడు. వేరే పార్టీ నాయకులు ఎవరూ అంత సాహసం చేయరు. చేసినా ఇటువంటి గతి పట్టిస్తామని మోడీసర్కారు ఈ వ్యవహారాన్ని తెరపైకి తీసుకొచ్చిందో తెలియదు. ఈ పరిణామం మాత్రం రాజకీయంగా బిజెపికి లబ్ధి చేకూరుస్తుందని ఎవరూ చెప్పలేరు. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ ప్రధానిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలున్నాయి. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 499,500ల కింద రాహుల్‌పై కేసు నమోదైంది. ఈ సెక్షన్ల ప్రకారం సూరత్ దిగువ కోర్టులో నేరం రుజువైనట్టు తీర్పువచ్చింది.ఆ వ్యాఖ్యలు చేసినందుకు గాను ఆయనకు రెండేళ్ల జైలు శిక్షపడింది.రాహుల్‌ను దోషిగా గుర్తించి, తీర్పు ప్రకటించిన తర్వాత కోర్టు ఆయనకు బెయిలు ఇచ్చింది.పై కోర్టులో అప్పీలు చేసుకోనేందుకు 30 రోజుల గడువు ఇచ్చింది. రాహుల్‌పై ఫిర్యాదు దాఖలు చేసింది. బిజెపి ఎమ్మెల్యే పూర్ణేశ్ మోడీ అని అందరికి తెలిసిందే. నాలుగేళ్ల క్రితం నాటి ఒక క్రిమినల్ పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ కోర్టు తీర్పునివ్వడంతో, దాన్ని కారణంగా చూపిస్తూ ఎంపిగా ఆయనపై అనర్హత వేటు వేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 102(1), ప్రజాప్రాతినిధ్యం చట్టం 1951ప్రకారం రాహుల్ గాంధీని అనర్హుడిగా ప్రకటిస్తున్నట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ నోటీసులు జారీ చేయడంతో వివాదం షురూ అయింది. కేరళలోని వాయనాడ్ నుంచి ఎంపిగా గెలుపొందిన రాహుల్‌తాజా పరిణామాల నేపథ్యంలో లోక్‌సభలో తన ప్రాతినిధ్యాన్ని కోల్పోవలసి ఉంటుంది. ప్రతిపక్ష పార్టీనేతలు, ఎంపిలు ఈ విషయంలో ఐక్యంగా పోరాడితేనే రేపు బిజెపియేతర పక్షాలు రాజకీయంగా బతికి బట్టకడతాయని చెప్పకతప్పదు. రాహుల్‌గాంధీ వంటి నేతనే సాంప్రదాయాలకు భిన్నంగా అనర్హుడిని బిజెపి ప్రభుత్వం చేసిందంటే ప్రాంతీయ పార్టీలు చిన్నాచితక పార్టీల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. సుమారు నాలుగు నెలల పాటు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్‌జోడో యాత్ర చేపట్టారు. ఈ యాత్రకు దేశంలోనేకాదు అంతర్జాతీయంగా మంచి పేరులభించింది.ఈ పాద యాత్రపైముఖ్యంగావిదేశీ మీడియా కూడా ఆసక్తి కనబరిచింది. జర్మనీకి చెందినప్రభుత్వ మీడియా ఛానల్ డిడబ్ల్యూ గత డిసెంబర్ రెండోవారంలో ఒక అద్భుత కథనం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ ఈ యాత్ర ద్వారా



రాహుల్ గాంధీ

ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, మతపరమైన సమస్యలను లేవనెత్తుతూ కోల్పోయిన రాజకీయ ప్రాబల్యాన్ని తిరిగి పొందాలని కోరుకుంటోంది. రాహుల్ గాంధీని మాస్‌లీడర్‌గా నిలబెట్టాలని కూడా అనుకుంటోంది. తన 100సంవత్సరాల సుదీర్ఘచరిత్రలో చాలావరకు భారత రాజకీయాలకు మార్గనిర్దేశం చేసిన రాజకీయపార్టీ ఇప్పుడు 2024 సాధారణ ఎన్నికలకు ముందు ఏదోఒక విధంగా పునరుజ్జీవం పొందడానికి ప్రయత్నిస్తోంది. ఒకప్పుడు భారత రాజకీయాలను శాసించిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం భారతదేశంలోని మొత్తం31రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో కేవలం మూడింటిలో మాత్రమే ప్రభుత్వాన్ని నడుపుతోంది. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ హిమాచల్‌ప్రదేశ్‌లలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఉంది.అదే సమయంలో తమిళనాడు,బీహార్,జార్ఖండ్‌లలో ప్రాంతీయ భాగస్వామ్య పార్టీలతో అధికారం పంచుకుంటోంది. గతంలో కూడా కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషించింది. అయితే ప్రతిపక్ష నేత కావడానికి కూడా కాంగ్రెస్‌కు ఎంపిలు లేకపోవడం, ఇదే తొలిసారి అని రాసింది. దాంతోపాటు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు జోయాహాసన్ ఇటీవల ప్రచురించిన తన పుస్తకం 'ఐడియాలజీ అండ్ ఆర్గనైజేషన్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్'లో కాంగ్రెస్ పతనాన్ని గత దశాబ్దంలో భారత రాజకీయాల్లో వచ్చిన విస్తృత మార్పులతో ముడిపెట్టారు.డిడబ్ల్యూతో హాసన్ మాట్లాడుతూ భారతదేశం గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచనకు హిందూ జాతీయవాదం ఒక ముఖ్యమైన సవాలుగా మారింది. గ్రౌండ్ రియాలిటీ గాని, వ్యూహాత్మకంగా చూసినా మతతత్వంతో కూడిన రాజకీయాల కలయిక కాంగ్రెస్ పార్టీకి ప్రయోజనాలు ఇవ్వదు. అటువంటి పరిస్థితుల్లో రాజకీయ ప్రత్యామ్నాయాన్ని సృష్టించాలి అని అభిప్రాయపడ్డారు.ఇండియాలో ఈ ఏడాది చాలా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.వాటిలో రాజస్థాన్,మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్ వంటి ముఖ్యమైన రాష్ట్రాలు కూడా ఉన్నాయి. గతంలో ఈ మూడు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ బిజెపి రాజకీయ వ్యూహం, కాంగ్రెస్ అంతర్గత విభేదాల కారణంగా కాంగ్రెస్ రెండు రాష్ట్రాల్లో మాత్రమే తన ప్రభుత్వాన్ని కాపాడుకోగలిగింది.ఈ ఎన్నికలు ముగిసిన కొన్ని నెలల అనంతరం 2024లో భారత్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఏదో విధంగాతమ పార్టీ పట్ల సామాన్య ఓటర్లలో ఉత్సాహం నింపాలని ప్రయత్నిస్తున్నారు. భారతదేశ 75 ఏళ్ల సుదీర్ఘ ప్రజాస్వామ్య రాజకీయ ప్రయాణంలో మూడింట రెండొంతులవరకు కాంగ్రెస్ పార్టీ దేశానికి నాయకత్వం వహించింది. దాదాపు 40 యేళ్ల పాటు భారతదేశాన్ని పాలించిన గాంధీ, నెహ్రూ కుటుంబం ఈ దేశానికి ముగ్గురు ప్రధానులను అందించింది. అయితే రాహుల్ నాయకత్వంలో అదేపార్టీ అసెంబ్లీ ఎన్నికల నుంచి సార్వత్రిక ఎన్నికల వరకు నిరంతర ఓటమిని చవి చూస్తోంది. ప్రస్తుతం భారత పార్లమెంటులో కాంగ్రెస్‌పార్టీ ఎంపిల సంఖ్య 53 మాత్రమే. అయితే బిజెపి ఎంపిల సంఖ్య 303గా ఉంది. వివిధ వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో గాంధీ కుటుంబం విఫలమైన తీరు స్థానికస్థాయిలో స్తబ్దతతోపాటు పెద్ద నాయకులు పార్టీని వీడేందుకు కారణమైందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అని కథనంలోరాశారు.ఇలాంటి పరిస్థితుల్లో తక్షణం అనర్హత వేటుపడకుండా తనను కాపాడగలిగే ఒక ఆర్డినెన్స్‌ను గతంలో రాహుల్‌గాంధీ వ్యతిరేకించిన విషయం తెలిసిందే.ఈరోజు లోక్‌సభ సభ్యత్వం విషయంలో తాను ఎదుర్కొంటున్న సంక్షోభం నుంచి రక్షించగలిగే ఒక ఆర్డినెన్స్‌ను పదేళ్లకిందట రాహుల్ గాంధీ వ్యతిరేకించారు. అసంబద్ధమైనదిగా రాహుల్ గాంధీ 2013 సెప్టెంబర్‌లో అభివర్ణించారు.ఈ ఆర్డినెన్స్‌లోనికొన్ని షరతుల ప్రకారం కోర్టులో దోషులుగా తేలిన తర్వాత కూడా ఎంపిలు, ఎమ్మెల్యేలపై తక్షణమే అనర్హత వేటు వేయరాదని ఆర్డినెన్స్‌లో పేర్కొన్నారు.ఆ సమయంలో కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడిగా రాహుల్‌గాంధీఉన్నారు. కళంకిత ఎంపిలు, ఎమ్మెల్యేలపై యూపిఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను అసంబద్ధమైనదిగా అభివర్ణించిన రాహుల్‌గాంధీ దాన్ని చింపి పారేయాలని అన్నారు.ఆర్డినెన్స్‌గురించి రాహుల్ మాట్లాడుతూ ఈ దేశంలోని ప్రజలు నిజంగా అవినీతిపై పోరాడాలనుకుంటే ఇలాంటి చిన్నచిన్న రాజీలను చేయకూడదు. ఇప్పుడు ఒక చిన్న రాజీకి తలొంచితే ముందుముందు అన్నిరకాల ఒత్తిడిలకు తలొగ్గాల్సి ఉంటుంది. ఆ తర్వాత యూపిఏ ప్రభుత్వం ఆ ఆర్డినెన్స్‌ను ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ఈ ఆర్డినెన్స్‌కు ఆమోదం దక్కి ఉంటే ప్రస్తుత పరిస్థితుల్లో సూరత్‌కోర్టు తీర్పుకారణంగా రాహుల్ గాంధీ ఈ అనర్హత వేటు నుంచి బయటపడి ఉండేవారు. ●

# ఆర్థిక అసమానతలు తొలగేదెలా?

ఐ.ప్రసాదరావు

భారతదేశం అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుంది. దేశజాతీయ స్థూల ఉత్పత్తి రోజురోజుకు పెరుగుతూ,జిఎస్టీ రాబడి నెలకు దాదాపు లక్షాయాభైవేల కోట్ల రూపాయలకు చేరుతూ ఇన్‌కంటాక్స్ రిటర్న్స్ పెరుగుతూ సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్న తరుణంలో మరోవైపు సెన్సెక్స్, నిఫ్టీ సూచి పెరుగుతున్నాయి. అయినా దేశంలో పేదరికం, ఆకలికేకలు, నిరుద్యోగం, అనారోగ్యం వెంటాడుతూ ఉన్నాయి. కనీస సౌకర్యాలు లేకపోవడం గమనార్హం. నేటికీ ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం నిర్వహించే మానవ అభివృద్ధి సూచికలో 2021-22లో 132 స్థానంలో భారత్ నిలుచుట గమనార్హం. దీనికి కారణాలు నేటి ప్రభుత్వాలు విశ్లేషణ చేయాలి. అధికార పక్షం క్రాస్ ఓటింగ్ ద్వారా తన బలాన్ని పోగొట్టుకున్న వానివలే,అంకెలు చూసుకొని అభివృద్ధి చెందినామని ప్రభుత్వాలు భావిస్తే బోర్లా పడ్డట్టే. కావున ఇకనైనా ప్రజల వాస్తవ జీవితాల్లో మార్పులు వచ్చే విధంగా ప్రభుత్వాలు కంకణం కట్టుకోవాలి. మానవ అభివృద్ధి సూచికలో ఫిన్లాండ్, స్వీడన్, నార్వే వంటి నార్డిక్ దేశాలు ముందంజలో ఎలా ఉంటున్నాయో ఏయే రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయో గ్రహించాలి. ఒకదేశం అభివృద్ధి విద్య,వైద్య రంగాలపై ఆధారపడి ఉంటుందనే విషయం మరువరాదు.గత రెండు సంవత్సరాలుగా వివిధ దేశాల్లో భారత్ ప్రపంచంలో చాలా వెనుకబడి ఉన్నట్లు అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నాయి. పేదరికంలో 66వ స్థానం,ఆకలి సూచి 107, మహిళాభద్రతలో 133, నిరుద్యోగ రేటు 23.01 శాతం, అవినీతిలో 85వ స్థానం, సంతోషంలో 139, లింగ వివక్షతలో 140వస్థానంలో ఉండుట గమనార్హం. మానవుడు సగౌరవంగా జీవించడానికి మూడుపుటలా తిండి,కనీస అవసరాలతో జీవించాలి అని అనేక అంతర్జాతీయ చట్టాలు, ఆ మాటకు వస్తే భారత రాజ్యాంగం సమానంగా జీవించేందుకు హక్కు ఇచ్చింది. అయినప్పటికీ ఈ డెబ్బైఐదు సంవత్సరాలపాటు దేశాన్ని పాలించిన ప్రభుత్వాలు, పార్టీలు, నాయకులు, ప్రజలకు కావలసిన కూడు,గూడు గుడ్డ నేటికీ అందించలేకపోవడం దురదృష్టకరం.ఎన్నికలవేళ అనేక వాగ్దానాలు ఇస్తూప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ ఓట్లు దండుకునే పథకాలే అమలు చేస్తూ గద్దెనెక్కుతూ పాలన అందిస్తున్నారు. ఇంకా ఓట్లు అధిక సంఖ్యలో రాబట్టుకునే క్రమంలో ప్రజల మధ్య కుల, మత, జాతి, లింగ, ప్రాంతీయ భాషాచిచ్చులు పెడుతూ లాభం పొందుట పరిపాటిగా మారుతుంది. అంతేగాని దేశ ప్రజలు అందరూ సమానంగా జీవించేందుకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నారు. కనీసం అందరికీ మంచినీటి సౌకర్యం అందించలేకపోవడం బాధాకరం. అందరికీ సమానమైన నాణ్యమైన విద్య,వైద్యం అందించేందుకు కృషి చేయడం లేదు. విద్యావైద్య రంగాలను ప్రైవేటీకరణ చేయడానికి రకరకాల మార్గాలు ప్రవేశపెట్టారు. బడ్జెట్లో నిధుల కేటాయింపులు అరకొరగా ఉండుట గమనార్హం. దీనికిఅంతటికి కారణం దేశంలోని సంపద కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమైఉంది.77శాతం సంపద కేవలం పదిశాతం జనాభా వద్ద ఉండుట గమనార్హం.పబ్లిక్ బ్యాంకులు, ప్రభుత్వాలునిధులు రకరకాల పేర్లతో కార్పొరేట్లకు దోచిపెడుతున్నారు. ధనికులు భూస్వాములు తీసుకున్న రుణాలు మాఫీ చేయడం, వైండప్, రైట్ చేయడం ద్వారా ప్రజలసొమ్మును కార్పొరేట్లకు ధారాదత్తం చేయడం జరుగుతుంది.అందరికీ విద్య అందని ద్రాక్షగా ఉండుట వలన చాలామంది అనేక రంగాల్లో వెనుకబడుట జరుగుతుంది. బడుగు బలహీనవర్గాల ప్రజలు, గిరిజనులు అభివృద్ధి నేటికీ ఆమడదూరంలో ఉండుట గమనార్హం. అందరికీ నాణ్యమైన విద్యవైద్యం అందించేందుకు ప్రభుత్వాలు నేటికీ కృషి చేయడం లేదు. హెల్త్‌కేర్,శానిటేషన్, క్లీన్‌వాటర్,ఎనర్జీ, క్వాలిటీ ఎడ్యుకేషన్, మంచి పర్యావరణం, మహిళాభద్రత, అవినీతి రహిత సమాజం,ఉద్యోగఉపాధి అవకాశాలు,లింగవివక్షత లేని సమాజం ఏర్పాటు చేసే విధంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా పాటుపడాలి. ప్రభుత్వరంగ సంస్థలు, ప్రజల కనీస అవసరాలు తీర్చే అంశాలపై దృష్టి సారించాలి. బడ్జెట్లో నిధులు కేటాయింపులు పెంచాలి. ప్రస్తుతం అనేక అంతర్జాతీయ సంస్థలకు నాయకత్వం వహిస్తున్న భారతదేశం భవిష్యత్తులో వివక్షతలు, అసమానతలు లేని దేశంగా భారత్‌ను నిలుపగలుగుతారని ఆశిద్దాం. ●

# ఆహారాన్ని వృధా చేయడమూ పెద్ద నేరమే

బి.మధుసూదన్ రెడ్డి

అన్నం పరబ్రహ్మస్వరూపం అన్న వేద భూమి భారతం. మెతుకు విలువ తెలిసిన నేల మన దేశం. పళ్లెంలో ఒక్క మెతుకు కూడా మిగల్చకుండా దేవుడి ప్రసాదంలా భావించే రైతు శ్రమ ఫలం ఆదర్శప్రాయం. ఇలాంటి దేశంలో నిరుపేదలకు రెండుపూటల ఆహారం దొరక్క ఆకలి కేకలు పెడుతున్న ఇండియాలో కూడా ఆహారాన్ని వ్యర్థ పదార్థ రూపంలో డస్ట్‌బిన్ పాలు కావడం శోచనీయం. ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా 931 మిలియన్ టన్నుల ఆహారాన్ని వ్యర్థ పదార్థాంగా, ఇందులో 569 మిలియన్ టన్నుల గృహ వ్యర్థాలు (61శాతం), 244 మిలియన్ టన్నులు ఆహార సేవల వ్యర్థాలు (26శాతం), 118 మిలియన్ టన్నుల రిటేల్ ఆహార వ్యర్థాలు (13శాతం) ఉన్నాయని విశ్లేషించబడింది. ప్రపంచ దేశాల వార్షిక తలసరి వ్యర్థాలు 121 కేజీలు ఉండగా అందులో 74 కేజీలు గృహవ్యర్థాలు, 32 కేజీలు ఆహార సేవల్లో వ్యర్థాలు, రిటేల్‌లో 15 కేజీల ఆహారం వ్యర్థం అవుతున్నది. ఇండియాలో 68.7 మిలియన్ టన్నుల (వార్షిక తలసరి ఫుడ్‌వేస్ట్ 50 కేజీలు) ఆహారాన్ని వ్యర్థ పదార్థంగా ఇంట్లోంచి చెత్తకుప్పల్లో వేస్తున్నారని ఐక్యరాజ్యసమితి ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్ ఆహార వ్యర్థాల సూచిక-2021 నివేదిక కూడా బహిర్గతపరిచింది. ఏడాదికి 690 మిలియన్ల ప్రజలు ఆకలి కోరల్లో ముఖ్యంగా కొవిడ్-19 కల్లోలం అనంతరం మూడు బిలియన్ల ప్రజలు పోషకాహారానికి దూరంగా ఉన్న వేళ ప్రపంచ ఆహార ఉత్పత్తిలో 17 శాతం ఫుడ్‌వేస్టేజ్ జరగడం విచారకరం. ప్రపంచ ఆకలి సూచీ (గ్లోబల్ హంగర్ ఇండెక్స్) 2022 వివరాల ప్రకారం 121 దేశాల్లో 107వ స్థానంలో భారత్ ఉన్నదని తెలుస్తున్నది. ఇండియాలో వార్షిక తలసరి 50 కేజీల (దేశ ప్రజలు యేడాదికి 68.8 మిలియన్ టన్నులు) ఆహారాన్ని వ్యర్థం చేస్తున్నారని నివేదిక తెలిపింది. అతి తక్కువ ఫుడ్‌వేస్ట్ ఆస్ట్రియాలో వార్షిక తలసరి వ్యర్థాలు 39 కేజీలు ఉండగా, అత్యధికంగా నైజీరియాలో 189 కేజీలుగా నిర్ణయించబడింది. అమెరికాలో తలసరి ఫుడ్‌వేస్ట్ 9 కేజీలు (19.4 మిలియన్ టన్నులు) చైనాలో యేడాదికి తలసరి ఫుడ్‌వేస్ట్ 64 కేజీలు (91.6మిలియన్ టన్నులు)ఉందని తేల్చింది. గృహాలు, హోటల్స్, రిటేల్ ఔట్‌లెట్స్ ద్వారా ఆహారం వ్యర్థం కావడం జరుగుతోంది. భోజనం తరువాత మిగిలిన ఎముకలు, పీచుపదార్థాలు లాంటి తినడానికి వీలుకాని వ్యర్థాలను బయట వేయడం సర్వసాధారణంగా జరుగుతుంది. కానీ కొన్ని సంపన్న



గృహాలు, శుభకార్యాలు, విందుభోజనాల అనంతరం మిగిలిన శుద్ధ ఆహారాన్ని డస్ట్‌బిన్ లేదా పెంటపాలు చేయడం నేరసమానమని గమనించాలి. ఆహార ఉత్పత్తిలో అపార రైతు శ్రమ, నీటి వినియోగం, ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఆర్థికవనరులు, వ్యవసాయ వనరులు వినియోగించబడి ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఫుడ్‌వేస్టేజ్‌తో వాతావరణ మార్పులు, ప్రకృతి విధ్వంసం, జీవి వైవిధ్యం, కాలుష్యం, వ్యాపారం, నీటి కొరత, భూసారం ఆర్థిక దుష్ప్రభావం, ప్రభుత్వ యంత్రాంగం, నిధుల వినియోగం, పౌర రైతు సేవలు సంబంధాన్ని కలిగి ఉంటాయని గుర్తుంచుకోవాలి. ఆహార వ్యర్థాల ఫలితంగా 8-10 శాతం హరితగృహ వాయువులు విడుదలు అవుతున్నాయని విశ్లేషించారు. విపత్తు రివకరీ ప్రణాళికల్లో ఆహార వ్యర్థాలను తగ్గించడం ప్రధాన అంశమని వివరించారు. ఆహారవ్యర్థాలను తగ్గించే యజ్ఞంలో ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, వ్యాపార సామ్రాజ్యాలు, రైతులు, పౌర సమాజం, దాతృత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయవలసి ఉంటుంది. ఆహార పదార్థాలను ఆలోచించి పరిమితంగా కొనడం,తయారు చేసుకోవడం, అవసరం మేరకే వాడడం, సమతుల పోషకాహారాన్ని ఆస్వాదించడం వంటి చర్యలతో ఆహార వ్యర్థాలు తగ్గించబడటంతోపాటు ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ రక్షణ, ఆర్థిక నష్టనివారణ సిద్ధిస్థాయి.ఆహార పదార్థాల వ్యర్థాలను కట్టడిచేయడం ద్వారా మానవాళికి కాకుండా భూగ్రహానికి కూడా ఎంతో మేలు కలుగడంతోపాటుగా ఆహారభద్రత, వాతావరణ సకారాత్మక మార్పులు, డబ్బు ఆదాయ, నీటి లభ్యత, నేల నాణ్యత, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య స్థాపన, వ్యర్థాల నిర్వహణ లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. అభివృద్ధిచెందిన ధనిక దేశాలతో(తలసరి వార్షిక వ్యర్థాలు 79కేజీలు)పాటు, అభివృద్ధి చెందుతున్న మధ్య ఆదాయ (తలసరి 76 కేజీలు) అల్ప ఆదాయ పేద దేశాల్లో (తలసరి 91 కేజీలు) కూడా గృహ ఆహార పదార్థాలు అతిగా వ్యర్థం కావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ప్రపంచదేశాల్లో తలసరి వార్షిక గృహ ఆహార వ్యర్థాలు అత్యధికంగా నైజీరియాలో 189 కేజీలు, రువాండలో 164 కేజీలు, గ్రీస్‌లో 142 కేజీలు, దక్షిణ ఆఫ్రికాలో 134 కేజీలు, బెహరెన్‌లో 132 కేజీలు, టాంజానియాలో 119 కేజీలు, ఇజ్రాయిల్ 105 కేజీలు, ఆస్ట్రేలియాలో 102 కేజీలు,కెన్యాలో 100 కేజీలుగా నమోదు అయ్యాయి. దక్షిణ ఆసియా దేశాల్లో ఇండియాలో గృహ తలసరి వార్షిక వ్యర్థాలు 50 కేజీలు ఉండగా, అఫ్ఘానిస్థాన్‌లో 82 కేజీలు, భూటాన్‌లో 79 కేజీలు, శ్రీలంకలో 76 కేజీలు, పాకిస్థాన్‌లో 74 కేజీలు, బంగ్లాదేశ్‌లో 65 కేజీలు రికార్డు అయ్యాయి. అన్నాన్ని జీవ ఇంధనంగా భావించి ఒక్కొక్క మెతుకులో దాగిన కర్షక శ్రమను గౌరవించి, ముద్ద ముద్దలో అన్నదాతకు కృతజ్ఞతలు తెలిపి, ఆకలి లేని లోకాన్ని స్వప్నిస్తూ, ఆహార పదార్థాలను వ్యర్థం కాకుండా జాగ్రత్తపడుతూ, ఆరోగ్య మానవాళిని నిర్మించుకుందాం. ●

# దేశవ్యాప్తంగా రజకులకు ఎస్సీ హోదా కల్పించాలి




**-జంతర్‌మంతర్ వద్ద నేషనల్ ధోబీ మహాసంఘ్ ఆధ్వర్యంలో మహాధర్నా**

**న్యూఢిల్లీ, మార్చి 27:** నేషనల్ ధోబీ మహాసంఘ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఇక్కడి జంతర్ మంతర్ వద్ద మహాధర్నా చేపట్టారు.. ఈ కార్యక్రమానికి నేషనల్ ధోబీ మహా సంఘ్ జాతీయ కన్వీనర్ డాక్టర్ అన్నవరపు నాగమల్లేశ్వరరావు, ఎపి బిసి సంక్షేమం సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావుతోపాటు 11 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ, రజకులు 18 రాష్ట్రాలు, 3కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్సీలు ఉన్నారని అన్నారు. దేశమంతా ఒకే వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తూ వివిధ రాష్ట్రాల్లో ఎస్సీలుగా, ఎస్టీలుగా, ఓబిసిలుగా ఉన్నారన్నారు.. బ్రిటీష్ కాలం నాటి 1931 జనాభా లెక్కల్లోనూ, అస్పృశ్యకుల జాబితాలో ఉన్నామన్నారు. 1950 కేంద్ర ఆర్డినెంట్ ప్రకారం, ఉమ్మడి మద్రాసు రాష్ట్రాల్లోనూ ఎస్సీలుగా ఉన్నామన్నారు. 1953లో ఎటువంటి కమిషన్ లేకుండా నిరాధారంగా ఓబిసిలుగా మార్చారన్నారు.. 1985 లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు కేంద్రానికి సిఫార్సు పంపినారని తెలిపారు. 2008లో హైదరాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని వైఎస్సార్ హామీనిచ్చారన్నారు.. 2014లో ఒరిస్సాలో రజకులను ఎస్సీలో చేర్చటం జరిగిందని, 2014లో తెదేపా ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి, 2018లో త్రిసభ్య కమిటీని వేయటం కూడ జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా తమది ఒకే నినాదమని,' ఒకే కులం ఒకే వృత్తి ఒకే దేశం ఒకే రిజర్వేషన్' మా నినాదమని పేర్కొన్నారు. కొంత కాలంగా రజకులపై దాడులు, హత్యలు, గ్రామబహిష్కరణలు, మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు, కులదూషణ ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో 30 లక్షల జనాభా ఉండి కూడ సామాజిక అణచివేతకు గురవ్వూ, విద్య,ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అత్యంత వెనుకబడిన రజకులకు ఎస్సీ హోదా కల్పించాలన్నారు.కార్యక్రమంలో తెదేపా ఎంపి కె.రామోహ్మన్‌నాయుడు, రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రబాబు, ఎపి ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, కాంగ్రెస్ మాజీ ఎంపి కమెండో, మహారాష్ట్ర నుంచి షిండే, కర్ణాటక నుంచి హనుమంతప్ప, హర్యానా నుంచి కొలవెరి, ఢిల్లీ రాజు దివాకర్, బిసి నేతలు క్రాంతికుమార్, ప్రజీలాల్, పూర్ణ, ముప్పన, బాలయ్య, డాక్టర్ జాన్‌బాబు, తిరుపతి మక్కెనరాజు,విజయలక్ష్మి, లక్ష్మీదేవి, నాగలక్ష్మి, పలు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆయన్ను అవమానిస్తే ఊరుకోం



## రాహుల్‌కు ఉద్ధవ్ థాకరే వార్నింగ్!

**ముంబై, మార్చి 27:** నా పేరు సావర్కర్ కాదు..నేను క్షమా పణ చెప్పను అంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీగా అనర్హత వేటు పడిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేసిన సంగతి విదితమే. తమ దేవుడిని అవమానించడం మానుకోకపోతే తమ కూటమిలో పగుళ్లు వస్తాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మేం కలిసివస్తున్నామని రాహుల్‌తో చెప్పాలను కుంటున్నాను. మన బంధానికి బీటలు వారేలా ఎలాంటి ప్రకటనలు చేయొద్దు. వారు రెచ్చగొడుతూనే ఉంటారు. కానీ మన అదుపుతప్పితే, మన దేశం నియంతృత్వ పాలనలోకి జారిపోతుంది అని ఉద్ధవ్ వ్యాఖ్యానించారు. మేం సావర్కర్‌ను దేవుడిలా పరిగణిస్తాం. ఆయన్ను అవమానించడం మానుకోవాలి. భారత్ జోడో యాత్రలో భాగంగా కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన సమయంలో మీ వెంట సంజయ్ రౌత్ ఉన్నారు. మేం మీతో ఉన్నాం.
మనం చేస్తోన్న పోరాటం ప్రజాస్వామ్య పరిరక్షణకే. సావర్కర్ మా దేవుడు. ఆయన్ను అవమానిస్తే సహించమని స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను అని ఉద్ధవ్ ఘాటుగానే స్పందించారు. మహారాష్ట్రలో కాంగ్రెస్, ఉద్ధవ్ వర్గం శివసేన, ఎన్సీపీ కూటమిగా ఉన్నాయి.

# బిల్కిస్‌బానో కేసును విచారించిన సుప్రీంకోర్టు

కేంద్రం, గుజరాత్ ప్రభుత్వానికి నోటీసులు

దోషులకు రెమిషన్ ఎలా ఇచ్చారో తెలపాలన్న కోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 27:** తనపై అత్యాచారానికి పాల్పడ్డ దోషులను శిక్ష పూర్తి కాకుండానే విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ బాధితురాలు బిల్కిస్‌బానో వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. దీనిపై స్పందన తెలియజేయాలని కేంద్రం, గుజరాత్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ కేసు అనేక సున్నితాంశాలతో ముడిపడి ఉన్నందున సవివరంగా విచారించాల్సిన అవసరమున్నదని జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. దోషులకు రెమిషన్ చట్టప్రకారం జరిగిందా..? అని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది. 'హత్యా నేరాలకు సంబంధించి ఎంతోమంది దోషులు రెమిషన్ లేక యేళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్న కేసులున్నాయి. ఇతర కేసుల మాదిరిగానే ఈ కేసులో దోషులకు రెమిషన్ మంజూరు చేసేందుకు ఉన్న నిబంధనలను పాటించారా..?' అని కోర్టు ప్రశ్నించింది. దీనిపై తదుపరి విచారణను ఏప్రిల్ 18కి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. దోషులకు రెమిషన్ మంజూరుకు సంబంధించిన ఫైళ్లతో సిద్ధంగా ఉండాలని కేంద్రంతోపాటు గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసులో భావోద్వేగాలకు లోబడి తీర్పు ఇవ్వలేం. చట్ట ప్రకారమే ముందుకు వెళ్తామని ధర్మాసనం వ్యాఖ్యానించింది.



2002లో గోద్రా రైలు బోగీలను తగులబెట్టిన ఘటన అనంతరం గుజరాత్‌లో మతకలహాలు జరిగాయి. ఆ సమయంలో బిల్కిస్‌బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్యగావించారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11మందిని దోషులుగా తేలుస్తూ సిబిఐ ప్రత్యేక కోర్టు 2008 జనవరి 21న తీర్పు వెల్లడించింది. దోషులకు జీవిత ఖైదు విధించింది. అయితే, 14 యేళ్లపాటు జైలుశిక్ష అనుభవించిన ఆ 11మందికి గతేడాది ఆగస్టు 15న గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. దాంతో, వారు జైలు నుంచి విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో దోషులను రెమిషన్ మీద విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ బిల్కిస్‌బానోసహా పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.




# ఇప్పటి వరకు 96 లీటర్ల రక్తం దానం

## 80యేళ్ల మహిళ గిన్నిస్ రికార్డు

**కెనడా, మార్చి 27:** గత ఆరు దశాబ్దాలుగా రక్తం దానం చేస్తున్న ఓ కెనడా మహిళ అరుదైన రికార్డు సృష్టించారు. ఇప్పటివరకూ మొత్తం 96 లీటర్ల రక్తాన్ని దానం చేసిన జోసెఫీన్ మిచాలుక్ (80) తాజాగా గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్నారు. సోసెఫీన్‌పై గిన్నిస్ రికార్డ్స్ వారు పొగడ్తల వర్షం కురిపించారు. ఆమె ఇప్పటివరకూ లెక్కకు మిక్కిలి బాధితుల ప్రాణాలు కాపాడారని చెప్పుకొచ్చారు. 1995లో జోసెఫీన్ తనకు 22 యేళ్ల వయసున్నప్పుడు తొలిసారిగా రక్తదానం చేశారు. తన సోదరి ప్రోత్సాహంతో ఈ నిస్వార్థ చర్యకు పూనుకున్నారు. నాటి నుంచి క్రమంగా తప్పకుండా ఆమె రక్తదానం చేస్తూనే ఉన్నారు. ఇప్పటివరకూ సుమారు 203 యూనిట్ల రక్తాన్ని ఇచ్చారు. ఇది సుమారు 96 లీటర్లకు సమానం. ఎనభయ్యో పడిలో ఉన్నప్పటికీ ఆమె రక్తదానాన్ని కొనసాగిస్తున్నారు. రక్తదానానికి వయోపరిమితి లేకపోవడంతో పాటూ జోసెఫీన్ ఆరోగ్యం కూడా సహకరించడంతో ఆమె సమాజసేవను కొనసాగిస్తున్నారు. నా పేరిట ఓ రికార్డు ఉంటుందని నేనెప్పుడూ ఊహించలేదు. అసలు రికార్డుల కోసం నేను రక్తదానం చేయట్లేదు. అయితే ఇక ముందు కూడా ఇదే మార్గంలో పయనిస్తా' అని ఆమె చెప్పుకొచ్చారు. జోసెఫీన్ బ్లడ్ గ్రూప్ 'ఒ" పాజిటివ్. అమెరికా ఆసుపత్రుల్లో ఈ బ్లడ్ గ్రూప్‌కు బాగా డిమాండ్ ఉంది. అమెరికా రెడ్ క్రాస్ నివేదిక ప్రకారం, అమెరికా జనాభాలో 37శాతం మంది బ్లడ్ గ్రూప్ ఇదే.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1803, మృతి నలుగురు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,05,952

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1803 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,05,952కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,64,815 మంది కోలుకోగా 10,300 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,837కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,41,854కి చేరగా,79,91,302 మంది వరకు కోలుకున్నారు.1,48,435మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,33,904కి చేరింది.అందులో 67,59,831మంది కోలుకున్నారు. 71,602మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,76,348కి చేరింది.అందులో 40,35,235 మంది కోలుకున్నారు. 40,321మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,96,209కి చేరింది.అందులో 35,57,551 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# ఇజ్రాయెల్‌లోనూ కొలీజియం తరహా పోరు

## వెనక్కి తగ్గాలని ప్రధానికి అధ్యక్షుడి ఆదేశం

**జెరూసలేం, మార్చి 27:** యూదు దేశం ఇజ్రాయెల్‌లోనూ భారత్ తరహాలోనే న్యాయనియామకాలు వివాదాస్పంద అవుతున్నాయి. దీంతో అక్కడి బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం న్యాయ సంస్కరణలకు తెరదీసింది. దీన్ని నిరసిస్తూ జనం భారీగా రోడ్లపైకి వచ్చారు. ఈ నేపథ్యంలో న్యాయసంస్కరణలపై వెనక్కి తగ్గాలని ప్రధాని నెతన్యాహును అధ్యక్షుడు ఇసాక్ హెర్జోగ్ కోరారు. గత కొంతకాలంగా ఇజ్రాయెల్‌లో భారీ నిరసనలకు దారితీసిన న్యాయవ్యవస్థ వివాదాస్పద సవరణను వెంటనే ఆపాలని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ సోమవారం ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును కోరారు.' ఇజ్రాయెల్ ప్రజల ఐక్యత కొరకు, బాధ్యత కొరకు, శాసన ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని మిమ్మల్ని కోరుతున్నాను" అని ట్విట్టర్‌లో అధ్యక్షుడు హెర్జోగ్ తెలిపారు. ఇజ్రాయెల్ చరిత్రలోనే అతిపెద్ద నిరసన తర్వాత హెర్జోగ్ ట్విట్టర్‌లో ఈ ట్వీట్ చేశారు. ప్రభుత్వం తీరు వల్ల భద్రత, ఆర్థిక వ్యవస్థ, సమాజం ముప్పుకు గురవుతున్నట్లు ఆయన తెలిపారు. ఇజ్రాయెల్ ప్రజలందరికి కళ్లు నీ మీద ఉన్నాయని, యూదు ప్రజలందరి దృష్టి నీపైనే ఉందని, ప్రపంచం మొత్తం మీపైనే ఉందని ప్రధాని నెతన్యాహును ఉద్దేశించి అధ్యక్షుడు హెర్జోగ్ వ్యాఖ్యానించారు. మితవాద ప్రభుత్వ ప్రణాళికకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్‌లో ఈ వారాంతంలో రికార్డుస్థాయిలో 6,30,000 మంది ప్రజలు వీధుల్లోకి వచ్చారు. న్యాయ సంస్కరణలకు వ్యతిరేకంగా మాట్లాడిన తన కేబినెట్ మంత్రి గాలంట్‌ను కూడా నెతన్యాహు తప్పించారు. సుప్రీంకోర్టు నిర్ణయాలను తోసిపుచ్చడానికి, రాజకీయ నాయకులకు న్యాయ నియామకాలపై సమర్థవంతమైన నియంత్రణను ఇవ్వడానికి ఇజ్రాయెల్ పార్లమెంటు నెస్సెట్‌లో సాధారణ మెజారిటీని అనుమతించే బిల్లుపై పాలక కూటమిలో చీలక తలెత్తింది. ప్రస్తుతం ఇజ్రాయెల్ రాజ్యాంగాన్ని రూపొందించే ప్రాథమిక చట్టాలను ఉల్లంఘించినట్లు భావించే చట్టాన్ని కొట్టేసే అధికారం హైకోర్టుకు ఉంది. న్యాయనిపుణులు, చట్టసభ సభ్యుల మధ్య ఏకాభిప్రాయం తర్వాత న్యాయమూర్తులను నియమిస్తున్నారు. దీన్ని సవరించేందుకు నెతన్యాహు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు నిరసనలకు దారితీశాయి.

# ఇమ్రాన్‌ను సాగనంపాలి, లేకపోతే మేం పోవాలి: పాక్ మంత్రి



**ఇస్లామాబాద్, మార్చి 27:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను ఉద్దేశించి ఆ దేశ మంత్రి రాణా సనావుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇమ్రాన్ అధికార పార్టీకి శత్రువుగా మారారన్నారు. ఆయనైనా లేక తామైనా రాజకీయ రంగానికి దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.' ఇమ్రాన్ ఖాన్‌ను అయినా రాజకీయాలకు దూరం చేయాలి. లేదా మేమైనా దూరం కావాలి. పిటిఐ లేదా పిఎంఎల్ఎన్ పార్టీ, ఈ రెండింటిలో ఏదో ఒకటి మాత్రమే ఉండే స్థితికి ఇమ్రాన్ దేశ రాజకీయాలను దిగజార్చారు. పిఎంఎల్ఎన్ ఉనికి ప్రమాదంలో ఉంది. మా పార్టీని రక్షించుకునేందుకు మేం ఎంతవరకైనా వెళ్తాం. ఇమ్రాన్ రాజకీయాలను శత్రుత్వంగా మార్చారు. ఆయనే ఇప్పుడు మా శత్రువు. మేం ఆయన్ను అలాగే చూస్తాం' అని అన్నారు. కాగా ఈ వ్యాఖ్యలపై పిటిఐ పార్టీ ఘాటుగా స్పందించింది.' అధికార సంకీర్ణ ప్రభుత్వం నుంచి ఇమ్రాన్‌ఖాన్‌కు ప్రాణాపాయం ఉంది. వారు నేరుగా హత్య బెదిరింపులకు దిగారు. ఇమ్రాన్‌పై హత్యకు కుట్ర గురించి ఎవరికైనా అనుమానం ఉంటే, సనావుల్లా చేసిన బెదిరింపులు గమనించాలి. ఒక అధికార పార్టీ ఇలా బహిరంగ బెదిరింపులకు దిగడం గతంలో ఎన్నడూ చూడలేదు' అని పిటిఐ పార్టీ నేతలు మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. కొద్ది నెలల క్రితం ఇమ్రాన్ ఖాన్ చేపట్టిన ర్యాలీలో కాల్పుల ఘటన తీవ్ర కలకలం రేపింది. దేశంలో ముందస్తు ఎన్నికలు జరపాలన్న డిమాండ్‌తో లాంగ్‌మార్చ్ చేస్తోన్న సమయంలో ఇమ్రాన్‌ఖాన్ కంటెయినర్‌పై దుండగుడు కాల్పులు జరిపాడు. ర్యాలీలో ప్రజలనుద్దేశించి మాట్లాడేందుకు ఇమ్రాన్ కంటెయినర్ పైకి ఎక్కి నిలబడిన సమయంలో జరిపిన ఈ కాల్పుల్లో ఆయన కాలికి గాయాలయ్యాయి. తనపై జరిగిన హత్యాయత్నం వెనక రాణా సనావుల్లా ఉన్నట్లు ఇమ్రాన్ ఆరోపించారు.

# అనర్హతపై సుప్రీంకు లక్షద్వీప్ మాజీ ఎంపి

**న్యూఢిల్లీ, మార్చి 27:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు నిలబడుతుందా అఏదా అన్నదానిపై సందిగ్ధత కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఓ కేసులో జైలు శిక్షపడి అనర్హతకు గురైన లక్షద్వీప్ మాజీ ఎంపీ మహమ్మద్ ఫైజల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై ముందస్తు విచారణ చేపట్టాలని కోరగా, సర్వోన్నత న్యాయస్థానం అందుకు అంగీకరించింది. ఫైజల్ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. ఓ హత్యాయత్నం కేసులో ఈ యేడాది జనవరి 11వ తేదీన కవరత్తి సెషన్స్ కోర్టు ఫైజల్‌కు 10 యేళ్ల జైలు శిక్ష విధించింది. దీంతో అదే నెల 13వ తేదీన ఆయనపై లోక్ సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేస్తూ నోటిఫికేషన్ జారీచేసింది. ఆ తర్వాత ఆయన తన జైలు శిక్షను కేరళ హైకోర్టులో సవాల్ చేయగా, అక్కడ ఆయనకు ఊరట లభించింది. దీంతో అనర్హత వేటుపై ఆయన ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు విధించిన శిక్షపై కేరళ హైకోర్టు స్టే విధించినా, లోక్‌సభ సెక్రటేరియట్ తనపై అనర్హతను ఎత్తివేయలేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రతి రోజు పార్లమెంట్‌కు వచ్చినా, తనను భద్రతా సిబ్బంది సభ లోపలికి అనుమతించట్లేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. తనపై లోక్‌సభ సచివాలయం విధించిన అనర్హతను తొలగించేలా ఆదేశాలు జారీ చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. కాగా తన పిటిషన్‌పై వెంటనే విచారన జరపాలని ఫైజల్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ధర్మాసనం వద్ద ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన అభ్యర్థనను సుప్రీంకోర్టు అంగీకరించింది.

# అమెరికాలోని గురుద్వారాలో కాల్పులు పలువురికి గాయాలు



**కాలిఫోర్నియా, మార్చి 27:** అగ్రరాజ్యం అమెరికాలో మళ్లీ తుపాకీ మోత మోగింది. ఓ గురుద్వారాలో కాల్పుల కలకలం చోటు చేసుకుంది. కాలిఫోర్నియాలోని శాక్రమెంటో కౌంటీలో జరిగింది. దుండగులు ఇద్దరిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రగాయాలైన వారిద్దరిని ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ముగ్గురు వ్యక్తులు కాల్పులు జరిపినట్లు అనుమానిస్తున్నారు. అయితే జాతి విద్వేష ఆరోపణలను పోలీసులు కొట్టిపారేశారు. ఇదిలా ఉండగా, ఖలిస్థానీ సానుభూతిపరుడు అమృత్‌పాల్‌ను అరెస్టు చేసేందుకు భారత్‌లో ముమ్మర ప్రయత్నాలు జరుగుతుండగా, పలు దేశాల్లో ఖలిస్థానీ అనుకూలవాదులు ఆందోళనలకు దిగుతున్న విషయం విదితమే. అమెరికాలనూ ఈ ఆందోళనకారులు వీరంగం సృష్టించారు. వాషింగ్టన్‌లో భారత రాయబార కార్యాలయంపై దాడి చేసేందుకు ఖలిస్థానీ అనుకూలవాదులు విఫలయత్నం చేసిన విషయం విదితమే. ఈ పరిణామాల వేళ, ఇప్పుడు గురుద్వారాలో కాల్పులు చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది.

# యెడియూరప్ప ఇంటిపై రాళ్ల దాడి

ఆందోళనకారులపై లాఠీచార్జి

ఎస్సి అంతర్గత రిజర్వేషన్లకు నిరసనగా ఆందోళన

నిరసనకారులపై కఠిన చర్యలొద్దని ఎస్పికి యెడియూరప్ప సూచన



శివమొగ్గ, మార్చి 27: కర్నాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప నివాసం, కార్యాలయంపై రాళ్లదాడి జరిగింది. భారీ సంఖ్యలో ఆందోళనకారులు ఆయన నివాసం వద్దకు చేరుకొని రాళ్ల విసిరారు. సోమవారం మధ్యాహ్నం శివమొగ్గజిల్లా షికారిపురలోని ఆయన నివాసం వద్ద ఈ ఘటన జరిగింది. కర్నాటకలోని బిజెపి ప్రభుత్వం 17 శాతం ఉన్న ఎస్సి కోటాలో అంతర్గత రిజర్వేషన్లు తీసుకు రావడాన్ని వ్యతిరేకిస్తూ బంజారా, భోవి సామాజిక వర్గాలకు చెందినవారు ఈ ఆందోళన చేపట్టారు. ఇంటిపైకి రాళ్ల విసరడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు నిరసనకారుల్ని చెదరగొట్టేందుకు లాఠీచార్జ్ చేశారు. ఆ ప్రాంతంలో 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించారు. ఎస్సిలకు విద్య, ఉద్యోగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లను వర్గీకరించాలని కర్నాటక ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి సిఫారసు చేసింది. దాని ప్రకారం ఎస్సీలకు కల్పిస్తున్న 17 శాతం రిజర్వేషన్లను జాబితాలోని ఆయా కులాలకు విభజించి వర్గీకరిస్తారు. దీనికి సంబంధించి ఎజె సదాశివ కమిషన్‌ను బసవ రాజ్‌బొమ్మై ప్రభుత్వం నియమించింది. కమిషన్ నివేదిక ఆధారంగానే వర్గీకరణ చేపట్టినట్లు భావిస్తుండగా.. అందులో కొన్ని మార్పులు చేశామని ప్రభుత్వం చెబుతోంది. కేబినెట్ సబ్‌కమిటీ సూచించిన ప్రకారం మార్పులు చేశామని అంటోంది. ఆ ప్రకారం బంజారా, భోవి వర్గాలకు నష్టం జరగదని చెబుతోంది. ఎస్సి రిజర్వేషన్లు 15 శాతం ఉండగా, 17 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వం పేర్కొంది. ఆందోళనకారులపై కఠిన చర్యలు తీసుకోవద్దని జిల్లా ఎస్పితోపాటు కలెక్టర్‌కు తాను సూచించానని యడియూరప్ప తెలిపారు. బంజారా నేతలతో మాట్లాడ్తానని, సమాచార లోపం వల్లే వారు ఆందోళనకు దిగారని ఆయన అన్నారు. ఒకటి, రెండు రోజుల్లోనే వారి బాధల్ని తెలుసుకొని పరిష్కరిస్తానని, బంజారా నేతల్ని ముఖ్యమంత్రి వద్ద మాట్లాడిస్తానని యడియూరప్ప తెలిపారు.



# ప్రతిపక్షాల నిరసనలతో అట్టుడికిన ఉభయసభలు

- ప్రారంభమైన కొన్ని నిమిషాలకే వాయిదా
- నల్లదుస్తులతో హాజరైన కాంగ్రెస్ ఎంపీలు
- ఖర్గే చాంబర్‌లో ప్రతిపక్షాల భేటీ

**న్యూఢిల్లీ, మార్చి 27:** పార్లమెంట్ ఉభయసభల్లో సోమవారం కూడా వాయిదాల పర్వం కొనసాగింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన లోక్‌సభ ప్రతిపక్షాల ఆందోళనల మధ్య కొన్ని నిమిషాలకే వాయిదా పడింది. సాయంత్రం 4 గంటలకు సభ తిరిగి ప్రారంభమైనా, ప్రతిపక్ష సభ్యులు నిరసనకు దిగడంతో స్పీకర్ ఓంబిర్లా సభను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రాజ్యసభలోనూ ప్రతిపక్షాల నిరసనలు కొనసాగాయి. దాంతో, మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు. మధ్యాహ్నం సభ తిరిగి ప్రారంభమైనా, ప్రతిపక్షాల ఆందోళనలు ఆగకపోవడంతో మంగళవారం ఉదయం 11 గంటలకు వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దుకు నిరసనగా పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ఆందోళనలను ఉధృతం చేశాయి. అదానీ వ్యవహారంపైనా ప్రతిపక్ష సభ్యులు గట్టిగా నినాదాలు చేశారు. ప్లకార్డులు చేతబట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనకు దిగారు. కొందరు సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. పరిస్థితి గందరగోళంగా మారడంతో ఉభయసభలు ప్రారంభమైన కొన్ని నిమిషాలకే వాయిదా పడ్డాయి. రాహుల్‌గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా కాంగ్రెస్ సభ్యులు నల్లదుస్తుల్లో పార్లమెంట్‌కు హాజరయ్యారు. 'ప్రజాస్వామ్యాన్ని రక్షించండి' అంటూ ప్రతిపక్షాల ఎంపీలు కూడా కాంగ్రెస్‌కు మద్దతు తెలిపారు. అదానీకి మోడీతో ఉన్న సంబంధాలపై రాహుల్‌గాంధీని మాట్లాడకుండా చేసేయడానికే అధికార బిజెపి కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ సభ్యులు ఆరోపిస్తున్నారు. పార్లమెంట్‌లోని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్‌ఖర్గే కార్యాలయంలో ప్రతిపక్షాల ఎంపీలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు కూడా పాల్గొన్నారు. రాహుల్ అనర్హతపై ఉమ్మడి వ్యూహం అనుసరించడంపై ప్రతిపక్షాలు చర్చించాయి. ఖర్గే కార్యాలయంలో సమావేశమైనవారిలో డిఎంకె, సమాజ్‌వాదీపార్టీ, ఆర్‌జెడి, జెడియు, సిపిఐ(ఎం), సిపిఐ, ఆమ్ ఆద్మీపార్టీ, ఎన్‌సిపి, శివసేన(ఉద్ధవ్ వర్గం), బిఆర్ఎస్ ఎంపీలున్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమికి దూరంగా ఉంటూ వచ్చిన టిఎంసితోపాటు బిఆర్ఎస్ ఎంపీలు ఈసారి కలిసి రావడం గమనార్హం. ఈ రెండు పార్టీలు కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. యుపిఎ చైర్‌పర్సన్ సోనియాగాంధీ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

# అంతా మీ దయ వల్లే! - ఢిల్లీ అభివృద్ధిపై బిజెపి ఎమ్మెల్యేలనుద్దేశించి కేజ్రీవాల్ వ్యంగ్యాస్త్రాలు



**న్యూఢిల్లీ, మార్చి 27:** ఢిల్లీలో 65 యేళ్లలో జరగని అభివృద్ధిని ఆప్ ప్రభుత్వం 8 యేళ్లలో చేసి చూపించిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ప్రపంచంలోని పెద్ద నగరాల్లోని రవాణా వ్యవస్థ తరహాలో ఢిల్లీ రవాణా వ్యవస్థను అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ మెట్రో ఏర్పాటులో కేంద్రం సహకారం గురించి బిజెపి ఎమ్మెల్యేలు ప్రస్తావించారు. వారికి కేజ్రీవాల్ వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ' మీకో నమస్కారం..అంతా మీ దయ వల్లే జరిగింది. 2014 తర్వాతే ఆకాశం, భూమి, చంద్రుడు, నక్షత్రాలు, ఈ ప్రపంచం ఏర్పడ్డాయి..అంతా మీద్వే అని కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ అధికారం చేపట్టిన (2014) తర్వాతే దేశం వేగంగా పురోగతి సాధించిందంటూ బిజెపి సాగిస్తున్న ప్రచారాన్ని కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. ఢిల్లీలో 8 యేళ్లలో కొత్తగా 28 ఫ్లైఓవర్లతోపాటు మెట్రోను 390 కిలోమీటర్లమేర విస్తరించామని కేజ్రీవాల్ తెలిపారు. 1998 నుంచి 2015 వరకు 143 స్టేషన్లతో 198 కిలోమటర్లు మెట్రో నిర్మాణం జరిగితే..2015 నుంచి 2023 వరకు 286 స్టేషన్లతో 390 కిలోమీటర్ల మెట్రో విస్తరణ జరిగిందని వివరించారు. 747 కాలనీల్లో పారిశుధ్యం కోసం స్యూవేజ్ ట్రీట్‌మెంట్ సామర్థ్యాన్ని రెండింతలు చేశామని తెలిపారు. 8 యేళ్లలో 5138 కిలోమీటర్లమేర వాటర్ పైప్‌లైన్స్ ఏర్పాటు చేశామన్నారు.

# నమీబియా నుంచి తెచ్చిన ఆడ చీతా సాశా మృతి



**భోపాల్, మార్చి 27:** గతేడాది సెప్టెంబర్‌లో నమీబియా నుంచి మన దేశానికి తీసుకొచ్చిన 8 చీతాల్లో ఒకటి మరణించింది. ' సాశా అనే ఆడ చీతా సోమవారం అనారోగ్యంతో మరణించిందని అటవీశాఖ అధికారి ఒకరు వెల్లడించారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో అది ప్రాణాలు కోల్పోయినట్లు ఆయన తెలిపారు. జనవరి 22న సాశా అస్వస్థతతో కనిపించింది. దాంతో, ఆరోగ్య పరీక్షల నిమిత్తం క్వారంటైన్‌లోకి తరలించాం. మూత్ర పిండాల సమస్య ఉన్నట్లు తేలింది.
భారత్‌కు తీసుకురావడానికి ముందే ఈ సమస్య ఉన్నట్లు తమ పరిశీలనలో తేలిందని ఆ అధికారి పేర్కొన్నారు. నమీబియా నుంచి 4..6 యేళ్ల వయసున్న ఐదు ఆడ, మూడు మగ చీతాలను తీసుకొచ్చారు.

# పుదుచ్చేరిలో బిజెపి స్థానికనేత హత్య

**పుదుచ్చేరి, మార్చి 27:** పుదుచ్చేరిలో బిజెపి స్థానిక నేత ఒకరు దారుణ హత్యకు గురయ్యారు. మంగళం నియోజకవర్గంలో బిజెపి పార్టీ వ్యవహారాలు చూసే సెంథిల్‌కుమారన్ ఆదివారం రాత్రి 9 గంటల 34 నిమిషాల సమయంలో హత్యకు గురైనట్లు సిసిటివి ఫుటేజ్‌లో రికార్డయింది. మూడు బైక్‌లపై వచ్చిన ఏడుగురు వ్యక్తులు మొదట పొగ బాంబుల్ని అతనిపైకి విసిరి, ఆ తర్వాత మారణాయుధాలతో హత్యగావించారు. పుదుచ్చేరిలోని విల్లియనూర్ సమీపంలో ఈ ఘటన జరిగింది. కన్నగి హైస్కూల్ సమీపంలోని శ్రీహరిహరన్ స్వీట్స్ దుకాణం ముందు దుండగులు సెంథిల్‌పై దాడికి పాల్పడ్డారు.

# నరసాపురం స్పందనలో 38 ఫిర్యాదులు



నరసాపురం ప్రభాతవార్త : స్పందనలో వచ్చిన పిర్యాదులు సత్వరమే పరిష్కరించాలని సబ్ కలెక్టరు ఎం సూర్య తేజ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయం స్పందన సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమలో రెవిన్యూ డివిజన్ పరిధిలో పలు ప్రాంతంలో నుండి 38 ఫిర్యాదులను సబ్ కలెక్టరు స్వీకరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ స్పందనలో అందిన వినతుల పరిష్కారం అర్జీదారులు ఆనందం కలిగించేలా ఉండాలని ఆయన అన్నారు. ఒకే సమస్య పై రెండవ సారి స్పందన లో పిర్యాదు రాకుండా సమస్య పరిష్కారంలో అధికారులు భాధ్యత తీసుకోవాలని సబ్ కలెక్టరు యం సూర్య తేజ ఆదేశించారు. ఈ రోజు వచ్చిన కొన్ని ఫిర్యాదులు ఇలా ఉన్నాయి. యలమంచిలి మండలం బాడవ గ్రామం నుండి గెల్లు. జగన్నాథం, తనకు చెందిన భూమిలో కొంత భూమి వేరే వారి పేరుపై ఆన్లైన్లో నమోదు అయ్యిందని పరిశీలన చేసి తన భూమిని తిరిగి ఇప్పించాలని కోరారు. నరసాపురం,మొగల్తూరు ప్రధాన కాలువ నుండి వెళ్లే పంట బోధి ఆనుకుని నివాసాలు ఉంటున్న వారు పంట బోధిలో వ్యర్థ పదార్థాలను పాడవేయుచు డ్రైనేజీ వాటర్ ను బోదులోనికి వదిలివేయుచున్నారని దాని వలన పంట నీరు కలుషితమైపోతుంది చర్యలు తీసుకోవాలని ఏ .సత్యనారాయణ కోరారు. మొగల్తూరు మండలం శేరే పాలెం గ్రామంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని అవి పశువులను కరుస్తున్నాయని నివారణ చర్యలు తీసు కోవాలని గ్రామానికి చెందిన లోకం. పవన్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు మొద్దు నిద్ర వీడాలి

భీమవరం మార్చి 27 ప్రభాతవార్త : భీమవరం పట్టణంలో ఉన్న సెయింట్ మేరీ పాఠశాలలో చదువుతున్న పాలకోడేరు,గొల్లలకోడేరు సంబంధించిన విద్యార్థులు ఈరోజు ఉదయం ఎప్పటిలాగే పాఠశాలకు బయలుదేరారు. విష్ణు కళాశాల దగ్గరలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయం దగ్గర ఆకస్మికంగా ద్విచక్ర వాహనం అడ్డు రావడంతో దాన్ని తప్పించబోయి పక్కనే ఉన్న డివైడర్ను ఆటో ఢీ కొట్టింది. దీనిలో ప్రయాణిస్తున్న పదిమంది విద్యార్థుల్లో ఆరుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పట్టణ కమిటీ వెంటనే హాస్పిటల్ కి చేరుకొని విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. సందర్భంగా పట్టణ కార్యదర్శి టి ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికే అనేకసార్లు రవాణా ఎస్ఎఫ్ఐ గా పరిమితికి మించి బస్సులో, ఆటోలో విద్యార్థులను తరలిస్తున్న పాఠశాలలు,కళాశాలలపై శాఖ పరమైన చర్యలు తీసుకోమని విద్యార్థులను కాపాడమని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోలేదని. ఈ ఘటన తో అయినా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం చేశారు ఆయనతోపాటు పట్టణ సహాయ కార్యదర్శి యు వినోద్ పట్టణ కమిటీ సభ్యులు బి గణేష్ ఉన్నారు.



## నరసాపురం నియోజకవర్గంలో ఆసరా రూ.16కోట్లు

# చెక్కు విడుదల చేసిన ప్రసాదరాజు



నరసాపురం – ప్రభాతవార్త : రాష్ట్రప్రభుత్వం మహిళలు పేద ప్రజలకోసం ఏదైతే చెప్పిందో అదే అమలుచేస్తున్నదని ఏనాడు కూడా వెనకడుగు వేయలేదని రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఎలావున్నా మహిళా సాధికారితకు ప్రాధాన్యతిచ్చి 78 లక్షల మంది మహిళలకు ఆసరా చేయూత అమ్మవడి వంటి పథకాల ద్వారా ఆదుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని లిఖితపూడి గ్రామంలో జరిగిన ఆసరా సభలో ఆయన మాట్లాడారు. 3777 సంఘాలకు రూ. 15.80 కోట్ల చెక్కును ఆయనందించారు. గతంలో చంద్రబాబు హయాంలో నాలుగేళ్లల్లో రూ. 25 వేల కోట్లు మహిళలపై ఆర్థిక భారాన్ని వదిలి ఆయన వట్టిచేతులు చూపించారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వచ్చాక ఇచ్చిన హామీ మేరకు నాలుగు దశల్లో ఆ అప్పును చెల్లించడం జరుగుతుందన్నారు. జిల్లాలో రూ. 800 కోట్లు ఆసరాగా వస్తే ఈ నియోజకవర్గానికి రూ. 150 కోట్లు వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వం తనకు ఏంచేసిందని ఐదేళ్ల తరువాత మళ్లీ ఓటుకు వచ్చిన తరువాత ఆలోచిస్తారని జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. ఆయన చల్లగావుండాలని ప్రతి ఒక్కరు ఇవాళ ఆశీర్వదిస్తున్నారన్నారు. డ్వాక్రాలో తీసుకున్న రుణాలకు ఎంత వడ్డీ అయినా సరే సున్నా వడ్డీకే ఆ రుణాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ నియోజకవర్గంలో సున్నా వడ్డీ ద్వారా రూ. 18 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసరా ద్వారా కొన్ని గ్రూపులకు రూ. 50 లక్షల వరకు కూడా రుణాలు అందాయన్నారు. ప్రభుత్వం ప్రతి రూపాయికి జవాబుదారీగావుండి కట్టడం వల్లే సాధికారిత విజయవంతం అయిందని బ్యాంకులు ఎవ్వరికి ఊరికే ఇవ్వవని గుర్తించాలన్నారు. వడ్డీలు చెల్లించడం అప్పులు మంజూరుచేయడం ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవడం నిజమాకాదాని ప్రసాదరాజు ప్రశ్నించారు. ఈ సందర్భంగా మహిళలు హర్షధ్వానాలు చేసారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలోనూ కూడా మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తుందన్నారు. మహిళలకు ఇళ్ల స్థలాల మంజూరు వారి పేరున దస్తావేజులివ్వడం జరిగిందన్నారు. ఎంపిపి మైలాబత్తుల సోనీ, జెడ్పీటిసి సభ్యులు బొక్కా రాధాకృష్ణ, ఎంపిటిసి వెంకట్రావు, గ్రామ సర్పంచ్ స్థానిక వైసిపి నాయకులు, ఎంపిడివో శివ ప్రసాద్ యాదవ్, తహశీల్దారు సయ్యద్ మౌలానా ఫాజిల్, ఎపిఎం పిప్పళ్ళ పద్మ తదితరులు మాట్లాడారు. తొలుత గ్రామంలో ప్రసాదరాజుకు మహిళలు హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు. జగన్ ఫొటోకు పాలాభిషేకం చేసారు.



# సాంప్రదాయబద్ధంగా

## కోదండ రామాయలయ పునః నిర్మాణ విగ్రహ ప్రతిష్ట..

భీమవరం మార్చి 27 ప్రభాతవార్త : భీమవరం సుంకర పద్దయ్య వీధిలో సింహాద్రి అప్పన్న కోదండ రామాయలయ పునః నిర్మాణ నూతన విగ్రహ ప్రతిష్ట సోమవారం 9.42 నిమిషాలకు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. గనిరెడ్డి శివకుమార్, సూర్యకళ దంపతులచే వేద మంత్రాలతో అర్చకులు, ఘనాపాటీలు సింహాద్రి అప్పన్న కోదండ రాముల విగ్రహాలను ప్రతిష్టించారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సింహాద్రి అప్పన్న కోదండ రామాయలయ పునః నిర్మాణ నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వంద ఏళ్ల చరిత్ర కలిగిన సింహాద్రి అప్పన్న కోదండ రామాయలయం పునః నిర్మాణం జరగడం ఆనందించదగ్గ విషయమని, ఆ భగవంతుని ఆశీస్సులు అందరికి ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 3 రోజులుగా ఆలయ ప్రాంగణంలో యజ్ఞ పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు, మెంటే పార్ధసారధి, తోట బోగయ్య, వానపల్లి సూరిబాబు, గనిరెడ్డి త్రినాధ్, నల్లం రాంబాబు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రెడ్డి గణపవరంలో కనకదుర్గమ్మ ఆలయ నిర్మాణం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరంలో సోమవారం కనకదుర్గమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. భౌమరాజు సత్యనారాయణరాజు – గిరిజ దంపతులు, పుసులూరి శ్రీహరిరావు – పరిపూర్ణ దంపతులు పూజలో పాల్గొన్నారు. విఘ్నేశ్వర పూజ, కలశస్థాపన, మండపారాధన, గోపూజ, వాస్తు హోరతులను పండితులచే నిర్వహించారు. పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి కారుమూరి

.తణుకు – ప్రభాత వార్త :ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాల్లో భాగంగా తణుకు నియోజకవర్గ0 కు నూతనంగా ప్రభుత్వం ఇచ్చిన 2 104వాహనాలను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తణుకు ఏరియా ఆసుపత్రి ఆవరణలో ప్రారంభించారు. మంత్రి కారుమూరి మాట్లాడుతూ రోగాలను మొదట్లో గుర్తించి వారికి సరైన మందులు అందించి ట్రీట్మెంట్ చేసినట్లయితే ఏ రోగమైనా నయమవుతుందని మంత్రి తెలిపారు. ఈ ఉద్దేశంతో ప్రతి ఇంటికి డాక్టర్ను పంపించి వారికి వైద్య పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులు , వైద్య సేవలు అందించే ఉద్దేశంతో దేశంలోనే మొట్టమొదటిసారి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ని మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టారని అన్నారు. గ్రామాలలో ఉన్న ప్రజల వద్దకు వారంలో రెండు రోజులు ప్రతి ఇంటికి వెళ్లి వారికి వైద్య పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులు ఇవ్వడం తో పాటు వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు .ప్రతి జిల్లా కు ఒక మెడికల్ కాలేజి మంజూరు చేశారు అని ఆయన అన్నారు తెలిపారు . ప్రతి శుక్రవారం నీటి గుంటలోని నీటి ని తొలగించే కార్యక్రమం సంబంధించిన పోస్టర్ను ఈరోజు ఆవిష్కరించడం జరుగుతుందని ఆ సందర్భంగా మంత్రి అన్నారు. ఈ కార్యక్రమలో యం. యల్ సి వంకా రవీంద్ర , ఆసుపత్రి సూపరింటెండెంట్ , 104,108 కోఆర్డినేటర్, మున్సిపల్ కమిషనర్,వైసీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు మంగెన సూర్య డాక్టర్ శివప్రసాద్ , డాక్టర్ రవికుమార్ తాసిల్దార్ పిఎన్ డి ప్రసాద్ , ఎంపిడిఓ టీ ఎస్ ఎన్ మూర్తి జనతా డాక్టర్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధి నిర్మూలనకు కార్యోన్ముఖులు కావాలి : కలెక్టర్ వెంకటేష్

### -క్షయవ్యాధి నివారణలో జిల్లాకు జాతీయ అవార్డు

**ప్రభాతవార్త-ఏలూరు :** జిల్లా క్షయ క్షయవ్యాధి రహిత దిశగా పురోగతి సాధించినందుకు గాను ఏలూరు జిల్లా జాతీయ అవార్డు పొందడం ఆనందదాయకమని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. క్షయ (టీబీ) వ్యాధి నియంత్రణలో ఏలూరు జిల్లా బంగారు పతకం పొందిన సందర్భంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా క్షయ నివారణ అధికారి జి.రత్నకుమారిని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ శాలువతో సత్కరించి పూల మొక్కను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు, డిఎంహెచ్ ఓ డా. డి.ఆశ, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ సమాజంలో క్షయవ్యాధి (టిబి) విస్తరించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ విషయంలో ప్రజలను మరింత అవగాహన పరచాలని అధికారులకు సూచించారు. 2025 నాటికి ఈ వ్యాధిని పూర్తిగా అంతం చేసే లక్ష్యంగా ప్రణాళిక అమలు చేయాలన్నారు. క్షయ వ్యాధి రహిత జిల్లాగా ఉంచేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వైద్యాధికారులకు తెలియజేశారు. ఇందుకు వైద్యశాఖ కృషి ఒక్కటే సరిపోదని స్వచ్ఛంధ సంస్థలు, ప్రజలు సంయుక్తంగా పోరాడినప్పుడే క్షయవ్యాధి రహిత సమాజాన్ని చూడగలుగుతామన్నారు. గ్రామస్థాయిలో ప్రచార కార్యక్రమాలపై ప్రధాన దృష్టి పెట్టాలన్నారు. అదేరీతిలో క్షయవ్యాధిపై ముందస్తు చర్యలపైనే వైద్యులు దృష్టి పెడుతూ క్షయవ్యాధి నిర్మూలనుకు కృషిచేయాలన్నారు. ఈ సందర్బంగా క్షయవ్యాధి నిర్మూలనకు అంకిత భావంతో కృషి చేస్తున్న జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి జి.రత్న కుమారితో పాటు ఇతర సంబంధిత వైద్యాధికారులను, సిబ్బందిని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అభినందించారు.



## విద్యార్థులు జగనన్న సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి- బొడ్డు నోబుల్

కైకలూరు మార్చి 27 (ప్రభాతవార్త):విద్యార్థులు ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని వైఎస్ ఆర్ సీపీ రాష్ట్ర నాయకులు బొడ్డు నోబుల్ తెలిపారు. సోమవారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం దొడ్డిపట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ లో పదోవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు అవసరమైన పెన్నులు ఫాడ్ లు గిఫ్ట్ గా బొడ్డు నోబుల్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా నోబెల్ మాట్లాడుతూ ఆనాడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే వారిని చాలా చులకనగా చూసేవారని, ఎందుకంటే పేదవాడు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే వారని డబ్బు గల వారు తమ పిల్లలను కార్పోరేట్ పాఠశాలలకు పంపి ఇంగ్లీష్ మీడియంలో చదివించే వారు, కానీ ఈనాడు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారాయని దానికి కారణం సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రతి పేదవాడు ఉన్నత విద్యనభ్యసించాలని, విద్యకోసం పెద్దపీట వేసిన సంగతి తెలిసిందే, నాడు నేడు కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చేశారు. అలాగే మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం రుచికరమైన వంటలు, అలాగే విద్యార్థులకు సంక్షేమ పథకాలు పెట్టి పై చదువులకు ఆసరాగా నిలిచారు. అలాగే మీరు శ్రద్ధగా చదివి పరిక్షలు బాగా రాసి పదికి పది మార్కులు సాధించాలని, అలా ఎంత మంది సాధిస్తే అంత మందికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల నగదు బహుమతి అందజేస్తానని విద్యార్థులకు బొడ్డు నోబుల్ హామీ ఇచ్చారు. ఈ పరీక్షా సమయాల్లో విద్యార్థులకు అవసరమైన పెన్ను, ప్యాడ్ లు అందజేసిన నోబుల్ ను పలువురు ప్రముఖులు అభినందించారు.



## రాష్ట్రస్థాయి పోటీపరీక్షలతో కైకలూరు భాష్యం విద్యార్థుల ప్రతిభ

కైకలూరు మార్చి 27 (ప్రభాతావార్త): 'లిటిల్ ఛాంప్స్, ఎడ్యుకేషన్ అకాడమీ" హైదరాబాద్ వారు నిర్వహించిన "మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ "పరీక్షలలో కైకలూరు భాష్యం విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంక్ లు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్. బి. రామాంజనేయులు మాట్లాడుతూ 8వ తరగతికి చెందిన పి. ఆల్విన్ శాంద్రా రాష్ట్ర స్థాయిలో 7 వ ర్యాంక్ సాధించగా 5 వ తరగతికి చెందిన టి.మోహన రమేష్ 13 వ ర్యాంక్, 4 వ తరగతికి చెందిన యన్. లోకేష్ 17 వ ర్యాంక్, 8 వ తరగతికి చెందిన సఫియా సుల్తానా 72 వ ర్యాంక్ లను సాధించడమే కాక ఇంకా అనేక మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు. అనంతరం విజయాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్. బి. రామాంజనేయులు అభినందించారు. ఈ కార్య క్రమంలో ఛాంప్స్ హెచ్.ఎం. సాయి లావణ్య, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



## తృణ ధాన్యాలు గర్భిణీలకు ఆరోగ్యం

కైకలూరు మార్చ్ 27 (ప్రభాతవార్త): పోషక విలువలు కలిగిన తృణ ధాన్యాలు బాలింతలు, గర్భిణులు, కిషోర బాలికలకు సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని కైకలూరు సీడీపీవో బి. ఆనంద్ అన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్థానిక వెలమపేట 14, 15, 16 వార్డుల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో సోమవారం బాలింతలు, గర్భిణులు, కిషోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ ప్రతిరోజు "క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవడంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. లబ్ధిదారులందరు అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టారు సూపర్వైజరు లావణ్య అంగన్వాడీ కార్యకర్తలు మీనాకుమారి, ఉషా, కల్యాణి, వెంకటేశ్వరవ భవాని, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి ప్రభుత్వ భరోసా

### -16 కొత్త 104 సర్వీసు వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆళ్ల నాని, జిల్లా కలెక్టర్ వెంకటేష్

**ప్రభాతవార్త-ఏలూరు :** ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇండోర్ స్టేడియం వద్ద సోమవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కొత్తగా మంజూరైన 16 కొత్త 104 సర్వీసు వాహనాలను మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఆళ్ల నాని, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ జెండాఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, డిప్యూటీ మేయర్ నూకపెయి సుధీర్ బాబు, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, కార్పొరేటర్ ఎర్రంశెట్టి సుమన్, ఏఎంసీ చైర్మన్ నేరుసు చిరంజీవి, ఏ పి స్టేట్ మెడికల్ కౌన్సిల్ బోర్డు సభ్యులు డాక్టర్ దిరిశాల ప్రసాద్. డి ఎం హెచ్ ఓ. డాక్టర్ ఆశ. 104,108 జోనల్ మేనేజర్ కె.గణేష్, 104 జిల్లా మేనేజర్ డి.విలియమ్ చంద్,డిఐఓ నాగేశ్వరరావు, అడిషనల్ డిఎంహెచ్ వో రత్నకుమారి ఆర్ఎంఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆళ్ల నాని మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. వైద్య ఆరోగ్య రంగాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా ఎన్నో విప్లవాత్మకమైన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన్ వైద్యం అందాలనే ఉద్దేశ్యంతో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి 104, 108 సర్వీసులతోపాటు ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని తీసుకువచ్చి ఎంతోమంది ప్రాణాలను కాపాడారన్నారు. అయితే అటువంటి కార్యక్రమాన్ని గత ప్రభుత్వం నిరుపయోగం చేసిందన్నారు. అదే విధంగా ఆరోగ్యశ్రీ బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితి తీసుకవచ్చిందన్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రజారోగ్యానికి భరోసా కల్పించే కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. పెద్దఎత్తున 108,104 సర్వీసు వాహనాల ను అందుబాటు లోనికి తీసుకురావడం తో పాటు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద వైద్యం పొందిన రోగులకు సంబందించి నెట్ వర్క్ ఆస్పత్రులకు బిల్లులు మంజూరు చేసి ఎన్నో లక్షల మంది ప్రజల ప్రాణాలను కాపాడరన్నారు. అంతే కాకుండా ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా ప్రజలకు మెరుగైన్ వైద్యాన్ని చేరువచేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే 104 సర్వీసు వాహనాలను ఇప్పటికే జిల్లా 27 అందించగా ఈరోజు మరో 16 కొత్త వాహనాలను సమకూర్చడం జరిగిందన్నారు. కొన్ని మండలాల్లో ఎక్కువ పిహెచ్ సిలు ఉండడం, పిహెచ్ సి



2వ పేజీలో

## తెలుగుదేశం మండల కమిటీ వేడుక



గణపవరం మార్చి 26 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టీడీపీ నాయకులు కింజరపు అచ్చం నాయుడు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గణపవరం గ్రామంలో వెలమపేటలో కేక్ కటింగ్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో, వెలమపేటలో గల బాలికల వసతి గృహం నందు పళ్ళు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇందుకూరి రామకృష్ణం రాజు, టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూసంపూడి సురేంద్ర కుమార్ రాజు, యాళ్ల సుబ్బారావు, కుసని నాగేశ్వరరావు, కవల కోదండ రాంబాబు, షేక్ జబీరుద్దీన్, కావాల చిన్న, పల్లి వెంకటేశ్వరరావు, కడగండ్ల చిన్న, పేరిచర్ల మధు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైస్సార్ ఆసరా నిధులు విడుదల



.అత్తిలి – ప్రభాత వార్త :అత్తిలి పట్టణంలో మహిళా సాధికారత, మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా డ్వాక్రా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర పౌరసరఫరాల , వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు వైయస్ ఆర్ ఆసరా – మూడోవిడత నగదు ను విడుదల చేశారు. పదమూడు కోట్ల ముప్పై ఏడు వేల ఆరు వందల ఐదు రూపాయల చెక్కును 13,687 మంది పొదుపు సంఘాలకు అందచేశారు.వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్తిలి మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ ,అత్తిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బుద్ధరాతి భరణి ప్రసాద్,జెడ్పిటిసి అడ్డాల జానకి ,రంభ సూరిబాబు, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ,జిల్లా కో ఆప్షన్ సభ్యులు హబిబుద్దీన్ ,మద్దాల శ్రీనివాస్, బోడపాటి వీర్రాజు, పెన్మత్స రామరాజు,కాకర్ల విశాలాక్షి , బుడితి సుజన్ కుమార్, గారపాటి నాగరాజు, కోరుకొల్లు వెంకట్రావు,కంకటాల సత్యనారాయణ, సబ్బితి రాజేష్, ,కాసగాని అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## తణుకు లో కార్పెంటర్స్ డే



తణుకు – ప్రభాత వార్త : తణుకు కార్పెంటర్స్ సంఘం ఆధ్వర్యంలో కార్పెంటర్స్ డే ను నిర్వహించారు .సంఘం ఆధ్వర్యంలో బైకు ర్యాలీని నిర్వహించారు . 3 వ నెంబర్ మున్సిపల్ పాఠశాల విద్యార్థుల బెంచ్ లు బల్లలు , బాత్రూం డోర్లు కిటికీలు ఉచితంగా మరమ్మత్తు చేసారు .కొండలమ్మ గుడివద్ద పేదలకు అన్నదానం చేసారు .సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంపటాపు శ్రీమన్నారాయణ గోడినాగబాబు కలగర్ల శేషగిరిబాబు కొప్పోజు కొండబాబు చిక్కాల సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తణుకు పట్టణ మండలం విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు మందలపు నాగ మనోహర్ ,ప్రధాన కార్యదర్శి వెండి శ్రీను, కోశాధికారి కోరుమిల్లి సుబ్బారావు , పెదపాటి గోపాలకృష్ణ, ప్రసాద్ ,తమరి శ్రీనివాసరావు, నాగమల్లి సాంబశివరావు తదితరులు సంఘాన్ని అభినందించారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం



.అత్తిలి – ప్రభాత వార్త : అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంచిలి భగవాన్ పూతరేకులు భవనం వద్ద సోమవారం ఉచితనేత్ర వైద్య శిబిరాన్నినిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు పట్నాల బాబు తెలిపారు .పాలకొల్లు ఆర్ ఆర్ లయన్స్ కంటిఆసుపత్రి వారు సహకారంతో శిరగాని నాగేశ్వరరావు ఆర్థిక సహకారంతో నిర్వహించారు. కంటి వైద్య శిబిరంలో 149 మందిని పరీక్షించారు . 76 మందికి ఉచితంగా కళ్లజోళు ఇస్తారు . 36 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని నిర్ణయించారు .కార్యక్రమం లో ఉలుసు భాస్కరరావు , దొడ్డిపట్ల కోటేశ్వరరావు ఆర్ .సుబ్బరాజు , వడ్డి కొండబాబు , సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## టీడీపీ కార్యాలయం వద్ద అన్న దానం



.అత్తిలి – ప్రభాత వార్త :తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద అన్న కాంటీన్195వ రోజుకు చేరుకుంది.అత్తిలి కు చెందిన దుక్క శ్రీను,శారద దంపతులు తమ కుమారుడు జయరామ్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం నిర్వహించారు. అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాలఆధినారాయణరావు,మాజీ ఎఎంసి చైర్మన్లు పోలిశెట్టి చంటి,దాసం బాబ్జి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు పూతినీడిశ్రీనివాస్, ఆల్తి సత్యనారాయణ,కొరిపల్లి హరి,వడ్రీ శ్రీను,మన్యం దానయ్య,బోడపాటి సూర్యచంద్రరావు, బలుసు వెంకటేశ్వరరావు, కొరిపల్లిప్రసాద్,మట్టపర్తి శ్రీను,షేక్ మస్తాన్, మరపట్ల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి ప్రభుత్వ భరోసా

పరిధికూడా ఎక్కువగా ఉన్నవారిని దృష్టిలో ఉంచుకొని ఆయా గ్రామాలకు వైద్యాన్ని పూర్తిస్థాయిలో అందించేందుకు కొత్త వాహనాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామాల్లో 104 సర్వీసు వాహనాలు ద్వారా ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేయడమే కాకుండా ఎవరైతే ఆయా సచివాలయాలు, పిహెచ్ సిల దగ్గరకు రాలేని రోగులకు వైద్యాన్ని అందించేందుకు వారి వద్దకే వెళ్లి వైద్యాన్ని అందించేందుకు వైద్య ఆరోగ్య రంగాన్ని పటిష్ఠమైన వ్యవస్థగా తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో పవిత్రమైన కార్యక్రమంగా భావిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్ మాట్లాడుతూ ప్రతి పేదవాని గడప దగ్గరకే వెళ్లి మెరుగైన వైద్యాన్ని అందించే దిశగా ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే సచివాలయాల పరిధిలో వై.ఎస్.ఆర్. హెల్త్ క్లినిక్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. అక్కడ వైద్య సిబ్బంది ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఆప్రాంతంలో ప్రజలకు వైద్య సేవలు అందించడంపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. పేద ప్రజలకు ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా మెరుగైన వైద్యాన్ని మెడికల్ ఆఫీసరు ద్వారా చేరువ చేయడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగా ఇప్పటికే 27 మండలాల్లో 104 సర్వీసు వాహనాలు అందుబాటులో ఉన్నాయి, మండలంలోని ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో 2 సార్లు పరిపూర్ణంగా వైద్య సేవలు అందించేందుకు మరో 16 కొత్త 104 సర్వీసు వాహనాలను జిల్లకు ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ఏదైనా ప్రాంతంలో ఏ వాహనమైనా పనిచేయనట్లు అయితే ఆస్థానంలో సేవలు భర్తీ చేసేందుకు అదనంగా ఒక వాహనాన్ని అందుబాటులో ఉంచేందుకు 15 ప్లస్ 1 వాహనం అదనంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా ఆయా గ్రామాల్లో ఉదయం పూట ఓ.పి. చూడటం జరుగుతుందని, మధ్యాహ్నం నుండి ఆయా సచివాలయాల పరిధిలోని అంగన్వాడీ, పాఠశాలలను వైద్య బృందం సందర్శిస్తుందన్నారు. అదే విధంగా గర్భిణీలు, ఎవరైనా మంచంమీద వైద్యం పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితులను, ఆరోగ్యశ్రీ వైద్యం అనంతరం డిశ్చార్జి అయిన రోగుల ఆరోగ్యం, వారికి ఆపరేషన్ అనంతరం అందుతున్న ఆసరా ఆర్థిక సహాయం వివరాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా రోగుల అవసరాన్ని బట్టి ఉచితంగా 74 రకాల మందులు, 9 రకాల వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు, ఆరోగ్యం పట్ల అవగాహన యుక్తవయస్సు కలిగిన బాలికలకు పౌష్ఠికాహార విలువలపై అవగాహన కల్పిస్తారన్నారు.

## కారుణ్య నియామకాలు ఉద్యోగులను ఆదుకోండి : ఏపీజెఎసి అమరావతి డిమాండ్



ప్రభాతవార్త–ఏలూరు : మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలలో అనేకమందికి ఇప్పటికీ కారుణ్య నియమాకాల కింద ఉద్యోగం కల్పించకపోవడం అన్యాయమని ఏపీ జెఎసి అమరావతి జిల్లా చైర్మన్ కె రమేష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగుల, కాంట్రాక్టు, పొరుగు సేవలు, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కార కార్యాచరణలో భాగంగా సోమవారం "కారుణ్య నియామకాల ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల పరామర్శ యాత్ర"లో ఏలూరు జిల్లా చైర్మన్ రమేష్ కుమార్, పశ్చిమగోదావరి జిల్లా చైర్మన్ యెస్.శివ శంకర్, రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఏ.కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో మొదటి వేవ్ కోవిడ్ లో చనిపోయిన ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలలో కారుణ్య నియామకాల కోసం దరఖాస్తు చేసిన ఇంటికి వెళ్లి పరామర్శించారు. జిల్లాలోనే సుమారు 90 కుటుంబాల వరకు కారుణ్య నియామకాలు జరగకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏలూరు పరిసర ప్రాంతాల్లో కూడా సుమారుగా 10 కుటుంబాలు వరకు ఇదే పరిస్థితిలో ఉన్నాయని అందువల్ల అధికారులు తక్షణం స్పందించి కారుణ్య నియామకాలు ఇచ్చి ఆయా కుటుంబాలను ఆదుకోవాలని రమేష్ కుమార్ కోరారు.

## జనసైనికుడి అండగా జనసేన పార్టీ



లింగపాలెం ప్రభాతవార్త మార్చ్ 27: లింగపాలెం మండలం సుందరరావుపేట గ్రామంలో... జనసైనికుడు కూచింపూడి సన్నీ తండ్రి గారు కూచింపూడి బాలస్వామి గారి మృతికి సంతాపం తెలియజేసి లింగపాలెం మండలం జనసేన నాయకుల సహకారంతో జనసేన పార్టీ తరపున 6000/– రూపాయలు నగదు, ఒక రైస్ కట్ట ను ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు..ఈ కార్యక్రమంలో లింగపాలెం మండల అధ్యక్షుడు పంది మహేష్ బాబు, మాజీ మండల ప్రెసిడెంట్ మాదాసు కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు తాళం మల్లేశ్వరరావు, మండల కార్యదర్శి పొదిల మహేష్, నాయకులు పొదిల జేమ్స్, కూచింపూడి గణేష్, తాణంకి విద్యాసాగర్ పాల్గొన్నారు.

### చింతలపూడి లో కాంగ్రేస్ పార్టి కార్యకర్తలు ఆందోళన.



లింగపాలెం ప్రభాతవార్త మార్చి 27.:రాహుల్ గాంది పై అనర్హత వేటు కు నిరసనగా కాంగ్రెస్ పార్టి కార్యలయంవద్ద మండలపార్టి అద్యక్షులు వి.సుందరరావు ఆద్వర్యంలొ నిరసన కార్యక్రమం, కార్యక్రమంలొ పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ముప్పిడి శ్రీను.కార్యకర్తలు బీ.జే.పి పై ఆగ్రహం వ్యక్తం చేసిన కార్యకర్తలు.

## యూనివర్సిటీ లో సత్తా చాటిన వై.ఎన్. మానేజ్మెంట్ విద్యార్థులు



నరసాపురం ప్రభాతవార్త: వై.ఎన్. కళాశాల మానేజ్మెంట్ విద్యార్థులు ఇటీవల రాజమండ్రి లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ వారు నిర్వహించిన సావిష్కర 2k23 పోటీలలో పాల్గొని ఉత్తమ బహుమతులు పొందారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు తెలిపారు. బిజినెస్ ప్లాన్ ఈవెంట్ లో స్. హేమ ద్వితీయ బహుమతి పొందగా వీ. లక్ష్మి సునీత పాశ్చాత్య నృత్యం లో మొదటి బహుమతి గెలిచింది. యూ. రవి తేజ mr . సావిష్కర 2k23 టైటిల్ ను అలాగే స్. హేమ Ms సావిష్కర 2k23 టైటిల్ ను అందుకున్నారని డాక్టర్ చినమిల్లి తెలిపారు. బహుమతులను సాధించిన విద్యార్థులను ఆయనతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పన ఫణి , పీజీ డైరెక్టర్ డాక్టర్ న్. చింతారావు , హెచ్ . ఓ . డీ డాక్టర్ ఆర్ . పార్ధసారధి, డీన్ గంధం శ్రీరామకృష్ణ. అలాగే డాక్టర్ చినిమిల్లి శ్రీనివాస్ , డాక్టర్ పి.వీ . సుబ్బా రావు , డాక్టర్ అందే వెంకట రమణ, జి. రంగ బాబు, కే. కల్పనా, జి. రూపాంజని, కే. గీత తదితరులు అభినందించారు.

## కాళ్ళకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం66 రోజులకు రూ.14,55, 589లు



కాళ్ళ మార్చి27( ప్రభాతవార్త)కాళ్ళకూరు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు కార్య క్రమం నిర్వహించారు. ధర్మ కర్తల మండలి అధ్యక్షులు దండు వెంకట కృష్ణం రాజు, భీమవరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాది సమక్షం లో నిర్వహించారు. 66 రోజులకు రూ.14,55,589/– లు వచ్చి నట్లు కార్యనిర్వహణాధికారి చాగంటి సురేష్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమము లో ధర్మ కర్తలు, గ్రామ పెద్దలు, మహిళా భక్త బృందము, సిబ్బంది, జ్ఞానానందా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొనియున్నారని కార్యనిర్వహణాధికారి చాగంటి సురేష్ నాయుడు తెలిపారు

## మెరిట్ స్కాలర్షిప్ పొందిన విద్యార్థినులు...



చాగల్లు, మార్చి27,ప్రభాత వార్త : తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం చాగల్లు గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ముగ్గురు విద్యార్థులకు నేషనల్ స్కాలర్ షిప్ రావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర్రాజు తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ లో ప్రస్తుతం 8 వ తరగతి చదువుతున్న గ్రీష్మ, జాహ్నవి, జాయ్ వీళ్ళ ముగ్గురికి సంవత్సరానికి 12000 చొప్పున నాలుగు సంవత్సరాలు పాటు కేంద్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు... ఈ స్కాలర్ షిప్ పొందిన ముగ్గురునీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు కమిటీ చైర్మన్ భగవాన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు..

### వైకాపా ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలి - ఆసరా పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం



కొయ్యలగూడెం, మార్చి–27, ప్రభాతవార్త: వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలంతా మరోసారి ఆశీర్వదించాలని పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వైయస్ఆర్ ఆసరా 3విడత పంపిణీ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 15,013 సభ్యులకు రూ.13 కోట్ల 51 లక్షల రూపాయలు వైయస్సార్ ఆసరా పథకం లో భాగంగా పోలవరం నియోజకవర్గంలో 59,172 సభ్యులకు గాను రూ.44 కోట్ల 15 లక్షల రూపాయిలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని కొనియాడారు. ఆయన పొత్తు ప్రజలతోనే, దుష్ట చతుష్టయం లాగా ఆయన కుట్రలు, కుతంత్రాలు చేసే వారు కాదు అని అన్నారు. ఏదైతే ప్రజలకు హామీ ఇచ్చారో ఎన్ని కష్టాలు ఎదురైన అన్ని హామీలు అమలు చేస్తున్న ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డినని గుర్తు చేశారు ప్రజలంతా వైకాపా ప్రభుత్వాన్ని మళ్ళీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలొ ఎంపీపీ గంజిమాల రామారావు, ఏపీ పశ్చిమ డెల్టా బోర్డ్ చైర్మన్ గంజిమాల దేవి, జడ్పిటిసి దాసరి శ్రీలక్ష్మి, సొసైటీ చైర్మన్ మంతెన సోమరాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరావు , ఎంపీటీసీలు సర్పంచులు వార్డ్ నెంబర్లు టౌన్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు .పాల్గొన్నారు.

## ఇంటింటికి ప్రభుత్వ వైద్యం డిప్యూటీ సీఎం కొట్టు



తాడేపల్లిగూడెం ప్రభాతవార్త : చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంటింటికి ప్రభుత్వ వైద్యాన్ని అందించేలా ఫ్యామిలీ డాక్టర్ పథకానికి రూపకల్పన చేశారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి అదనంగా మంజూరైన రెండు కొత్త 104 వాహనాలను ఆయన సోమవారం పచ్చ జెండా ఊపి ప్రారంభించారు స్థానిక మాగంటి కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు దీంతోపాటు విద్య వ్యవసాయం మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వాసుపత్రులకు నూతన భవనాలతో పాటు ఆధునిక వసతులు కల్పించి పూర్తిస్థాయిలో వైద్యులు సిబ్బంది నియామకం చేపట్టడం జరిగిందన్నారు ప్రతి గ్రామంలోనూ వైయస్సార్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అన్నారు నాడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని చేపట్టి ప్రపంచం దృష్టిని ఆకర్షించారన్నారు నేడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకానికి మరింత మెరుగులు దిద్దీ వేలాది వ్యాధులకు ఉచితంగా వైద్యం అందించేలా పథకాన్ని పటిష్టపరిచారన్నారు రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోని పెద్ద పెద్ద నగరాల్లో కూడా పేరుందిన ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యాన్ని ఆరోగ్యశ్రీ క్రింద అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు మరో అడుగు ముందుకు వేసి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ సీఎం జగన్ ప్రవేశ పెట్టారన్నారు వైద్యులు ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబానికి అవసరమైన వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు కూడా సరఫరా చేస్తారన్నారు నియోజకవర్గానికి అదనంగా తాడేపల్లిగూడెం పెంటపాడు మండలాలకు ఒక్కోటి చొప్పున మొత్తం రెండు 104 వాహనాలను మంజూరు చేయించడం జరిగిందన్నారు ప్రజల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముదునూరు పెంటపాడు వెంకట రామన్న గూడెం మాధవరం వైద్యాధికారులు డాక్టర్ ఎస్వీ రమణ డాక్టర్ రాజేష్ డాక్టర్ శ్రీహర్ష డాక్టర్ వెంకటేష్ లు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడి పునర్నిర్మాణానికి శంకుస్థాపన

తాడేపల్లిగూడెం ప్రభాతవార్త :ఉప ముఖ్యమంత్రి దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సారథ్యంలో స్థానిక పాతూరు లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం పునర్నిర్మాణానికి సోమవారం ఉదయం 9 గంటల ఐదు నిమిషాలకు శంకుస్థాపన జరిగింది తాడేపల్లిగూడెం ఎండోమెంట్స్ ఇన్స్పెక్టర్ ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏ సుజన కుమార్ ఆధ్వర్యంలో నూతన ఆలయం నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది ఆలయ కమిటీ చైర్మన్ కల్లి వెంకట నాగ శ్రీనివాస్ శ్రీ ఆది వెంకట పద్మ పార్వతి దేవి దంపతులు పూజలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు శంకుస్థాపన ప్రదేశంలో ఏకశిల ఉంచి పూజలు చేశారు బ్రహ్మ వాడపల్లి మాధవాచార్యులు నేతృత్వంలో వేద పండితులు అర్చక బృందం శంకుస్థాపన కార్యక్రమాన్ని వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు అగ్నిహోత్రం సుందర రామానుజాచార్యులు శేషావతారం పూజలు నిర్వహించారు పాతూరు లోని పురాతనాలయమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం పునర్నిర్మాణానికి స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఒక కోటి 33 లక్షల రూపాయలు నిధులు అంచనా వ్యయంతో మంజూరు చేశారని ఆలయ ఈవో సుజన కుమార్ వెల్లడించారు ప్రధానాలయం పూర్తిగా రాతి కట్టడంతో జరుగుతుందని తెలియజేశారు ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న భక్తులకు కమిటీ చైర్మన్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చామన వెంకటప్రసాద్ ఆలం పార్వతి పెనుగొండ సత్యవతి యాళ్ల కుమారి గట్టు నాగేంద్ర కుమారస్వామి బలుసులమ్మ గుడి కమిటీ చైర్మన్ కొట్టు అంజిబాబు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవల్లి చెన్న నాగేంద్ర కర్రి సీతారామయ్య గ్రంధి ప్రసాదు నున్న సుందరం ఆరాధ్యుల రాము తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు

## టిడ్కో ఇండ్లను లబ్ధిదారులకు అందజేయాలి : సిపిఎం డిమాండ్



ప్రభాతవార్త–ఏలూరు : టిడ్కో ఇండ్లను లబ్ధిదారులకు అందజేయాలని సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పల్లెం కిషోర్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పల్లెం కిషోర్ మాట్లాడుతూ ఏలూరు నగరంలో టిడ్కో గృహాలకు 18,676 మంది లబ్ధిదారుల వద్ద నుండి 22 కోట్ల రూపాయలు వసూలు చేశారని తెలిపారు ఈ డబ్బులు మొత్తం ఏలూరు మున్సిపల్ కమిషనర్ పేరుతో డిపాజిట్ కట్టించుకున్నారని గుర్తు చేశారు. టిడ్కో లబ్ధిదారులంతా రోజువారి కూలి పనులు చిన్న చిన్న వృత్తులు చేసుకునే పేదలు అని అన్నారు. వీరంతా అప్పులు చేసి , మెడలో చిన్న వాటి వస్తువులు కూడా డబ్బులు చెల్లించారన్నారు. అద్దెలలో నివసిస్తున్నారని అన్నారు. డబ్బులు కట్టి ఇప్పటివరకు ఐదేళ్లు అవుతున్న కట్టిన డబ్బులు ఇవ్వలేదు ఇల్లు అందించలేదని విమర్శించారు. లబ్ధిదారులు చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ అద్దె ఇళ్లల్లో నివసిస్తూ అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి గారు మేము అధికారంలోకి వస్తే టి డి కో గృహాలు లబ్ధిదారులకు ఉచితంగా అందిస్తామని, వారు కట్టిన డబ్బులను సైతం వెనక్కి తిరిగి చెల్లిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పదే పదే ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నామని, మాట తప్పం మడమతిప్పం అని చెబుతుంటారని, మరి టిడ్కో లబ్ధిదారులకు ఇచ్చిన మాటను ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు గృహాలు స్వాధీనం చేయాలని లేకుంటే భవిష్యత్తులో టిడ్కో గృహాలను లబ్ధిదారులతో స్వాధీనం చేసుకునే ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ ధర్నా ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బి సోమయ్య మాట్లాడుతూ గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ప్రజల వద్ద నుండి అపార్ట్మెంట్ తరహాలో ఇండ్లను నిర్మిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేశారని అన్నారు. ఒక్కొక్కరి వద్ద నుండి 500 మొదలుకొని 25 వేలు, 50 లక్ష రూపాయలు చొప్పున డబ్బులు కట్టించుకున్నారని తెలిపారు. ఇప్పటికీ ఐదు సంవత్సరాలు గడుస్తున్న వారికి ఇల్లు అప్పగించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. తెలుగుదేశం హయాంలో నిర్మించారని రాజకీయ దురుద్దేశంతో వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఇండ్లు ఇవ్వకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. తెలుగుదేశం తో రాజకీయంగా విభేదాలు ఉంటే ప్రజల్ని ఎందుకు నష్టపరచాలని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే లబ్ధిదారులకు గృహాలు స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి ఆదిశేషు, బీ జగన్నాథరావు, జే గోపి, ఎం ఇస్సాకు, కోటేశ్వరరావు, మీసాల సత్యం, ప్రభు తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులందరూ తమ వ్యక్తిగత దరఖాస్తులను ఏలూరు మున్సిపల్ కమిషనర్ కు అందజేశారు

## మత్తుఆంధ్రప్రదేశ్ గా జగన్ పాలన




భీమవరం మార్చి 27 ప్రభాతవార్త : ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రంలో టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగివద్ద నుండి గంజాయి పట్టుబడడం మత్తుఆంధ్రప్రదేశ్ గా జగన్ పరిపాలన మారిందని పశ్చిమగోదావరిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ వ్యాఖ్యానించారు. ఈరోజు వారి కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రికాప్రకటనలో దుమపానం మద్యపానం నిషేధమైన తిరుమల కొండపై గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రయిస్తున్నందున జగన్ అసమర్ధ పాలనకు నిదర్శనం అన్నారు. జగన్ సొంత బంధువులతో నిర్వహిస్తున్న టిటిడి పాలకమండలి ఆధ్వర్యంలో మత్తు,మద్యం బాబులకు నిలయంగా మారిందని జాతీయ నేరవిభాగాలు చేపట్టిన సర్వేలో ఆంధ్రప్రదేశ్లో మద్యం మత్తు పదార్థాలతో యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నివేదిక ఇవ్వటం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నార్కో ట్రెక్స్ కంట్రోల్ బ్యూరో నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గంజాయి రవాణాలో దేశంలో అగ్రస్థానంలో ఉన్నదని తెలిపారన్నారు. దేశవ్యాప్తంగా పట్టుబడుతున్న గంజాయి మత్తు పదార్థాల రవాణాలో ఆంధ్రప్రదేశ్ నుండే జరుగుతుందని ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకి నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తుందని ఆవేదన చెందారు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ అంటే దేశానికి అన్నాన్ని అందించే అన్నపూర్ణగా రాష్ట్రంగా ఉండేదని ఇప్పుడు మత్తు పదార్థాలకు కేంద్రంగా నిలిచిందని చెడ్డపేరు వస్తుందని తెలిపారు. అప్పుల ఊభిలో కూరికపోయిన జగన్ ప్రభుత్వం చేస్తున్న మద్యం వ్యాపార ఆదాయం ఎక్కడికి పోతుందని కనీసం ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకు మద్యం ఆదాయం సరిపోదా అని విమర్శించారు.

## ఘనంగా గోకరాజు వెంకట నరసింహరాజు పుట్టినరోజు



భీమవరం మార్చి 27 ప్రభాతవార్త : దంతులూరి నారాయణరాజు కళాశాల పాలకవర్గ అధ్యక్షులు శ గోకరాజు వెంకట నరసింహరాజు గారి 75 వ జన్మదిన వేడుకలు అయన స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల అసోసియేషన్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు) పాలకవర్గ సభ్యులు హాజరయ్యారు . డి.యన్.ఆర్ కళాశాల అసోసియేషన్ పరిదిలోని వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, మరియు అద్యాపక , అద్యాపకేతర సిబ్బంది, గోకరాజు వెంకట నరసింహరాజు బందువులు, స్నేహితులు బారీ సంఖ్యలో పాల్గొని పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు( బాబు) మాట్లాడుతూ గడిచిన 30 సంవత్సరాల నుండి డి.యన్.ఆర్ విద్యాసంస్థల ప్రగతికి నరసింహరాజుగారు ప్రముఖ పాత్ర వహిస్తున్నారని, వివిధ విద్యాసంస్థల ద్వారా భీమవరం మరియు చుట్టు ప్రక్కల విద్యార్దులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా వారికి అర్హతను బట్టి ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పింస్తున్నారని అన్నారు. 74 సంవత్సరాలు పూర్తి చేసుకుని 75 వ శతకంలో అడుగుపెడుతున్న శుభతరుణంలో అయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మరిన్ని సేవలు డి.యన్.ఆర్ విద్యాసంస్థలకు అదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.యన్.అర్ కళాశాల అసోసియేషన్ పాలకవర్గ సభ్యులు, వివిద విద్యాసంస్థల అద్యాపక, అద్యాపకేతర సబ్బంది, పట్టణ ప్రముఖులు పాల్గొని నరసింహరాజు గారికి శుభాకాంక్షలు తెలియజేసారు.

## మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎస్పీ రవిప్రకాష



భీమవరం మార్చి 27 ప్రభాతవార్త : శరీర పౌష్ఠిక పోటీలను రాష్ట్రస్థాయిలో నిర్వహించడం అభిందనీయమని ఎస్పీ యు రవిప్రకాష్ అన్నారు. జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30న ఎన్విఆర్ దాస్ మెమోరియల్ రాష్ట్రస్థాయి మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలకు సంబంధించి ఆహ్వాన పత్రికను డిఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రవి ప్రకాష్ ఆవిష్కరించారు. బాడీ బిల్డింగ్ విజయాలతో అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులు సాధించారని, యువత ఇటువంటి చైతన్య కార్యక్రమాల్లోనూ పాలు పంచుకోవాలని, దేశ భవిష్యత్ యువతపైనే ఆధారపడి ఉందని ఎస్పీ అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు. చెరుకువాడ రంగసాయి, బిక్కిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 30న టౌన్ హాల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని, శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, ఎస్పీ యు రవిప్రకాష్ తదితర ప్రముఖులు హాజరవుతున్నారని అన్నారు.

## ప్రపంచమే ఒక రంగస్థలం .. జవ్వాది



భీమవరం మార్చి 27 ప్రభాతవార్త : ప్రపంచమే ఒక రంగస్థలమని, మనమంతా పాత్రధారులమని కళారంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది శ్రీనివాస్, ప్రజా నాట్య మండలి నాయకులు ఎస్ కే చాన్ పాషా అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో అంకాల ఆర్ట్స్ అకాడమీలో ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని నిర్వహించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్ లో షణ్ముఖ ఆంజనేయ రాజు, కాళిదాస్ కోటేశ్వరరావు, బళ్ళారి రాఘవ, సూరవరపు వెంకటేశ్వర్లు లాంటి మహెూన్నత రంగస్థల నటులు మన కళా రంగాన్ని చాటి చెప్పారని అన్నారు. రీడర్స్ ఫోరమ్ అధ్యక్షులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, జిల్లా పెయింట్ అసోసియేషన్ నాయకులు పరిమి కృష్ణ, గ్రంధి నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ



**నిడమర్రు, మార్చి 27, ప్రభాతవార్త :** మండలంలోని పెదనింద్రకొలను వంక రవీంద్ర (వీఆర్) కన్వెన్షన్ హాలులో మంగళవారం ఉదయం 9 గంటలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెలుగు ఏపీఎం జి.రాజశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సభలో ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) పాల్గొంటారన్నారు. తోకలపల్లి, భైనేపల్లి, ఆముదాలపల్లి,చిననింద్రకొలను, దేవరగోపవరం, పెదనింద్రకొలను, నిడమర్రు, మందలపర్రు, గుణపర్రు గ్రామాలకు చెందిన డ్వాక్రా మహిళలు పాల్గొనాలని కోరారు.

## నిడమర్రులో పంట కోత ప్రయోగం



**నిడమర్రు, మార్చి 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నిడమర్రులో పంట కోత ప్రయోగం చేశారు. బీమా కంపెనీ ప్రతినిధులు మంద రవిశ్రీనివాస్, దిలీప్‌కుమార్, వీఏఏ జబేజ్, వీఆర్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**నిడమర్రు, మార్చి 27, ప్రభాతవార్త :** తెలుగు సంవత్సరం పూర్తయి శోభకృత్ నామ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన నిడమర్రులో వేంచేసియున్న అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రుద్రపాక శర్మ ఆధ్వర్యంలో కన్నాజీ బాలాజీ దంపతులు, మేకల రాము, మంద రవిశ్రీను దంపతులు ఈ పూజా కార్యక్రమాలను జరిపించారు. అనంతరం ఆలయం వద్ద ఏకాహం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటిస భ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా రామ్‌చరణ్ జన్మదినోత్సవ వేడుక



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెంలో సినీ హీరో రామ్‌చరణ్ జన్మదినోత్సవం సందర్భంగా రామ్‌చరణ్ యువశక్తి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. తొలుత అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించారు. చింతలపూడి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ మేకా ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ్‌చరణ్ యువశక్తి ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. నాల్గవ వార్డు కౌన్సిలర్ వలవల తాతాజీ మాట్లాడుతూ మెగా అభిమానుల ఆధ్వర్యంలో మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ పీరూ, వసంతాటి మంగరాజు, బసవరాజు, వేణు, కలపాల శ్రీను, కొత్తపల్లి సురేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభకు ర్యాంకు



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** ఇంజనీర్ సిండికేట్ (ఏలూరు) వారు నిర్వహించిన జోనల్ లెవల్ టాలెంట్ ఎగ్జామ్‌లో స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలు విద్యార్థులు జోనల్ లెవన్‌లో ద్వితీయ స్థానంతో పాటు అనేక బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం జరిగిన అభినందన సభలో అకడమిక్ డైరెక్టర్ సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ జనరల్ నాలెడ్జ్ అనేది విద్యార్థి జీవితంలో చాలా ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. అందుకే తాము క్విజ్ వంటి పోటీలను ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ కీసర లక్ష్మీసరోజారెడ్డి విద్యార్థులను అభినందించారు.

## నాడు నేడు పనులకు శంకుస్థాపన



పెనుమంట్ర, మార్చి-27, ప్రభాతవార్త: మండలంలోని మండలం మార్టేరు గ్రామం శివరావు పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు నాడు నేడు పనుల నిమిత్తం రూ.13.00 లక్షల గ్రాంట్ మంజూరు అయింది. సోమవారం శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా పెనుమంట్ర జడ్పిటిసి సభ్యురాలు కర్రీ గౌరి సుభాషిణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు నేడు పనులతో పాఠశాలలను సర్వంగ సుందరంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేనని ఆమె కొనియాడారు. వైకాపా ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వాన్ని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి జగన్ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో .ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్టా కుమారి రాము, ఉప సర్పంచ్ కర్రీ వేణుబాబు, పిసిసి చైర్మన్ బైరెడ్డి సత్తిబాబు వార్డ్ సభ్యులు కోణాల బాబ్జి, బైరెడ్డి వసంత లక్ష్మి, వైకాపా నాయకులు పాలసత్తి సోమిరెడ్డి, వెలగల శత్రుఘ్న రెడ్డి, వెలగల నారాయణ రెడ్డి, పతికాయల ప్రతాప్, సొసైటీ అధ్యక్షుడు అల్లం భాస్కర రెడ్డి, ఉపాధ్యాయులు అరుణదేవి, కామేశ్వరి, జయశ్రీ,మాధవి, పార్వతి శ్రీనివాస్, అంగన్ వాడీ టీచర్స్ భాగ్య లక్ష్మి సరస్వతి పాల్గొన్నారు.

## వైఖాపా అనుబంధ కమిటీ అధ్యక్షులు వీరే..



గోపాలపురం మార్చి 27, ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు రెట్టించిన ఉత్సాహంతో పని చెయ్యాలని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు కోరారు. గోపాలపురం మండలంలో వైఎస్సార్సీపీ వివిధ విభాగాల అనుబంధ కమిటీలకు అధ్యక్షులను ఎమ్మెల్యే వెంకట్రావు నియమించారు. వివరాలను ఎంపీడీలో జరిగిన సమావేశంలో విలేకరులకు ఆయన వెల్లడించారు. మండల పార్టీ అధ్యక్షునిగా పోతిరెడ్డి నాగరాజు, మహిళా అధ్యక్షురాలిగా యండపల్లి కవిత, యూత్ అధ్యక్షులుగా కాసాని సతీష్ కుమార్, ఎస్సి సెల్ అధ్యక్షులుగా గేల్లా వెంకట శ్రీనివాస్, రైతు అధ్యక్షులుగా కోలా రాములు, పంచాయితీరాజ్ కమిటీ అధ్యక్షులుగా బేధంపూడి ఝాన్సీ, వాణిజ్య విభాగం అధ్యక్షులుగా మద్దు జగన్మోహన్, ప్రచార కమిటీ నక్కా పోసిరాజు, సేవాదళ్ ముచ్చకర్ల రవి, మైనారిటీ సెల్ ఏస్కె మస్తాన్ వలి, బీసీ సెల్ అధ్యక్షులుగా దూదిపాల ప్రభాకర్, ఎస్టీ సెల్ అధ్యక్షులుగా సుయకం కన్నయ్యలను నియమించినట్లు ఎమ్మెల్యే వెంకట్రావు తెలిపారు.

## దేశంలోని 25, రాష్ట్రంలోని 80 శాతనికి పైగా మార్టేరు వరి వంగడాలు సాగవుతున్నాయి



పెనుమంట్ర మార్చి-27, ప్రభాతవార్త: దేశంలోని 25 శాతం, రాష్ట్రంలో ని 80 శాతనికి పైగా మార్టేరు వరి పరిశోధన కేంద్రంలో వరి వంగడాలు సాగవుతున్నాయని పరిశోధన సహా సంచాలకులు తాటి శ్రీనివాస్ అన్నారు. 1925 వ సంవత్సరం లో స్థాపించిన మార్టేరు వరి పరిశోధన కేంద్రం ఇప్పటి వరకు 66 వరి వంగడాలు రూపకల్పన చేసినది. నిత్యా ప్రయోగలతో వరి రైతన్నకు వెన్నంటి ఉండి జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతిని సాధించిందన్నారు. ఇక్కడ రూపొందించిన స్వర్ణ, విజేత, కాటన్ దొర సన్నాలు ఆంధ్ర తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాలలో సాగు చేస్తున్నారన్నారు. 1925 నుండి 1970 వరకు ఇక్కడ పొడుగు రకాలు అక్కుళ్ళు, కృష్ణ కాటుక లు వంటి 23 వరి రకాలు విడుదల చేశారు. 1982 లో యాంటీయు 7029 స్వర్ణ రకాన్ని విడుదల చేయటం ద్వారా పరిశోధన కేంద్రం ఖ్యాతి జాతీయ స్థాయికి చేరిందన్నారు. ఈ రకం ఇప్పటికీ సాగులో ఉందంటే ఈ పరిశోధన కేంద్రం కృషి అని చెప్పవచ్చు అన్నారు. దేశంలోని మొట్ట మొదటి సారిగా దోమను తట్టుకునే రకాన్ని యాంటీయు-5249 వజ్రం రకాన్ని విడుదల చేసిన ఘనత తమదే అన్నారు. 2022 వ సంవత్సరం లో స్వర్ణ కు ప్రత్యమయగా యాంటీయూ-1318 రకాన్ని విడుదల చేసి రాష్ట్రంలో 2 లక్షల హెక్టార్లలో సాగుచేయబడి మంచి దిగుబడి ఇస్తుందన్నారు. ఇంతేగాక నిద్రావస్థను తొలగించే ప్రకీయ,తక్కువ ఖర్చుతో ఎలుకల నివారణకు పొగ పెట్టె పరికరం, సమీకృత వవసాయా విధానంపై పరిశోధనలు జరుగుచున్నవన్నారు. ఈ పరిశోధన కేంద్రంలో 16 మంది పైగా శాస్త్రవేత్తలు నిరంతర పరిశోధనలు సాగిస్తున్నారన్నారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ మార్టేరు వరి పరిశోధన కేంద్రంలో రైతులుకు లబ్ది చేకూరాలని మార్చి 29 వ తేదీన కిసాన్ మేళా ఏర్పాటు చేసినట్లు పరిశోధన కేంద్రం సహా సంచాలకులు తాటి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ఉప కులపతి ఆదాల విష్ణు వర్ధన రెడ్డి, ఆచంట నియోజకవర్గ శాసన సభ్యులు చెరుకు వాడ శ్రీ రంగ నాద రాజు అధ్యక్షత న జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమనికి పలువురు రాజకీయ నాయకులు, యూనివర్సిటీ అధికారులు హాజరువుతారని తెలిపారు. పెద్ద ఎత్తున రైతులు హాజరు అవ్వాలని కోరారు.

## మహిళల ఆర్ధిక స్వాలంబన సీఎం జగనే



గోపాలపురం మార్చి 27, ప్రభాతవార్త: మహిళల సంక్షేమం కోసమే సీఎం జగన్ ఆర్థిక స్వాలంబన అందిస్తున్నారని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పేర్కొన్నారు. గోపాలపురం మండలంలోని డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 3వ విడతగా సుమారు 11కోట్ల రూపాయిల చెక్కును స్థానిక మార్కెట్ యార్డులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తలారి మహిళలకు అందజేశారు. మండల నలుమూలల నుంచి భారీగా తరలి వచ్చిన మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ చరిత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డేని అన్నారు. ఆయన పాదయాత్ర చేసినప్పుడు ప్రజలు అనేక సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారని వాటన్నింటిని పరిష్కరించడంతో పాటు అదనంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల కోసం నిరంతరం పాటు పడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో డ్వాక్రా రుణాలను కట్టొద్దని, వడ్డీలు చెల్లించొద్దు అంటూ ఎన్నో మోసపూరిత మాటలు చెప్పారే గాని యే ఒక్కటి నెరవేర్చలేదని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్రంలో రూ.125 కోట్ల డ్వాక్రా రుణాలు పెండింగులో ఉన్నాయని వాటన్నింటికి నాలుగు విడతల వారిగా వడ్డీలు కుడా చెల్లించుకుంటూ వస్తున్నారని తెలిపారు. ఇటువంటి ముఖ్యమంత్రిని మళ్ళి గెలిపించుకుంటే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. అనంతరం జగన్ చిత్ర పటానికి మహిళలు పలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అతిరాశ కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, డీఆర్డిఎ పీడీ సుభాషిణి, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్ధనరావు, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యురాలు, పోతిరెడ్డి నాగరాజు, ఏస్కె ఖాదర్ వలి, వెలగా శ్రీరామమూర్తి, ముల్లంగి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు తొమ్మిది మంది ఎంపిక



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్ హైస్కూలుకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు నేషనల్ మెరిట్, మీన్స్ స్కాలర్ షిప్‌కు ఎంపికయ్యారు. బి.గీతిక, కె.నిధి, పి.సింధు రమ్య, ఎ.నైసీ, డి.వేదశ్రీ,సత్య నాగబాల, కె.సాత్విక, ఎ.యశ్వంత్ పవన్ సాయి, ఎం.డి.అలీలు ఎంపికైన వారిలో ఉన్నారని స్కూలు ప్రధానోపాధ్యాయుడు గెడా జగ్గారావు వివరించారు. ఈసందర్భంగా సోమవారం స్కూలు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ఆయన అభినందించారు. ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ.12వేలు స్కాలర్ షిప్‌గా ఐదేళ్ళ పాటు వస్తాయన్నారు. స్టాఫ్ సెక్రటరీ కట్టా శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఎస్సీ సాధన కన్వీనర్ అన్నవరపు నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించినట్లు ఉమ్మడి గోదావరి జిల్లాల రజక సంఘ అధ్యక్షుడు చాటపర్తి పోసిబాబు తెలిపారు. సోమవారం జంగారెడ్డిగూడెం విలేఖర్లతో ఫోన్‌లో ఆయన మాట్లాడారు. 18 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రజక సంఘ నాయకులు బిఎన్.ప్రకాష్, మునికృష్ణ, లక్ష్మయ్య, గురుమూర్తి, తిరుపతయ్య, లక్ష్మీదేవి, విజయలక్ష్మి, మక్కిన రాజు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయంలో స్పందన

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు మండలాల నుంచి ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని అర్జీలను అందజేశారు.

## ఫ్రీజర్ల భవన నిర్మాణానికి అందరూ సహకరించాలి: మానవతా సంస్థ



దేవరపల్లి మార్చి 27 (ప్రభాతవార్త): మండలం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశం కేసిరాజు సీతారామయ్య ఇంటి వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బండి సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ ఫ్రీజర్లు భద్రపరచటానికి నిర్మించచున్న ఆర్ సి సి బిల్డింగ్ పనులు సాగుతున్నాయని భవన నిర్మాణానికి మూడున్నర లక్షలు ఖర్చు అవుతుందని, దేవరపల్లి కోస్టల్ ఏరియా లోకల్ బ్యాంకు భవన నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు అందిస్తుందని, మిగిలిన లక్ష యాభై వేల రూపాయలు విరాళాలుగా సేకరించి భవనం నిర్మాణం పూర్తి చేయడానికి విరివిగా విరాళాలు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా మానవతా సభ్యులు కేసిరాజు సీతారామయ్య 5000, బండి సూర్యప్రకాశరావు 5000, మాధవరపు వెంకటేశ్వరరావు 5000, ఈదుపుగంటి నాగేశ్వరరావు 5000, తీగల లక్ష్మీనారాయణ 5000, ఆచంట సుభాష్ చంద్రబోస్ 5000, బలుసు సత్యనారాయణ లారీ మెటల్ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. మిగిలిన మానవతా సంస్థ కుటుంబ సభ్యులు విరాళాలు ఇచ్చి భవన నిర్మాణం పూర్తి చేయడానికి సహకరించవలసింది కోరారు. అనంతరం కృష్ణంపాలెం గ్రామానికి చెందిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న కడలి నాగశ్రీ కి చదువు కొనసాగించటానకి ఫీజుల నిమిత్తం బలుసు సత్యనారాయణ 2000, పప్పు వెంకట రామారావు 2000, యలమటి సత్యనారాయణ 1000 రూపాయలు, 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఈదుపుగంటి నాగేశ్వరరావు, కేసిరాజు రాజ్ కుమార్, మండల చైర్మన్ బలుసు సత్యనారాయణ, వైస్ చైర్మన్ పప్పు వెంకట రామారావు,కోశాధికారి తీగల లక్ష్మీనారాయణ, యలమాటి సత్యనారాయణ, ఆచంట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు పూడికతీత పనులు పరిశీలన



**పోదూరు, మార్చి 27, ప్రభాత వార్త : పోదూరులో రావి గొప్ప చెరువు ఉపాధి హామీ పనులను ఎంపీపీ ఇందుకూరి సీతరామరాజు( చిన బాబు ) సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత్ సరోవర్ పథకంలో భాగంగా మండలంలో నాలుగు చెరువులు నిధులు మంజూరుకాగా రానిగొప్పు చెరువుకు రూ.9.70లక్షల నిధులు కేటాయించారన్నారు. పనులు త్వరతగతిన పూర్తి చేయాలని ఉపాధి హామీ అధికారులకు సూచించారు. చెరువు ఆధునీకరణతో స్థానిక రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి శెట్టిబత్తుల సువర్ణరాజు, పంచాయతీ కార్యదర్శి పి.రవి, సిబ్బంది పాల్గొన్నారు.**

## విద్యార్థులు కోర్ గ్రూపులు ఎంపిక చేసుకోవాలి

భీమవరం మార్చి 27ప్రభాతవార్త :శాస్త్ర పరిశోధనా రంగాలలో మల్టీ డిసిప్లినరీ కోర్సెస్ ప్రధాన భూమిక పోషిస్తున్నాయని విద్యార్థులు కోర్ గ్రూపులను ఎంపిక చేసుకోవాలని భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం జగపతి రాజు విద్యార్థులకు సూచించారు. కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగిన సంకేత జాతీయస్థాయి విద్యార్థి సింపోజియం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి ఇన్చార్జి మెకానికల్ హెడ్ డాక్టర్ కే సురేష్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.జగపతి రాజు మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధనలలో గాని, రక్షణ రంగంలో పలు వినూత్న పరికరాల రూపకల్పన లోను సివిల్ మెకానికల్ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని ఆయన వెల్లడించారు. ప్రపంచం గర్వించదగ్గ రీతిల్లో ఇస్రో నిర్వహిస్తున్న రాకెట్ ప్రయోగ కేంద్రాల్లో ఇంజనీరింగ్ గ్రూప్ నిపుణులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని ఆయన గుర్తు చేశారు ఆదివారం రోజున ఒక ప్రయోగ వేదిక నుండి 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించిన ఘనత భారతీయ శాస్త్రవేత్తలదన్నారు. విద్యార్థులు ఇటువంటి ప్రయోగాలు వాటి ఫలితాలు పై నిరంతరం విశ్లేషణ జరిపి తాము కూడా ఆ రంగంలో ప్రావీణ్యం సంపాదించాలని, ఆ దిశగా తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన విద్యార్థులకు హితవు చెప్పారు. విద్యా రంగంలో వస్తున్న మార్పుల్లో భాగంగా ప్రతి విద్యార్థి మల్టీ డిస్ప్లేనరీ కోర్సెస్ లో ప్రావీణ్యం సంపాదించాలని ఆయన నొక్కి చెప్పారు. సంకేత కన్వీనర్ డాక్టర్ సిహెచ్ రామ్ బద్రిరాజు మాట్లాడుతూ భవిష్యత్తులో కోర్ గ్రూపులన్నింటికీ ఉపయోగపడే విధంగా మల్టీ డిసిప్లినరీ వర్క్ షాప్ నిర్వహించే ఆలోచన ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

# వేసవిలో వ్యాయామం ఇబ్బందా?



**మామూలుగానే ఎండవేడికి చెమట చిరాకు పెడుతుంటుంది. ఇక వ్యాయామం చేస్తోంటే ఇంకా ఇబ్బంది పెట్టేయదు? అలాగని విరామం ప్రకటించేద్దాం అనుకుంటున్నారా? అదే వద్దంటున్నారు నిపుణులు.**

- ఈ కాలం త్వరగా పొద్దెక్కుంతుంది. వేడీ వేగంగా ప్రారంభమవుతుంది. రోజూ చేసే సమయానికి గంట ముందుకి షెడ్యూల్ మార్చుకోండి. సూర్యోదయానికి ముందే వ్యాయామం ప్రారంభిస్తే. వాతావరణం చల్లగా ఉంటుంది. కాబట్టి, చెమట సమస్య ఉండదు. పోనీ.. చల్లటి నీటితో స్ప్రే బాటిల్ దగ్గర పెట్టుకోండి. వ్యాయామం తర్వాత ఒళ్లు వేడెక్కినట్టు అనిపించినా, చిరాగ్గా అనిపించినా ముఖాన ఈ నీటిని స్ప్రే చేసుకుంటే తాజాగా అనిపిస్తుంది.
- ఏకధాటిగా చేయడం కూడా ఒక సమస్యే! కాబట్టి ఉదయం లేదా సాయంత్రం ఒక గంట అన్న పక్కా నియమాలొద్దు. ఉదయం 10 నిమిషాలే చేయాలనిపించిందా అంతే చేయండి. సాయంత్రం కుదిరితే అప్పుడే చేయండి. ఆఫీసులో భోజనమయ్యాక నాలుగు అడుగులేసినా సరే! ఎప్పుడు చేశామన్న దానికంటే దాన్ని కొనసాగించామా లేదా అన్నదానికే ప్రాధాన్యం ఇవ్వాలి.
- వేడికి ఒంట్లో సత్తువ అంతా క్షీణిస్తున్నట్లు అనిపిస్తుంది. రోజూ చేసే వ్యాయామాలైనా ఈ కాలం త్వరగా అలసిపోతుంటాం. కాబట్టి, పక్కాగా అనుకున్నవన్నీ చేసేయాలన్న కఠిన నిబంధనలొద్దు. ఇంట్లో, జిమ్‌లో కుస్తీలు పట్టలేకపోతున్నా అనిపిస్తే స్విమ్మింగ్, షటిల్, సాయంత్ర చల్లగాలికి నడక.. ఇలా ఏవైనా కొత్తవి ప్రయత్నించినా ప్రయోజనకరమే!
- దుస్తుల ఎంపికనీ చూసుకోవాలి. వదులుగా, తక్కువ వేడిని గ్రహించే లేత రంగు వస్త్రాలకే ప్రాధాన్యం ఇవ్వండి. చెమటను త్వరగా పీల్చుకునేలానూ ఉండాలి. వెంట నీళ్లసీసా ఉంచుకోవడం తప్పనిసరి. ప్రతి 15 నిమిషాలకు నీరు తీసుకునేలా నియమం పెట్టుకుంటే డీ హైడ్రేషన్, అలసట వంటివి ఉండవు. అయితే ఒకేసారి ఎక్కువగా తీసుకోవద్దు. కొద్దికొద్దిగా తీసుకుంటే కడుపులో తిప్పడం, నొప్పి వంటివి ఉండవు. ❑

# ఒలింపిక్స్ పసిడే ముఖ్య లక్ష్యం

**సంవత్సరం మారినా.. వేదిక మారినా.. తలపడే విభాగం మారినా..నిఖత్ జరీన్ దూకుడు మాత్రం మారలేదు. వరుసగా రెండో ఏడాది ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఈ తెలంగాణ బాక్సర్. ఇక ఒలింపిక్స్ పసిడిని ముద్దాడడమే లక్ష్యమంటోంది. ఆ కలను అందుకునే దిశగా సాగుతానని చెప్పిన ఆమె విజయం గూర్చి తెలుసుకుందాం.**

దిగ్గజ బాక్సర్ మేరీకోమ్‌ను సవాల్ చేసినప్పుడు ఆ అమ్మాయికి ఎందుకంత పొగరు? అని అన్నారు. చిన్నతనం నుంచి కట్టుబాట్లను దాటి.. సామాజిక అడ్డంకులను అధిగమించి.. సమస్యలను వెనక్కునెట్టి.. పోరాటాన్నే నమ్ముకున్న ఆమెకు తన సత్తాపై ఉన్న నమ్మకమిచ్చిన పొగరది! సెలక్షన్ ట్రయల్స్‌లో మేరీ చేతిలో ఓడిపోగానే.. ఆ అమ్మాయిని తక్కువ అంచనా వేశారు. కానీ ఎన్నో ఆటుపోట్లను చూసిన ఆమె.. కసితో ఎదిగింది. ఇప్పుడు ఒక్కసారి కాదు రెండు సార్లు విశ్వ విజేతగా అవతరించింది. ప్రపంచంలో మరే బాక్సర్‌కు సాధ్యం కాని రీతిలో మేరీకోమ్ ఆరుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు ఆ దిగ్గజ బాటలోనే సాగుతున్న నిఖత్.. మేరీ తర్వాత ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో ఒకటి కంటే ఎక్కువ స్వర్ణాలు గెలిచిన భారత బాక్సర్‌గా చరిత్ర సృష్టించింది. 2021 అక్టోబర్ నుంచి నిఖత్ ఒక్క బౌట్ కూడా ఓడిపోలేదు. రెండు సార్లు జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. నిరుడు స్ట్రాంజా స్మారక బాక్సింగ్ టోర్నీలో, ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో, కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణాలు దక్కించు కుంది. అన్ని సెలక్షన్ ట్రయల్స్‌లోనూ పైచేయి సాధించింది.


నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. వరుసగా రెండు సార్లు ప్రపంచ ఛాంపియన్ కావడం అద్భుతమైన అనుభూతినిస్తోంది. స్వదేశంలో జరిగిన ఈ పోటీల్లో మద్దతుగా నిలబడ్డ అభిమానులకు ధన్యవాదాలు. ఈ స్వర్ణం దేశానికి అంకితం. ఆటపై ప్రేమే నన్ను నడిపిస్తోంది. దేశం కోసం పతకాలు సాధించాలనే పట్టుదల, రింగ్‌లో దిగితే వంద శాతం పోరాడాలనే అంకిత భావంతో సాగుతున్నా. ప్రత్యర్థి ఎవరైనా గెలవాలనే ధైర్యం ప్రదర్శిస్తా. ఒలింఫిక్స్ ఆడాలి. అందులో స్వర్ణం గెలవాలి. ఇదే నిత్యం నన్ను ప్రేరేపిస్తోంది. ఇప్పటివరకూ నా కెరీర్‌లో అత్యంత కఠినమైన ఛాంపియన్‌షిప్స్ ఇదే. బరువు విభాగం మారడంతో సీడింగ్ దక్కలేదు. దీంతో ఆరు బౌట్లలో తలపడాల్సి వచ్చింది. పైగా ప్రతి ప్రత్యర్థి కూడా గట్టి సవాలు విసిరారు. రెండో రౌండో టాప్‌సీడ్, ఆఫ్రికా ఛాంపియన్ రొమేసా, సెమీస్‌లో రియో ఒలింపిక్స్ కాంస్య విజేత వాలెన్సియాతో తలపడి గెలిచా. హెరెరాతో ప్రిక్వార్టర్స్‌లో పెదవి గాయమైనా పై చేయి సాధించా. అప్పటికే మూడు బౌట్లు ఆడడంతో క్వార్టర్స్‌లో రక్సాత్‌తో పోరులో అలసిపోయినట్లు అనిపించింది. కానీ తిరిగి పుంజుకుని 5-2తో నెగ్గా. ఇక ఫైనల్ సమరం కూడా హోరాహోరీగానే సాగింది. స్వదేశంలో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లోపోటీపడడం ఎంతో ఆనందంగా ఉంది. తరచుగా ఈ అవకాశం రాదు. సొంత అభిమానుల మధ్యలో విజయాలు సాధించడం ప్రత్యేకంగా అనిపిస్తోంది. తల్లిదండ్రుల ముందు టైటిల్ నెగ్గడం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఇక ఒత్తిడి అనేదే లేదు. నేను సవాళ్లను ఇష్టపడతా. ఒత్తిడిలోనే అత్యుత్తమ ప్రదర్శన చేస్తా. ఇక్కడి ప్రజల మద్దతు కారణంగా ప్రత్యర్థితో పోలిస్తే మనకే ప్రయాజనం కలుగుతుంది.





నిరుడు ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆడిన తర్వాత.. పారిస్ ఒలింపిక్స్ దృష్టిలో పెట్టుకుని బరువు విభాగం మారాలనుకున్నా 54తో పోలిస్తే 50 కేజీలకు మారడమే సులువనిపించింది. బరువు పెరగడం కంటే తగ్గాలనే నిర్ణయించుకున్నా. అందుకోసం కష్టపడ్డా. ఆహార నియమాలు పాటించా. ఒలింపిక్స్‌కు ముందు ఈ విభాగంలో మన ప్రదర్శన ఎలా ఉంటుందో తెలుసుకోవాలనే నిరుడు కామన్వెల్త్ క్రీడల్లో 50 కేజీల విభాగంలో తలపడ్డా. అప్పుడు పసిడి నెగ్గా. ఇప్పుడు ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో గెలిచా. ముందుగా ఈ విజయాన్ని ఆస్వాదిస్తా. ఆ తర్వాత ఆసియా క్రీడల కోసంసన్నద్ధమవ్వాలి. అందులో మెరుగైన ప్రదర్శనతో పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాలి. ఒలింపిక్స్ బాక్సింగ్‌లో భారత్‌కు తొలి స్వర్ణాన్ని అందించి నా కలతో పాటు దేశం స్వప్నాన్ని సాకారం చేయాలన్నదే లక్ష్యం. ❑

# నిరంతర సాధన అవసరం



**పనిచేసే చోట మీరు అనుకున్న లక్ష్యం సాధించా లంటే నిరంతర సాధన తప్పనిసరి. అందుకోసం మిమ్మల్ని మీరు ప్రతీ క్షణం ప్రోత్సహించుకోవాలి.**

- మీరు ఏయే లక్ష్యాలను పూర్తి చేయాలను కుంటున్నారో అనే విషయాన్ని ముందు నిర్ణయించుకోవాలి. పెద్ద లక్ష్యన్ని పెట్టుకోండి. అయితే ఒక్కరోజులో దాన్ని సాధించలేరనే విషయం గుర్తుంచుకోండి. దాన్ని చేరుకోవడానికి చిన్న చిన్న మెట్లను ఏర్పరుచుకోండి. రోజులో మీకు అతిముఖ్యమైన పనిని ముందు చేయడానికి సిద్ధం కండి.
- ఏ రంగంలో ఉన్నా నిరంతర శోధన తప్పనిసరి అప్పుడే ఆయా రంగాల్లో సత్తా చూపగలుగుతారు. ఇందుకోసం నిరంతర పర్యవేక్షణ, నేర్పు చాలా అవసరం. పనికి సంబంధించి రోజుతో మొదలుపెట్టి వారానికి సరిపడా ప్రణాళిక రూపొందించుకోవాలి. దానికి అనుగుణంగా ముందుకు సాగాలి.
- కొత్తగా ఉద్యోగంలో చేరిన వారు చేస్తున్న పనిలో అర్థం కాని విషయాలను సహోద్యోగులు లేదా పై అధికారినో లేదా ఆ రంగంలో అనుభవం ఉన్న వ్యక్తిని అడిగి నివృత్తి చేసుకోవాలి. అడిగితే ఏమనుకుంటారో అన్న మీమాంసవద్దు.
- లక్ష్యాన్ని ఓ చోట కనిపించేలా రాసి పెట్టుకోవాలి. నిరంతరం దాన్ని చూస్తే ఉంటే సాధించాలనే తపన పెరుగుతుంది. ఆ రోజుకు మీరు అనుకున్న పనులను పూర్తిచేస్తే మీకు మీరే శభాష్ అనుకోండి. వీలైతే ఓ కేకో, చాక్లెట్‌తోనో పండుగ చేసుకోండి.
- మీ చుట్టు స్ఫూర్తిమంతమైన వ్యక్తులు ఉండేలా చూసుకోవాలి. అలాగే వారి సూచనలు, సలహాలను తీసుకుంటూ ముందుకు నడవాలి. మీ లక్ష్యసాధన ఎంత వరకు వచ్చిందనే విషయాన్ని సమీక్షించుకోండి ఇది చాలా అవసరం.
- లక్ష్యానికి సంబంధించిన విషయాలపైనే దృష్టిపెట్టాలి. మిగతా వాటికి ప్రాముఖ్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. ❑

## చెలి చిట్కా



కాకరకాయల్లో చేదు పోవాలంటే వాటిని ముక్కలుగా కోసి ఉప్పు నీళ్లలో అరగంట ఉంచితే సరి కూర రుచిగా ఉంటుంది. ముక్కలూ త్వరగా వేగుతాయి. ❑

# చర్మతత్వానికో లేపనం ..

సీజన్ మారుతున్నప్పుడల్లా చర్మం తీరు మారుతుంది. దానికి తగినట్లు వేసే లేపనాలు ముఖాన్ని మెరిసేలా చేస్తాయి. అందుకు నిపుణులు చెబుతున్న ఈ ఫేస్ మాస్క్‌ల గురించి తెలుసుకుందాం..

**పొడి చర్మానికి..** యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మెండుగా ఉండే తేనె పొడి చర్మానికి ఔషధంలా పనిచేస్తుంది. పేలవంగా మారినా చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. పొడిబారే చర్మ తత్వం ఉన్నప్పుడు తేనె చక్కటి ఉపశమనం అందిస్తుంది. పచ్చిపాలకు తేనె కలిపి ముఖానికి రాసి ఆరనిచ్చి కడిగితే చర్మం తేమగా మారుతుంది. చెంచా చొప్పున తేనె కలబంద పాలకు తేనె కలిపి ముఖానికి రాసి ఆరనిచ్చి కడిగితే చర్మం తేమగా మారుతుంది. చెంచా చొప్పున తేనె, కలబంద గుజ్జుకు రెండు చుక్కలు ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కలిపి. ముఖానికి పూత వేయాలి. పది నిమిషాలయ్యాక కడిగితే చాలు ఇది చర్మానికి మాయిశ్చరైజర్‌లా పనిచేసి మృదుత్వాన్ని అందిస్తుంది.

**జిడ్డుకు దూరంగా..** ముఖం తరచూ జిడ్డు కారుతుంటే.. రెండు చెంచాల నీటిలో కొద్దిగా వంటసోడా కలిపి ముఖానికి రాయండి. పది నిమిషాలాగి చల్లటి నీటితో శుభ్రం చేసుకుంటే సరి.



ఈ లేపనం చర్మ రుంధ్రాల్లో మురికి, నూనెలను పోగొడుతుంది. అంతేకాదు నల్లని మచ్చలు, గీతలు కూడా దూరమవుతాయి.

**రెండు రకాల చర్మతత్వం...** కొన్నిసార్లు జిడ్డుగా, మరొకసారి పొడిబారినట్లుండే చర్మతత్వం కొందరిలో కనిపి స్తుంది. ఇలాంటప్పుడు మేను కాంతిమంతంగా మారాలంటే. ఒక గుడ్డు తెల్లసొనకు తేనె, చెంచా నారింజ రసం, పావుచెంచా పసుపు కలిపి ముఖం, మెడ, చేతులకు రాయాలి. ఆరాక చల్లటి నీటితో కడిగేస్తే చాలు. ముఖ చర్మమంతా ఒకేలా మెరుపు లీనుతుంది. ❑

# పరీక్షల సమయంలో పోషకాలు

**పిల్లలకు పరీక్షలు. చదివినవన్నీ జ్ఞాపకం ఉండాలి.. చదవడానికి ఓపిక ఉండాలంటే పోషక విలువలున్న ఆహారాన్ని అందించాలంటున్నారు నిపుణులు.**

పరీక్షలప్పుడు పిల్లల్లో సాధారణంగానే ఆందోళన, ఒత్తిడి మొదలవుతుంది. ఇవి కూడా శరీరంలోని శక్తిని హరిస్తాయి. నిస్సత్తువగా మారుస్తాయి. ఆరోగ్యంతోపాటు జీవక్రియలు సమన్వయం చేయగల శక్తి పిల్లలకు ఉండాలంటే పోషక విలువలున్న బ్యాలెన్స్‌డ్ డైట్ ద్వారానే వీలవుతుంది. శరీరం డీహైడ్రేట్ కాకుండా మంచినీళ్లను తాగించాలి. శారీరకంతోపాటు శ్వాస సంబంధిత వ్యాయామాలను చేయిస్తే తగినంత ఆక్సిజన్ అంది, శరీరం శక్తిమంతమవుతుంది.



**సమన్వయంగా...**

కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లుసహా పాల ఉత్పత్తులు, తాజా కూరగాయలు, పండ్లు వంటివి రోజువారీ ఆహారంలో ఉండాలి. కార్బోహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని తీసుకుంటే నిద్ర వస్తుందని కొందరు భావిస్తారు. కానీ వీటిలో పీచు, చక్కెర స్థాయులు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచడమే కాకుండా శరీరాన్ని శక్తిమంతంగా మారుస్తాయి. అన్నం, గోధుమ, బీన్స్, అరటిపండ్లు వంటివి జీర్ణమవడానికి కొంత సమయం పడుతుంది. దీంతో కాస్తంత మందంగా అనిపించే అవకాశం మాత్రమే ఉంటుంది. అయితే వీటిని పిల్లలకు అందించడం తప్పనిసరి. అలాగే పండ్లు, పాల ఉత్పత్తులోని కార్బోహైడేటు కాల్షియం వంటివి పిల్లలను ఒత్తిడికి దూరంగా ఉంచుతాయి. పండ్లతో చేసే స్మూతీలు రుచికరంగానూ ఉంటాయి. చదువుపై ఏకాగ్రతను పెంచుతాయి.

**అసమానతగా...**

మూడుపూట్ల కడుపునిండా తినిపించాలి అనుకోవద్దు. కాస్త వెలితిగానే పెట్టండి. అయితే అన్ని రకాల ప్రయోజనాలూ అందేలా చూడాలి. ఉదయం ఇడ్లీ, దోశ, ఉడికించిన గుడ్లు, పండ్లు, టోస్ట్, కూరగాయల ముక్కలు, మొలకలు ఉంచిన శాండ్‌విచ్ వంటివి కడుపు నిండేలా ఇవ్వాలి. మధ్యాహ్నభోజనం తేలికగా అరిగేలా ఉండాలి. ఇందులో తక్కువ మోతాదులో గింజధాన్యాలు, విత్తనాలు వంటివి మంచిది. ఇవి విటమిన్ ఈ, అసంతృప్త కొవ్వులు, ప్రొటీన్లను పుష్కలంగా శరీరానికి అందిస్తాయి. కార్బోహైడ్రేట్లను సమన్వయం చేస్తాయి. ఈ పోషకాలన్నీ మెదడు పనితీరును ఆరోగ్యంగా ఉంచి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. సాయంకాలం స్నాక్స్‌గా చేప లేదా చికెన్‌ను నూనెతోకాకుండా ఎయిర్‌ఫ్రై చేసి ఇస్తే మంచిది. అలాగే డిన్నర్ తక్కువగా తేలికగా జీర్ణమయ్యేలా క్రీంలేని వెజిటబుల్ లేదా ప్రొటీన్లుండేలా సూప్స్ ఇవ్వాలి. ❑

# రామనామము విశిష్టమైనది..

తల్లిదండ్రుల మాట జవదాటని తనయుడిగా, సత్యవాక్పరి పాలకుడిగా, ప్రజలను కంటికి రెప్పలా కాపాడే ధర్మ ప్రభువుగా అందరి మన్నలను పొందిన శ్రీరామచంద్రుడు ఎంతో మహోన్నతుడు. తమ్ముళ్ళ పట్ల ప్రేమానురాగాలు, భర్యాభార్తల మధ్య ఉండవలసిన అనురాగం, ఆప్యాయతలు, పిల్లల పట్ల తండ్రి బాధ్యత మొదలైనవన్నీ తాను ఆచరించి లోకానికి తెలియజెప్పిన ఆదర్శమూర్తి శ్రీరాముడు, రామాయణంలో పవిత్రతకు సీతాదేవి. సోదరమైత్రికి లక్ష్మణుడు, వినయానికి భరతుడు, విశ్వాసానికి గుహుడు, స్నేహానికి సుగ్రీవుడు, భక్తికి శబరి, ప్రభుసేవ, వాక్చాతుర్యానికి హనుమంతుడు ఇలా ప్రతి పాత్రామహోన్నత విలువలతో కూడుకుని ఆత్మీయత, అనుబంధం, అనురాగాలను గుర్తుచేస్తాయి. కులమతాలకు అతీతంగా ధనిక బీద తారతమ్యాలు లేకుండా అందరినీ సమానంగా ప్రేమించడం, సమానధర్మాన్ని ఆచరించడం ఒక్క రాముడికి సాధ్యమైంది. అందుకే ఆయన ప్రజల మనసులలో శాశ్వతంగా నిలిచి పోయాడు. తండ్రి మాటను నిలబెట్టడానికి తన జీవితాన్ని, యౌవనాన్ని అడవిపాలు చేసుకున్న శ్రీరామచంద్రుడు ఎంతో మహోన్నతుడు. తల్లిదండ్రుల మాట జవదాటని తనయుడిగా, సత్యవాక్పరిపాలకుడిగా, ప్రజలను కంటికి రెప్పలా కాపాడే ధర్మ ప్రభువుగా జీవించి, అందరి మన్నలను పొందాడు. కోదండరాముని కథని ఎన్నిమార్లు విన్నా, చదివినా తనివి తీరదు. రామ అనే శబ్ధం ఒకసారి పటిస్తే విష్ణు సహస్రనామాలు ఒకసారి పఠించిన దానితో సమానము అంటారు. శ్రీరామనవమి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించి, చైత్ర శుద్ధ నవమినాడు దేశమంతా శ్రీ సీతారామ కళ్యాణం జరుపుతారు. శ్రీరామనవమి నాడు శ్రీరామచంద్రుడిని రంగురంగుల పూలతో అలంకరించి, రుచికరమైన పానకం, వడపప్పు నైవేద్యంగా సమర్పించి, సీతాదేవిని మారేడు దళములతో, ఆంజనేయస్వామిని తమలపాకులతో అర్చిస్తే అనంత ఫలవతాలు కలుగుతాయంటారు. 'రామ' అనే శబ్దం ఒకసారి పటిస్తే విష్ణుసహస్రనామాలు ఒకసారి పఠించిన దానితో సమానము అంటారు. కనుక రామనామము అంత విశిష్టమైనది. అన్ని నామములలో కెల్లా శ్రేష్టమైనది. సకల గుణాభిరాముడు, సద్గుణ సంపన్నుడు, సత్యధర్మ పరాయణుడు శ్రీరామచంద్రుడి జన్మదినం లోకానికంతటికీ పర్వదినం.

- కాయల నాగేంద్ర

ఆధ్యాత్మికం

# మరకలు పోగొట్టే పంచదార

**ఆహారపదార్థాలకు తీపి తెచ్చే పంచదారంటే మెచ్చనిది ఎవరు?** కానీ, దీన్ని ఆహారంలో ఎంత తక్కువ వాడితే అంత మంచిదంటారు వైద్యులు. మరి దీన్ని కొంచెం వినియోగిస్తే చాలు.. మరెన్నో ప్రయోజనాలూ ఉన్నాయని మీకు తెలుసా? అవేంటంటే..

- పూలవాజుల్లో నీళ్ల మార్చిన ప్రతిసారీ ఆ నీళ్లలో పావుకప్పు పంచదార కూడా కలిపితే పూలు వాడిపోకుండా తాజాగా ఉంటాయి.
- బేక్ చేసిన బిస్కెట్లూ పప్‌లు నిల్వ చేస్తుంటే ఆ డబ్బాలో ఓ చిన్నమూటలో పంచదారని వేసి పెట్టండి పదార్థాలు నిల్వ వాసన రాకుండా ఉంటాయి.
- గడ్డిజాతి మొక్కల్ని (పోర్ట్యులాకా, లెమన్‌గ్రాస్, వీట్‌గ్రాస్) వంటివి పెంచేటప్పుడు మొదట్లో కొద్దిగా పంచదారని వేయండి. చక్కగా ఏపుగా ఎదుగుతాయి.
- దుస్తులపై పడ్డ ఆకు మరకలు పోవాలంటే గోరువెచ్చని నీళ్లలో పందారని కలిపి ఆ నీళ్లని మరకపై చిలకరించి పావుగంటపాటు వదిలేయాలి. కాసేపటికి సబ్బుతో ఉతికేస్తే మరక మాయమవుతుంది.
- చేతికంటిన మొండి గ్రీజు మరకలు పోవాలంటే.. కొద్దిగా పంచదార చల్లుకుని తర్వాత సబ్బుతో కడిగేసుకుంటే సరి. సులువుగా వదులుతుంది. ❑





# బెండకాయపచ్చడి

**కావాల్సినవి :** బెండకాయలు - పావుకిలో, పచ్చిమిర్చి-గుప్పెడు, చిన్న ఉల్లిపాయ-ఒకటి , చితపండు-కొద్దిగా నూనె-వేయించడానికి సరిపడా, ఉప్పు- తగినంత.

**తయారీ :** బెండకాయ, ఉల్లికాయ ముక్కలను కోసుకుని పక్కన పెట్టుకోవాలి. ముందుగా కడాయిలో బెండకాయ ముక్కలను వేసి నూనె లేకుండా వేయించాలి. ఇలా చేయడం వల్ల పచ్చడి జిగురు లేకుండా ఉంటుంది. తర్వాత కడాయిలో కొద్దిగా నూనె పోసి పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు, బెండకాయ ముక్కలు వేసి వేయించాలి. చివరిగా కొద్ది చింతపండును కూడా వేసి చిన్న మంట మీద బాగా మగ్గనివ్వాలి. చల్లారిన తర్వాత వీటిని మిక్సీలో వేసి పచ్చడి చేయాలి. ❑



నేను చేసిన పనికి మా నాన్న
# హెచ్‌ఐవి టెస్ట్ చేయించాడు
## - శిఖర్ ధావన్

**న్యూఢిల్లీ:** టీనేజ్ వయసులో తాను చేసిన ఓ తింగరి పనికి తన తండ్రి చితక్కొట్టాడని టీమిండియా వెటరన్ ఓపెనర్ శిఖర్ ధావన్ అన్నాడు. హెచ్‌ఐవి టెస్ట్ కూడా చేయించాడని గుర్తు చేసుకున్నాడు. పేలవ ఫామ్, యువ ఆటగాళ్లు సత్తా కనబరచడంతో టీమిండియాకు దూరమైన శిఖర్ ధావన్ ఐపిఎల్ 2023 సీజన్ పైనే నమ్మకం పెట్టుకున్నాడు. ఈ సీజన్‌లో సత్తా చాటి మళ్లీ టీమిండియాలోకి రీ ఎంట్రీ ఇవ్వాలని, వన్డే ప్రపంచకప్ ఆడి ఆటకు వీడ్కోలు పలకాలని ప్రణాళికలు రచిస్తున్నాడు. తాజాగా ఓ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శిఖర్ ధావన్ ఆటతో పాటు వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. తనకు టాటూస్ వేసుకోవడం చిన్నప్పటి నుంచి ఇష్టమని, ఓసారి తన తల్లిదండ్రులకు తెలియకుండా టాటూ వేసుకున్నందుకు తన తండ్రి చితక్కొట్టాడని తెలిపాడు. టాటూల వల్ల లేని పోని రోగాలు వస్తాయని, హెచ్‌ఐవి టెస్ట్ కూడా చేయించాడని గుర్తు చేసుకున్నాడు. నాకు 14,15 ఏళ్ల వయసు ఉన్నప్పుడు మా కుటుంబ సభ్యులకు తెలియకుండా నా వీపు మీద టాటూ వేయించుకున్నాను. 3,4 నెలలు గడిచిన తర్వాత ఓ రోజు నా టాటూను మా నాన్న చూశాడు. తీవ్ర ఆగ్రహానికి గురైన ఆయన చితక్కొట్టాడు. టాటూల వల్ల లేని పోని రోగాలు వస్తాయని భయపెట్టాడు. ఆయన మాటలతో నేను కూడా చాలా భయపడ్డాను. నేను భయపడుతున్నది తెలుసుకున్న మా నాన్న హెచ్‌ఐవి టెస్ట్ చేయించారు. అదృష్ట వశాత్తు నెగటివ్ వచ్చింది. ఇక నేను మొదటగా వేసుకున్న టాటూ తేలు బొమ్మ. అప్పుడు నా ఆలోచన అలాగే ఉండేది. ఆ తర్వాత దాని మీద డిజైన్ వేయించాను. నా చేతి మీద శివుడి టాటూ వేయించుకున్నాను. అలానే అర్జునుడి టాటూకూడా వేయించుకున్నానని తెలిపారు.

# భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్న కెకెఆర్
## కొత్త కెప్టెన్ పేరు ప్రకటన కూడా అప్పుడే



**ముంబయి:** అభిమానులతో ఐపిఎల్ ముందే ఇంటరాక్ట్ అవడం కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రత్యేకంగా ఈవెంట్ నిర్వహించింది. ఈ విషయం మరిచిపోయేలోపే మరో ఫ్రాంచైజీ కూడా భారీ ప్రోగ్రాం కోసం ఏర్పాట్లు చేస్తోందని తెలుస్తోంది. అదే కోల్‌కతా నైట్ రైడర్స్. ఈ జట్టు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ వెన్నునొప్పితో బాధ పడుతున్న సంగతి తెలిసిందే. ఈ నొప్పి కారణంగా అతను ఐపిఎల్‌కు కూడా దూరమయ్యేలా ఉంది పరిస్థితి. దీంతో ఆ జట్టుకు కొత్త కెప్టెన్ అవసరం ఏర్పడింది. అయ్యర్ వెన్ను నొప్పికి సర్జరీ అవసరం అని వైద్యులు చెప్తున్నారట. దీంతో అతను కనుక సర్జరీ చేయించుకుంటే కనీసం ఆరేడు నెలలు ఆటకు దూరమయ్యే అవకాశం ఉంది. అప్పుడు కేవలం ఐపిఎల్ మాత్రమే కాదు, డబ్ల్యూటిసి ఫైనల్ కూడా అతను ఆడటం జరగదు. ఈ ఏడాది చివర్లో జరిగే వన్డే వరల్డ్ కప్‌లో ఆడటం కూడా అనుమానమే. ఈ క్రమంలోనే అయ్యర్ సర్జరీకి దూరంగా ఉండాలని అనుకుంటున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. ఏదేమైనా అయ్యర్ ఈ ఏడాది ఐపిఎల్ మొత్తం ఆడటం మాత్రం జరిగేలా లేదు. సర్జరీ చేయించుకుంటే పూర్తిగా ఐపిఎల్‌కు దూరం అవుతాడు. లేదంటే తొలి సగం మ్యాచుల్లో ఆడటం కుదరదు. ఈ క్రమంలోనే కెకెఆర్ కొత్త కెప్టెన్‌గా ఎవర్ని నియమించాలని ఆ ఫ్రాంచైజీ తెగ ఆలోచిస్తోంది. టీమిండియా ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్, విండీస్ ప్లేయర్లు సునీల్ నరైన్, ఆండ్రీ రస్సెల్ పేర్లను కెకెఆర్ యాజమాన్యం పరిగణనలోకి తీసుకుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో తమ జట్టు కొత్త కెప్టెన్ ఎవరో ప్రకటించేందుకు కెకెఆర్ ఒక భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది. ఈ కార్యక్రమంలోనే కెకెఆర్ కొత్త కెప్టెన్ పేరును ప్రకటిస్తారట. ఈ వేడుకలకు కెకెఆర్ యజమాని, బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ కూడా హాజరవుతారని వార్తలు వినిపిస్తున్నాయి. చాలాకాలం గ్యాప్‌తర్వాత మళ్లీ హోం, ఎవే ఫార్మాట్లో ఐపిఎల్ జరుగుతోంది. దీంతో అభిమానులు కూడా తమ ఫేవరెట్ టీమ్స్‌ను వాళ్ల హోం గ్రౌండ్‌లో చూసేందుకు ఉత్సాహం చూపుతున్నారు.






# రాజస్థాన్ బౌలింగ్ దళంలో ప్రసిధ్ స్థానంలో సందీప్ శర్మ

**ముంబయి:** పదహారో సీజన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ బౌలింగ్ యూనిట్‌ను పటిష్టం చేసుకుంది. స్టార్ పేసర్ ప్రసిధ్ కృష్ణ స్థానంలో అనుభవజ్ఞుడైన స్వింగ్ బౌలర్ సందీప్‌శర్మను తీసుకుంది. ప్రసిద్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. దాంతో అతని ప్లేస్‌లో కుడి చేతివాటం ఫాస్ట్‌బౌలర్ అయిన సందీప్‌ను జట్టులోకి తీసుకుంది. సందీప్‌కు ఐపిఎల్‌లో పది సీజన్లు ఆడిన అనుభవం ఉంది. గతంలో అతను పంజాబ్‌కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లకు ఆడాడు. పవర్ ప్లేలో తన స్వింగ్ బౌలింగ్‌తో బ్యాటర్లను ఇబ్బంది పెడతాడు. 2014లో సందీప్ మెరుగైన ప్రదర్శన చేశాడు. పంజాబ్ కింగ్స్‌కు ఆడిన అతను ఆ సీజన్‌లో 18 వికెట్లు నేలకూల్చాడు. 2016, 17 సీజన్లలోనూ ఈ పేసర్ 15,17 వికెట్లతో సత్తా చాటాడు. 2022 మినీ వేలంలో రూ.10 కోట్లకు ప్రసిద్‌ను కొనుగోలు చేసింది. గత సీజన్‌లో అతను రాజస్థాన్ తరపున అత్యధిక వికెట్లు తీశాడు. 17 మ్యాచ్‌ల్లో ప్రసిధ్ 19 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్ ఆరంభం నుంచే సత్తా చాలాలనుకుంటున్న రాజస్థాన్‌కు షాకింగ్ న్యూస్. బంగ్లాదేశ్ క్రికెటర్లు లిట్టన్‌దాస్, షకిబుల్ హసన్ ఈ సీజన్‌లో ఆడేది అనుమానమే. కారణం ఏమిటంటే వీళ్లకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇంకా ఇవ్వలేదు. ఏప్రిల్ 4,8 మధ్య ఐర్లాండ్‌తో టెస్టు మ్యాచ్ ఉన్నందున ఈ స్టార్ ప్లేయర్స్‌కు ఎన్‌వోసి ఇవ్వడం లేదని బిసిబి ప్రెసిడెంట్ నజ్ముల్ హసన్ తెలిపారు. దాంతో మ్యాచ్ విన్నర్ అయిన ఆల్‌రౌండర్ షకిబ్ సేవల్ని రాజస్థాన్ కోల్పోయే ఛాన్స్ ఉంది. పదిహేనో సీజన్‌లో సంజూశాంసన్ కెప్టెన్సీలో అదరగొట్టిన రాజస్థాన్ రాయల్స్ రన్నరప్‌గా నిలిచింది. హార్దిక్ పాండ్యా సారథ్యంలోని గుజరాత్ టైటన్స్ చేతిలో ఫైనల్లో అనూహ్యంగా ఓటమిపాలైంది. దాంతో ఈ సారి కప్పు కొట్టాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. పదహారో సిజన్ ఐపిఎల్ మార్చి 31న మొదలుకానుంది. డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనుంది.

# చేపాక్‌లో సీట్లకు పెయింట్ వేస్తున్న ధోనీ



**చెన్నై:** దాదాపు ఏడాది గ్యాప్ తర్వాత టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ మళ్లీ మైదానంలో అడుగు పెట్టేందుకు రెడీ అవుతున్నాడు. 2019 తర్వాత మళ్లీ ఈ సారి ఐపిఎల్‌ను హోం, ఎవే ఫార్మాట్‌లో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో మళ్లీ తన అభిమాన చెపాక్ స్టేడియంలో బరిలో దిగేందుకు ధోనీ చాలా ఉత్సాహంగా ఉన్నాడు. ఈ క్రమంలో అతను చేస్తున్న చిన్న చిన్న తమాషా పనులను చెన్నై సూపర్ కింగ్స్ తమ ట్విటర్‌లో పంచుకుంటోంది. ఐపిఎల్ కోసం అందరికన్నా ముందు ప్రాక్టీస్ మొదలుపెట్టిన ప్లేయర్ ధోనీనే. ఈ క్రమంలోనే స్టేడియంలోని కొన్ని సీట్లకు ధోనీనే స్వయంగా ఎల్లో పెయింట్ వేశాడు. చిన్న పెయింట్ డబ్బా తీసుకుని, సీట్లకు స్ప్రే పెయింట్ వేస్తూ కనిపించాడు. ఈ వీడియోను తమ సోషల్ మీడియాలో పంచుకున్న చెన్నై సూపర్ కింగ్స్ ఇది కచ్చితంగా ఎల్లోవే ఏప్రిల్ మూడు కోసం వెయిట్ చేస్తున్నాం అని ట్వీట్ చేసింది. ఈ ఐపిఎల్ సీజన్‌లో తొలి మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు పోటీ పడనున్నాయి. అయితే ఈ మ్యాచ్ జరిగేది చెన్నైలో కాదు అహ్మదాబాద్‌లో. మార్చి 1న జరిగే ఈ మ్యాచ్‌లో ధోనీ బరిలోదిగినా కూడా అది తమ చెన్నై ఫ్యాన్స్ ముందుకాదు. ఆ తర్వాత అంటే ఏప్రిల్ 3న చెన్నై జట్టు లక్నో సూపర్ జెయింట్స్‌తో చెపాక్‌లో తలపడుతుంది. ఈ మ్యాచ్ కోసమే స్టేడియాన్ని ముస్తాబు చేస్తున్నారు. ధోనీ కూడా సీట్లకు పెయింట్ వేసి తనకు ఇచ్చిన స్ప్రే పెయింట్ డబ్బా పని చేస్తోందని చెప్పడం వీడియోలో కనిపిస్తుంది. ధోనీ గతేడాది చెన్నై తరఫున ఫర్వాలేదనిపించాడు. మొత్తం 14 మ్యాచ్‌లు ఆడిన అతను 123.40 స్ట్రైక్‌రేటు, 33.14 సగటుతో 232 పరుగులు చేశాడు.



# మా ఇద్దరిలో విరాట్ డాన్స్ అదరగొడతాడు: అనుష్క

**న్యూఢిల్లీ:** స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి డ్యాన్స్ అదరగొడతాడని ఆయన సతీమణి అనుష్కశర్మ వెల్లడించింది. ఇటీవల ముంబయిలో జరిగిన ఇండియన్ స్పోర్ట్స్ ఆనర్స్ కార్యక్రమంలోపాల్గొన్నారు విరాట్, అనుష్క. ఆ కార్యక్రమంలో వారిద్దరు ఆసక్తికర రాపిడ్‌ఫైర్‌ను ఎదుర్కొన్నారు. డ్యాన్స్ ఫ్లోర్‌పై ఎవరి ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అని ప్రశ్నించగా విరాట్‌ను చూపించింది అనుష్క. ఆమె సమాధానానికి కోహ్లి ఆశ్చర్యపోయాడు. నేను డ్యాన్స్ బాగా చేస్తానా? అని అడిగాడు. దానికి ఆమె అవునని చెప్పింది. ఈ సందర్భంగా తన పాత రోజులను గుర్తుచేసుకున్నాడు విరాట్. ఏదైనా పార్టీకి వెళ్లాక మద్యం సేవిస్తే డ్యాన్స్ చేస్తాను. కానీ పార్టీకి హాజరైన వారు నేను అక్కడ ఉండాలని కోరుకోరు. దాన్ని నేను పట్టించుకోను. ఇకపై మాత్రం తాగను అని తెలిపాడు. నార్వేకు చెందిన అబ్బాయిల డ్యాన్స్ గ్రూప్ క్విక్‌స్టైల్‌తో ఇటీవల విరాట్ బ్యాట్ పట్టి చేసిన డ్యాన్స్ నెట్టింట వైరల్‌గా మారిన విషయం తెలిసిందే.

# పసివాడిని కాపాడిన కెప్టెన్

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో గాయాలు చాలా సహజం. కానీ ఒక్కోసారి ఆటగాళ్లు తప్పనిసరి పరిస్థితుల్లో గాయాలపాలు అవ్వాల్సి వస్తుంది. తాజాగా సౌతాఫ్రికా, వెస్టిండీస్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇలాంటి ఘటనే జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు 20 ఓవర్లలో 258 పరుగుల భారీ స్కోరు చేసింది. భారీ లక్ష్య ఛేదనలో బరిలో దిగిన సఫారీలకు కూడా అదిరిపోయే ఆరంభం లభించింది. క్వింటన్ డీకాక్ 43 బంతుల్లో సెంచరీతో చెలరేగాడు. ఈ క్రమంలో ఇన్నింగ్స్ మూడో ఓవర్లో అకీల్ హొస్సేన్ వేసిన బంతిని లాంగాఫ్ వైపుగా డీకాక్ బాదాడు. దీన్ని ఆపేందుకు విండీస్ కెప్టెన్ రావ్‌మెన్ పావెల్ వేగంగా పరుగు తీశాడు. డైవ్ చేస్తే బంతి బౌండరీ వెళ్లకుండా ఆపే అవకాశం కనిపించింది. కానీ పావెల్ డైవ్ చేయలేదు. ఎందుకంటే బంతిని పట్టుకోవడానికి ఐదేళ్ల పసివాడు బౌండరీ లైన్ దగ్గరకు వచ్చి ఉన్నాడు. తను డైవ్ చేస్తే ఆ పసివాడిని ఢీకొట్టడం ఖాయమని పావెల్‌కు అర్థమైంది. దీంతో డైవ్ చేయకుండా పరుగును ఆపే ప్రయత్నం చేశాడు. కానీ అప్పటికే చాలా వేగంగా వస్తుండటంతో అతను పూర్తిగా కంట్రోల్ చేసుకోలేకపోయాడు. అయితే పిల్లవాడికి తగలకుండా పసివాడి పైనుంచి ముందుకు దూకాడు. ఈ క్రమంలో వెనుక ఉన్న ఎల్‌ఇడిలను బలంగా తాకాడు. అక్కడితో ఆగకుండా వాటిపై నుంచి అవతలకు వెళ్లి, అక్కడ ఉన్న స్టీల్ పైపులకు కూడా ఢీకొట్టాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

# స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు

**ముంబై, మార్చి 27:** విపరీతంగా పెరుగుతున్న బంగారం ధరలు అప్పుడప్పుడు కాస్త తగ్గుముఖం కూడా పడుతున్నాయి. తాజాగా బంగారం ధరలలో సోమవారం కాస్త తగ్గుదల నమోదైంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.140తగ్గగా, 24క్యారెట్లకు రూ.150తగ్గింది.



భారతదేశంలో బంగారం ధర 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.54,710 వద్ద ట్రేడవుతోంది. 10 గ్రాముల 24 క్యారెట్లకు రూ.59,690 వద్ద ట్రేడవుతోంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,900లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,880గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,800లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.59,780గా ఉంది. ఇక కోల్‌కతాలో 10 గ్రాముల 22 క్యారెట్లధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. విజయవాడ, విశాఖ పట్నంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.55,350గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,400లుగా ఉంది. అదే విధంగా తమిళనాడులోని కోయంబత్తూరు, మధురై, సేలం, వేలూరు, తిరుచ్చి, ఈరోడ్ 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,400లుగా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.55,350గా ఉంది.

# ఫస్ట్ సిటిజన్స్ చేతికి సిలికాన్ వ్యాలీ బ్యాంకు!

**వాషింగ్టన్, మార్చి 27:** యావత్ ప్రపంచాన్ని ఒక్కసారిగా ఆందోళనలోకి నెట్టింది అమెరికాకు చెందిన సిలికాన్ వ్యాలీ బ్యాంకు. అయితే దీనిని కాపాడేందుకు అమెరికా సెంట్రల్ బ్యాంకు అనేక చర్యలు చేపట్టిన విషయం విదితమే. డిపాజిటర్ల సొమ్ముకు కూడా గ్యారెంటీ ఇచ్చింది అక్కడి ప్రభుత్వం. ఈ క్రమంలో కంపెనీ చేతులు మారుతోంది. స్టార్టప్‌కంపెనీలతో ఎక్కువగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న అమెరికాలో 16వ అతిపెద్ద సిలికాన్ వ్యాలీ చేతులు మారిపోయింది. నిధుల కొరతతో కుప్ప కూలిన ఈ బ్యాంకును ఫస్ట్ సిటిజన్స్ చేజిక్కించుకుంది. దీనికి ముందు రెండు సంస్థల మధ్య చర్చలు తారా స్థాయికి చేరాయని, త్వరలోనే డీల్ జరగవచ్చని కూడా తెలిసింది. తాజా డీల్ సిలికాన్ వ్యాలీ బ్యాంకు ఖాతాదారుల్లో కొత్త ఆనందాన్ని కలిగిస్తోంది. ఫస్ట్ సిటిజన్, సిలికాన్ వ్యాలీ బ్యాంకుల మధ్య జరిగిన డీల్ ప్రకారం కుప్పకూలిన ఎస్‌విబి డిపాజిట్లు, రుణాలను చేతులు మారాయి. సిలికాన్ వ్యాలీ బ్యాంకు దివాలా తీసిన తర్వాత దానిని సొంతం చేసుకునేందుకు ఫస్ట్ సిటిజన్స్ బ్యాంకు తన బిడ్‌ను సమర్పించింది. తాజా చర్చల తర్వాత సమస్యాత్మక సిలికాన్ వ్యాలీ బ్యాంకు ఫైనాన్షియల్ గ్రూప్‌కు చెందిన అన్ని డిపాజిట్లు, రుణాలను పొందేందుకు ఫస్ట్ సిటిజన్స్ బ్యాంకు అండ్ ట్రస్ట్ అంగీకరించిందని కూడా ఒక నివేదిక వెల్లడించింది. సిలికాన్ వ్యాలీ బ్యాంకుకు చెందిన సుమారు 72 బిలియన్ డాలర్ల ఆస్తులను 16.5 బిలియన్ల తగ్గింపుతో కొనుగోలు ఒప్పందం జరిగిందని సమాచారం. మార్చి 10 నాటికి సిలికాన్ వ్యాలీ బ్యాంకు, నేషనల్ అసోసియేషన్ దాదాపుగా 167 బిలియన్ డాలర్ల విలువైన ఆస్తులతో పాటు 119 బిలియన్ డాలర్ల డిపాజిట్లకు కలిగి ఉన్నాయి. ప్రస్తుతం సిలికాన్ వ్యాలీ బ్యాంకును సొంతం చేసుకున్న అమెరికా బ్యాంకు ఫస్ట్ సిటిజన్స్ దేశంలో 30వ అతిపెద్ద బ్యాంకుగా తెలుస్తోంది. దీనికి అమెరికాలోని 22 రాష్ట్రాల్లో మొత్తంగా 500 కంటే ఎక్కువ బ్యాంకు శాఖలున్నాయి.




# దూసుకెళ్తున్న ఆకాశ ఎయిర్‌లైన్స్

**ముంబై, మార్చి 27:** దివంగత భారత స్టాక్ మార్కెట్ బిగ్ బుల్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా డ్రీమ్ ప్రాజెక్ట్ ఆకాశ ఎయిర్. తక్కువ ఖర్చులో విమానాయానం చేయాలనుకునే బడ్జెట్ ప్రయాణికుల కోసం దీనిని ప్రారంభించిన విషయం విదితమే. భారత విమానయాన రంగంలో అడుగుపెట్టిన యేడాదిలోనే సంస్థ తనదైన గుర్తింపును తెచ్చుకుంటోంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ విడుదల చేసిన ఫిబ్రవరి నెలవారీ గణాంకాల ప్రకారం, ఆకాశ ఎయిర్ మార్కెట్ వాటా 3 శాతానికి చేరుకుంది. మార్చి చివరి నాటికి 18 ఎయిర్‌క్రాఫ్ట్‌లను చేర్చాలని భావించిన ఎయిర్‌లైన్ సంస్థ ప్రస్తుతం 19వ విమానాలను కలిగి ఉంది. ప్రస్తుతం దేశీయ విమానయానంలో అగ్రగామిగా ఉన్న ఇండిగో ఆగస్టు 4, 2006లో ప్రారంభం కాగా, ఆకాశ ఆగస్టు 7, 2022లో కార్యకలాపాలను ప్రారంభించాయి. అప్పట్లో ఇండిగోలో స్టార్టప్ టీమ్‌లో భాగమై ఆదిత్య ఘోష్ ఇప్పుడు ఆకాశలో పనిచేస్తున్నారు. కార్యకలాపాలు ప్రారంభించిన కొత్తలో తొలి యేడాది ఇండిగో కేవలం 2.6 శాతం మార్కెట్ వాటాను సంపాదించుకోగలిగింది. తాజాగా ఆకాశ దానిని అధిగమించి మొదటి యేడాదిలోనే కష్టమర్లకు మరింతగా చేరువైందని గణాంకాలు చెబుతున్నాయి. ఇండిగో ప్రస్తుతం 75 కంటే ఎక్కువ దేశీయ గమ్యస్థానాలకు, ప్రపంచవ్యాప్తంగా మొత్తం 100 గమ్యస్థానాలకు తన విమానాలను నడుపుతోంది. భారత విమాన యాన రంగాన్ని మార్చి 2007 నుంచి ఒక్కసారి వెనక్కి తిరిగి గమనిస్తే, ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఎయిర్ ఇండియాతో విలీనం చేయబడింది. ప్రస్తుతం ఆ సంస్థ తిరిగి తమ ఒరిజినల్ ఓనర్ అయిన టాటాల చేతికి తిరిగి చేరుకుంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్‌ను ప్రారంభించిన మార్కెట్లు కాసేపటికే కొనుగోళ్ల అండతో లాభాల్లోకి మళ్లాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు సూచీలపై ప్రభావం చూపాయి. ఐరోపా మార్కెట్లు మధ్యాహ్నం లాభాలతో ప్రారంభమయ్యాయి. మరోవైపు సిలికాన్ వ్యాలీ బ్యాంకును ఫస్ట్ సిటిజన్ బ్యాంకు కొనుగోలుచేయనుందన్న వార్తలు కూడా మార్కెట్‌కు ఊతమిచ్చింది. చివరికి సెన్సెక్స్ 126.76 పాయింట్లు లాభపడి 57,653.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 40.65 పాయింట్లు లాభపడి 16,985.70 పాయింట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, ఎస్‌బిఐ, కోటాక్ మహీంద్రా



బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. విద్యుత్ సరఫరా, పంపిణీకి సంబంధించి ఎల్‌అండ్‌టికి రూ.2,500 కోట్లు విలువ చేసే ప్రాజెక్టులు లభించాయి. దీంతో ఆరంభంలో షేరు భారీగా పెరిగింది. చివరికి లాభాల స్వీకరణతో షేరు విలువ రూ.15.25 నష్టపోయి రూ.2,150 వద్ద నిలిచింది.

# సగానికి పడిపోయిన ట్విట్టర్ విలువ

**వాషింగ్టన్, మార్చి 27:** టెస్లా అధినేత, ప్రపంచకుబేరుల్లో ఒకడైన ఎలాన్ మస్క్ ఐదు నెలల క్రితం సామాజిక మాధ్యమ వేదిక అయిన ట్విట్టర్‌లో మెజారిటీ వాటా కొనుగోలు చేశారు. నాడు ట్విట్టర్‌కు 44 బిలియన్ డాలర్లు అంటే రూ.3.6 లక్షల కోట్లు విలువ కట్టారు. ఒక్కో షేరుకు 54.20 డాలర్లు ఆఫర్ చేశారు. టెస్లా మాదిరే ట్విట్టర్ దశ తిరిగిపోతుందని కొందరు భావిస్తే, మస్క్ మనస్తత్వానికి ట్విట్టర్ తగదని కొందరు నిపుణులు నాడు అభిప్రాయం వ్యక్తం చేశారు. ట్విట్టర్ కొనుగోలు చేసిన మొదటి రోజు నుంచే మస్క్ దాన్ని పూర్తి ప్రక్షాళనపై దృష్టిపెట్టారు. సగానికి పైగా ఉద్యోగులను గెంటేశారు. ఒక్కరితోనే రెండింతల పని చేయించుకోవడం మొదలుపెట్టారు. భారత్‌లో ఒకటి మినహా, మిగిలిన కార్యాలయాలను మూసివేశారు. మొత్తంగా నష్టాలను తగ్గించే చర్యలు తీసుకున్నారు. దీంతో కీలకమైన మానవ వనరులు కూడా దూరమయ్యాయి. ఐదు నెలలు తిరిగేసరికి ట్విట్టర్ విలువ ప్రస్తుతం 20 బిలియన్ డాలర్లు అని స్వయంగా ఎలాన్ మస్క్ ప్రకటించారంటే ఆసక్తి కలగకమానదు. అంటే నాడు మస్క్ చెల్లించిన దానితోపోలిస్తే సగానికిపైగా విలువ హరించుకుపోయింది. నిపుణుడైన సిఇఒను నియమించకుండా ట్విట్టర్ బాధ్యతలన్నీ తన నెత్తినే వేసుకుని, ఒంటెత్తు పోకడలు పోతున్న మస్క్‌కు మార్కెట్ సరైన సమాధానం చెప్పిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ట్విట్టర్ ప్రస్తుత విలువ 20 బిలియన్ డాలర్లు అంటూ ఉద్యోగులకు పంపిన మెయిల్‌లో మస్క్ పేర్కొన్నట్లు పేర్కొంది. స్టాక్ ఆప్షన్ కార్యక్రమాన్ని ప్రకటిస్తూ, సంస్థ విలువ గురించి మస్క్ ప్రస్తావించారు. మస్క్ ట్విట్టర్‌ను సొంతం చేసుకున్న తర్వాత పెద్ద పెద్ద ప్రకటనదారులు దూరమయ్యారు. దీంతో సంస్థకు భారీ ఆదాయం రాకుండా గండిపడింది. కష్టమే అయినా, ట్విట్టర్‌ను 250 బిలియన్ డాలర్ల విలువకు తీసుకెళ్లే మార్గంలోనే ఉన్నట్లు మస్క్ ప్రకటించారు. అంటే ఇక్కడి నుంచి ట్విట్టర్ షేరు పది రెట్లకుపైగా పెరగాల్సి ఉంటుంది.




# వాణిజ్యం

## బ్యాంకులకు సుప్రీం ఝలక్

**న్యూఢిల్లీ, మార్చి 27:** బ్యాంకులు ఏదైనా ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించడానికి ముందు రుణగ్రహీతకు తన వాదనలు వినిపించే హక్కు ఉందని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ విషయంలో సహజ న్యాయ సూత్రాలను బ్యాంకులు తప్పక పాటించాలని, మోసానికి సంబంధించి ఇప్పటికే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా జారీ చేసిన మాస్టర్ సర్క్యులర్ చదవాలని ఈ సందర్భంగా పేర్కొంది. బ్యాంకులు ఎవరి ఖాతానైనా ఫ్రాడ్‌గా వర్గీకరించినట్లయితే, అది వారిపై క్రిమినల్ చర్యలకు దారితీస్తుందని, తద్వారా ఆ రుణగ్రహీత ఎక్కడా లోన్స్ పొందేందుకు వీలులేకుండా 'బ్లాక్‌లిస్ట్' కావడానికి దారితీస్తుందని కోర్టు పేర్కొంది. అందువల్ల రుణగ్రహీతలకు ప్రధాన



ఆదేశాల ప్రకారం విచారణ అవకాశం ఇవ్వాలని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. అయితే నమోదు చేయడానికి ముందు అవకాశం ఇవ్వవలసిన అవసరం లేదన్న కోర్టు అకౌంట్‌ను మోసపూరితమైనదిగా వర్గీకరించడానికి, ఏకపక్షంగా వ్యవహరించకుండా ఉండేందుకు బ్యాంకులు తమ నిర్ణయంపై సహేతుకమైన ఉత్తర్వులను తప్పనిసరిగా జారీచేయాలని తన తీర్పులో పేర్కొంది. బ్యాంకింగ్ రెగ్యులేటర్ ఆర్‌బిఐ దీనికి సంబంధించి 2016లో ఒక మాస్టర్ సర్క్యులర్ జారీచేసింది. ఉద్దేశపూర్వక ఎగవేతదారుల ఖాతాలను మోసపూరితమైనదిగా ఏకపక్షంగా వర్గీకరించడానికి బ్యాంకులను అనుమతించడంతో దీనిని వివిధ హైకోర్టుల్లో సవాలు చేశారు. అయితే 2021లో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఒక తీర్పుపై సుప్రీంకు అప్పీలుకు వెళ్లగా తాజా చర్య వచ్చింది. బ్యాంకింగ్ రంగంలో మోసాలను గుర్తించేందుకు జారీచేసిన రిజర్వ్ బ్యాంకు సర్క్యులర్‌లోని క్లాజుల్లో సహజ న్యాయసూత్రాలు ఉండేలా చూడాలని తెలంగాణ హైకోర్టు ఆర్‌బిఐని ఆదేశించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.